www.jagritiweekly.com
సంపుటి : 77 సంచిక : 22 పుటలు : 60

# జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి ఫాల్గుణ బహుళ దశమి
24-30 మార్చి 2025
వెల : ₹20/-






## జాతికి చూపునిచ్చిన డాక్టర్

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

77 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


SRI ADI SHANKARACHARYA
Hampi Raja Gopuram
16 Carners
Golden Mukha Kamala
Donated by Sri Krishna Devaraya
Sri Vidyaranya Swamyji Blessing to
Harihara Bukkarayalu ( 1336 )
SRI BHUVANESHWARI DEVI
SRI CHAKRA
SALIGRAMAS
SRI VIRUPAKSHA SWAMY (SWAYAMBHU). HAMPI
SRI VIDYARANYA SWAMYJI PADUKA


హిందూబంధువులందరికీ..
ఉగాది
శుభాకాంక్షలు
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రతీ ఇంట
ఆనందాన్ని, ఐశ్వర్యాన్ని నింపాలని కోరుకుంటున్నాను.
అర్వింద్ ధర్మపురి
( పార్లమెంట్ సభ్యులు, నిజామాబాద్)

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి : | అసోసియేట్ ఎడిటర్ | - |
| సబ్ ఎడిటర్ : | - | **9959991304** |

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

**5 సం॥ల చందా రూ.4000** **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**


**A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140532 5, Axis Bank, Kothapet Branch.**
**IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

**కా**లచక్రం అతివేగంగా పరిభ్రమిస్తోంది. మరో ఏడాది 'క్రోధి' అనంత కాలవాహినిలో బిందువై పోయింది. ఇది దాదాపు అన్ని సంవత్సరాలు మాదిరిగానే మోదఖేదాల సమ్మిశ్రితం. స్థాయిలోనే వ్యత్యాసం. ఆరు పదుల తెలుగు సంవత్సరాలలో ఒక్కొక్క దానికి ఒక్కొక్క ప్రత్యేక అర్థం ఉంది. సంవత్సరాలకు నామకరణం చేయడం వెనుక మన పెద్దల అద్భుత వివేచన వ్యక్తమవుతుంది. వాటికి అలా పేర్లు పెడుతూనే, వాటిలో ఒక నిగూఢ సందేశాన్ని ఇమడ్చడం వారి దార్శనికతకు నిదర్శనం. వారి ఆలోచనలను 'చాదస్తం'గా భావించేవారు కూడా, ఆయా సంవత్సరాలలో చోటుచేసుకున్న పరిణామాలను స్థూలంగా పరిశీలిస్తే విస్తుపోక తప్పదు. ఉదాహరణకు, స్థాలీపులాక న్యాయంగా.. గడచిన అర్ధదశాబ్ది పరిణామాలనే విశ్లేషించుకుంటే... వికారి నామ సంవత్సర (2019–20) చరమాంకంలో కరోనా మహమ్మారి లోకాన్ని బెంబేలెత్తించింది. సమస్త భూమండలాన్ని ఒక కుదుపు కుదిపింది. జనజీవనాన్ని అతలాకుతలం చేసింది. లెక్కకు మిక్కిలి దాటిపోయారు. శార్వరి (2020–21), ప్లవ(2021–22) వత్సరాలు ఆ అలజడితోనే కరిగిపోయాయి. శార్వరి అంటే అంధకారం. పేరుకు తగినట్లే అనేక కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. బతుకులను అంధకారబంధురం చేసింది. 'ప్లవ'ను ప్రతిభ, జ్ఞానానికి సంకేతంగా భావిస్తారు. 'ప్లవ' అంటే..దాటడం అని భావం. ప్రతికూల పరిస్థితులను అధిగమించి శుభాలు తెస్తుందని అర్థం. అలాగే ప్లవ జన జీవితాలను చిగురింపచేసి, శుభకృత్ (2022–23)కు స్వాగతం పలుకుతూ వీడ్కోలు తీసుకొంది. శోభకృత్ (2023–24)లో 'సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయి' అన్న పంచాంగ కర్తల వాక్కు చాలా వరకు నిజమైంది. అయోధ్య దివ్య భవ్య మందిర ఆవిష్కరణే అందుకు ప్రథమ తార్కాణం. ఆధునిక భారతీయ ఆధ్యాత్మిక చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించదగిన, ఎన్నెన్నో అవాంతరాలు, ఆటంకాలు, న్యాయపరంగా సమస్యలను అధిగమించి, దాదాపు అయిదు శతాబ్దాల పైచిలుకు కల సాకారమైంది. సాకేత సార్వభౌముడు అయోధ్యలో బాల రాముడిగా కొలువు దీరాడు.


**శాలివాహన 1946 శ్రీ క్రోధి ఫాల్గుణ బహుళ దశమి**

## లోపలి పేజీలలో...




6లో
ముఖపత్ర కథనం
**జాతికి చూపునిచ్చిన డాక్టర్**

19
ధారావాహిక నవల
**తూర్పు-పడమర**
– గన్నవరపు నరసింహమూర్తి
24లో





ముఖపత్రకథనం
**ఆధ్యాత్మికతతోనే ఆరోగ్యం... అదే ఉగాది సారం**
30లో

# జాగృతి

## సంపాదకీయం

# విశ్వావసూ..! విజయోస్తు..!!

క్రోధి (2024-25) నామ సంవత్సరంలో కోప స్వభావం పెరుగుతుందని అంటారు. అది ధర్మాగ్రహం కావచ్చు...అటు ప్రకృతి పరంగానూ కావచ్చు. ఇది రెండు విధాలుగా రుజువైందని ఆయా సంఘటనలు సూచిస్తున్నాయి. తీపి గురుతులతో పాటు చేదు అనుభవాలను వదలి వెళ్లింది. ఆధ్యాత్మికపరంగా చూస్తే, జనవరి 5, 2025 చరిత్రాత్మక దినం. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడ సమీపంలోని కేసరపల్లి వద్ద జరిగిన 'హైందవ శంఖారావం'లో లక్షలాది హిందూ బంధువుల, సుమారు 150 మంది సాధుసంతుల గళాలు 'మన దీక్ష-దేవాలయ రక్ష' అని గర్జించాయి. 'మా ఆలయాలు మాకు అప్పగించండి' అంటూ జరిగిన తొలి శంఖారావం తొమ్మిది అంశాల ప్రకటన (విజయవాడ డిక్లరేషన్)ను ఏకగ్రీవంగా,నిర్ద్వంద్వంగా ఆమోదించింది. ఈ ఏడాదిలో రాజకీయంగా వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలను ప్రజలు తిరస్కరించారు. మరోవంక, ప్రకృతి ప్రకోపించింది. తుఫాను,వరదలు జన జీవితాలను అతులాకుతలం చేశాయి. తెలుగు రాష్ట్రాల పరంగా చూస్తే.. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం (ఎస్ఎల్‌బీసీ) సంఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

ఇక వర్తమాన 'విశ్వావసు' (2025-26)లో సంపద సమృద్ధిగా లభిస్తుందని శాస్త్రకారుల వచనం. 'ఇంటాబయటా కొన్ని శక్తులు అశాంతి సృష్టించే అవకాశాలు ఉన్నా, పాలకులు సమర్థంగా బదులిస్తారు. దేశ ఆర్థికరంగం బలం పుంజుకుని ప్రగతి పథాన సాగుతుంది. శాస్త్ర సాంకేతిక రంగాలలో నూతన ఆవిష్కరణలతో ఇతర దేశాలకు మార్గదర్శకంగా ఉంటుంది. నూతన ఆయుధ సంపత్తిని సమకూర్చుకొని, సరిహద్దుల్లో ఉద్రిక్తలకు దీటైన సమాధానం ఇస్తుంది' అనే నూతన వత్సర పంచాంగ ఫలాలు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ సంకల్పానికి అద్దం పడుతున్నాయి. భారత్ ప్రపంచ ఐదు ఆర్థికశక్తులలో ఒకటిగా ఎదుగుతుందని, అన్ని రంగాలలో దిగుమతుల నుంచి ఎగుమతుల దిశగా సాగుతుందన్న మోదీ ధీమాకు,కార్యదీక్ష పటిమకు ఈ ఫలాలు సంకేతాలుగా నిలుస్తాయని విశ్వసిద్దాం.

ఉగాది పర్వం పూజ్య డాక్టర్‌జీ (136) జయంతి కావడంతో పాటు వారి అమృత హస్తాలతో ఆవిర్భవించి, సహస్రపత్ర దళరీతిన విస్తరించిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్‌కు శతవార్షిక సంరంభం వత్సరం కూడా. హిందూ సమాజ ప్రభ అప్రహతిహతంగా తేజరిల్లేలా పునరంకితం అవుతున్న శుభతరుణం ఇది. వందల ఏళ్ల క్రితం శంకరభగవత్పాదులు నియమించిన 'ధర్మ సంరక్షకుని' వంశంలోనే డాక్టర్‌జీ జన్మించడం కాకతాళీయం కాదు.. ఆయన కారణజన్ములని హిందూ బంధువుల అచంచల విశ్వాసం. భారత్‌ను బానిసదేశంగా మార్చిన ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడి, వర్తమాన భారత్ సర్వాంగీణ వికాసానికి డాక్టర్‌జీ పాదుకొల్పారు. 'ఒక వ్యక్తి మరణించిన తరువాత ఆయన సిద్ధాంతాలు సజీవంగా ఉండడం కష్టం. అలాంటి మహాపురుషులు అరుదుగా కనిపిస్తారు. ఆ కోవకు చెందిన వారు డాక్టర్ హెడ్గేవార్ జీ' అని భారతీయ మజ్దూర్ సంఘ్ వ్యవస్థాపకులు దత్తోపంత్ ఠేంగ్డేజీ రాజ్యసభ సభ్యుడుగా (1966-72), ఒక వామపక్ష నేత వ్యాఖ్యకు స్పందనగా చేసిన ప్రకటన అక్షరసత్యం అనడంలో సందేహంలేదు. 'సత్పురుషులు లోకంలో వసంత రుతువులా శోభిస్తారు' అన్న శంకరభగవత్పాదుల అభిభాషణ నిత్యసత్యం కావాలని అభిలషిద్దాం.

**విశ్వావసూ..! విజయోస్తు.** ★

24 మార్చి 2025, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ - బృహదారణ్యకోపనిషత్



40లో

కథ

**కాంప్రమైజ్**

- డి. మధుసూదనరావు






నేను నుంచి మనం దాకా... - 16
సాహిత్యంలో సంవత్సరాది సౌందర్యాలు - 19
జాతీయోద్యమ కాలంలో చారిత్రక నాటకాలు - 26
అమెరికా గడ్డపై భారత కీర్తిపతాక రాగదీపిక - 28
కొంటె భాషతో భావాలను ఆడించే గారడీ.. పేరడీ - 34
మొగ్గ నుంచి పువ్వు దాకా.. తెలుగు భాష, లిపి పరిణామక్రమం - 36
'గంగావతరణ' వైతరణి పుణ్యప్రదాయిని - 38
మహిళా క్రికెట్ 'మహాలక్ష్ములు'! (క్రీడ) - 39
వెండితెర చీకటి వెలుగులు (పుస్తక పరిచయం) - 44
శ్రీ విశ్వావసు నామ సంవత్సర రాశిఫలాలు - 48

**నాసికాత్ర్యయంబకంలో గోదావరి చిన్న పాయలాగే, జలాంకురం లాగే కనిపిస్తుంది. సాగర సంగమం దగ్గర అఖండంగా దర్శనమిస్తుంది. ఆ మరాఠా నేల మీదే నాగపూర్‌లో శ్రీకారం చుట్టుకున్న రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రస్థానం కూడా పవిత్ర గోదావరినే తలపిస్తుంది. నాగపూర్ పట్టణంలో గుప్పెడు మంది బాలలతో ప్రారంభమైన ఆర్ఎస్ఎస్‌ను నేడు ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సేవా సంస్థగా అంగీకరించడానికి ఎక్కువ మందికి ఎలాంటి అభ్యంతరం లేదు. దేశం నలుదిక్కులా నిత్యం 60,000 శాఖలలో లక్షలాది స్వయంసేవకులు నిండుగుండెతో భారత్ మాతాకీ జై అంటారు. ఇదొక ఐక్యతామంత్రం. జాతీయత కోసం, ధర్మం కోసం సాగిన ఎన్నో మహత్తర పోరాటాలకే కాదు, నిరుపమాన సేవానిరతికి కూడా అదే ప్రేరణ. వీరే కాదు, శాఖలకు రాకపోయినా కొన్ని లక్షల**

# జాతికి



ఏప్రిల్ 1, 1889 - జూన్ 21, 1940

కొన్ని దశాబ్దాల క్రితం బీబీసీ నిర్వహించిన క్విజ్ కార్యక్రమంలో ఒక ప్రశ్న వేశారు. ఎవరూ సమాధానం చెప్పలేదు. ఆ ప్రశ్న- ప్రపంచంలోనే అతి పెద్ద స్వచ్ఛంద సేవా సంస్థ ఏది? చివరికి క్విజ్ మాస్టర్ సమాధానం ఇచ్చారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్, హిందూ స్వచ్ఛంద సేవా సంస్థ, భారత్‌లో పని చేస్తున్నది అని. పరమ పూజనీయ డాక్టర్‌జీ ఇందుకు ఆద్యులు.

### జాతీయవాది జననం

డాక్టర్‌జీ ఏప్రిల్ 1,1889, ఆదివారం (భారతీయ పంచాంగం ప్రకారం వర్ష ప్రతిపద) నాగపూర్‌లోనే జన్మించారు. ఆయన పూర్వికులు తెలంగాణలోని నిజామాబాద్ దగ్గరి కందకుర్తి వాసులు. అక్కడ మూడు నదులు సంగమిస్తూ ఉంటాయి. అవి గోదావరి, మంజీర, హరిద్ర. అలాగే మూడు భాషలు వినిపిస్తాయి- తెలుగు, మరాఠీ, కన్నడ. బలీరాం పంత్, రేవతీబాయి దంపతుల ఆరుగురు సంతానంలో ఐదోవారే కేశవ హెడ్గేవార్. 12 లేదా 13వ ఏటనే ప్లేగ్ ఆ ఇద్దరినీ మింగేసింది. ఇద్దరి భౌతికకాయాలు ఒకేసారి శ్మశానవాటికకు వెళ్లాయి. ఆర్ఎస్ఎస్‌ను అకారణంగా ద్వేషించే వారి సంఖ్య దేశంలో ఎక్కువే. ఇలాంటి వాళ్ల (హ్రస్వ) దృష్టిలో ఆర్ఎస్ఎస్ అంటే నాగపూర్ బ్రాహ్మణుల,

మంది ఆర్ఎస్ఎస్ ప్రేరణతో సమాజ సేవలో, దేశమాత సేవలో తరిస్తున్నారు. ఇదే సంఘ పరివార్. హిందూ ఐక్యతే ఆర్ఎస్ఎస్ ఊపిరి. వేయేళ్ల బానిసత్వం నుంచి విముక్తం కావాలనీ, ఆత్మ విస్మృతి అనే పెను నిద్దర వీడాలనీ మొదలైన స్వాతంత్ర్య సమరం 'స్వ' చింతనకు దూరంగా జరగడం ఎంత ప్రమాదమో గుర్తిస్తూ అంకురించింది ఆర్ఎస్ఎస్. ఆత్మ గౌరవం, చరిత్ర సారం అనే రెండు తీరాలను తాకుతూ వర్తమానం సాగిపోవడం ఎంత అవసరమో సరైన సమయంలో గ్రహించిన సంస్థ కూడా. చారిత్రక తప్పిదాలను ఎండగడుతూ దేశం మిన్న, దేశమే సర్వస్వం అనుకోగల వ్యక్తుల సమూహాలను అందిస్తున్నది. ఆ ఫలితాలు కనిపిస్తున్నాయి. అలాంటి సంస్థకు అంకురార్పణ చేసిన మనీషి నిజమైన ద్రష్ట. ఆయన జీవించిన కాలం, ఆ కాలం మీద ఆయన అవగాహన ఎలాంటిది? అలాంటి దృష్టికి ఆయన వచ్చేటట్టు చేసిన చారిత్రక పరిస్థితులు ఎలాంటివి? ఆ దృష్టి వర్తమాన భారతానికి ఎలాంటి ఆకృతిని ఇస్తున్నది. భవిష్యత్తును ఎలా శిల్పించబోతున్నది? ఇవన్నీ భారతీయత మౌలిక అంశాల పునర్నిర్వచనానికి సంబంధించినవే. అంతేకాదు, భారతీయుల చారిత్రక దృక్పథాన్ని కొత్త పుంతలు పట్టించినవి. ధర్మం, ఆధ్యాత్మిక వారసత్వాలకు కాలానుగుణమైన కొత్త నిర్వచనం పలికినవి. ఇది చరిత్ర రుజువు చేసింది. ఆ రుజువులలో మొదటిది ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల ముంగిట సగర్వంగా నిలబడడమే. ఇది ప్రపంచ చరిత్రలో అపురూపం.

# చూపునిచ్చిన డాక్టర్

నాగపూర్ ప్రాంతీయుల ఆధిపత్యంలో ఉంటుంది. కానీ డాక్టర్జీ మూలాలు తెలుగు ప్రాంతంలోనివి. నాగపూర్, యావత్మల్, పూనాలలో ఆయన ప్రాథమిక విద్యనభ్యసించారు. ఆ సమయంలోనే ఆయన లోకమాన్య బాలగంగాధర తిలక్ ఆలోచనలతో ప్రభావితుడయ్యారు. పరాయి పాలన నుంచి మాతృ దేశాన్నీ, విదేశీ భావజాలం దాడి నుంచి ధర్మాన్నీ రక్షించడానికి పేదరికం అడ్డుకాదు. ఆనాటి అనేక మంది దేశభక్తుల వలనే డాక్టర్జీ కూడా నిరుపేద కుటుంబం నుంచి వచ్చారు. ఇంకా చెప్పాలంటే కటిక పేదరికం వారిది.


### తొలి అడుగులు నేర్పిన తీవ్ర జాతీయవాదం

భారత స్వాతంత్ర్యోద్యమం అనేక స్రవంతుల సంగమం. గదర్ వీరులు, అనుశీలన్ సమితి, ఆజాద్ హింద్ ఫౌజ్ వంటి తీవ్ర జాతీయవాద సంస్థలు తమ వంతు నెత్తురును ధారపోశాయి. అలాంటి ఉద్యమాలే డాక్టర్జీ సామాజిక, ఉద్యమ జీవితానికి తొలి అడుగులు నేర్పాయి. డాక్టర్జీలో కనిపించే అకుంఠిత జాతీయవాద ఛాయతో కూడిన సాంస్కృతిక చింతన తిలక్ మహరాజ్ ఆలోచనా ధార నుంచి స్వీకరించినదేననిపిస్తుంది. అంతకు ముందు నుంచే డాక్టర్జీ శివాజీ మహరాజ్ పట్ల అచంచలమైన భక్తితో ఉండేవారు. బెంగాల్ విభజన వ్యతిరేకోద్యమం లేదా వందేమాతరం ఉద్యమం సమయంలో డాక్టర్జీ పాఠశాల ప్రవేశం చేశారు. మోరేశ్వర్ సంరక్షణలో నాగపూర్లోని ఒక పాఠశాలలో చేర్పించారు. పాఠశాలలో శివాజీ పేరిట మిత్రబృందం ఏర్పాటు చేసుకున్నారు. తరువాత జీవితంలో గదర్ వీరుడు డాక్టర్ పాండురంగ సదాశివ ఖాన్ఖోజీ ఆయనకు మిత్రులయ్యారు. ఖాన్ఖోజీ స్థాపించిన స్వదేశ

## ఆయన జీవితం ఒక దివ్య సందేశం

నిరంతర కష్టాలతో, క్లేశాలతో నిండిన డాక్టర్ కేశవరావ్ బలిరామ్ హెడ్గేవార్ జీవితం నుంచి సమాజంలోని సర్వసాధారణ వ్యక్తులకు ఒక ఆశాజనకమైన సందేశం లభించింది. దుర్భర దారిద్ర్యం, ప్రసిద్ధులు కాకపోవడం, పెద్దల ఉదాశీనత, పరిస్థితుల ప్రతికూలత, అడుగడుగున విఘ్నాలు, విరోధాలు, ఉపేక్షాభావం, హేళన వంటి కఠిన లోకానుభవాలతో పాటు ఎన్ని కంటక ప్రాయమైన దారులు ముందున్నా చింతించకుండా నిత్యం తమ ప్రయత్నం తాము చేసేవారికి విజయం తథ్యమని వారి జీవితాన్ని చూసి చెప్పవచ్చును. 'క్రియా సిద్ధి: సత్త్వేభవతి మహతాం నోపకరణే' అన్న సుభాషితం డాక్టర్జీ జీవితానికి సంపూర్ణంగా సరిపోతుంది. ఏదో ఒక సామాజిక కార్యక్రమం స్వీకరించి చేయడం మొదలుపెట్టిన తరువాత, వచ్చిన కష్టాలను ఎదుర్కొనలేక నిరాశానిస్పృహలకు లోనయ్యేవారికి డాక్టర్జీ జీవితం నుంచి ఒక ఆశాజ్యోతి, దివ్య సందేశం ప్రాప్తమై ప్రేరణ లభించగలదు.

– గురూజీ (జాగృతి, మార్చి 29,1965)



బాంధవ సమితిలో డాక్టర్‌జీ సభ్యుడు. తిలక్ 'కేసరి' పత్రిక, శివరామ్ మహాదేవ్ పరాంజపే 'కాల్' పత్రిక డాక్టర్‌జీకి అలాంటి మనోభూమికను ఏర్పరిచాయి. ఆ రోజులలో విద్యాసంస్థలలో 'వందేమాతరం' అని నినదించకుండా రిస్లే సర్క్యులర్ ఉండేది. దీనిని డాక్టర్‌జీ నిరంతరం ఉల్లంఘించేవారు. ఫలితం– పాఠశాల నుంచి పంపేశారు. తరువాత నాగపూర్ వదిలి యవత్‌మల్‌లోని రాష్ట్రీయ విద్యాలయంలో చేరారు. బాపూజీ అణే అనే వారి పర్యవేక్షణలో ఉండేవారు. తిలక్ మహరాజ్ అభిమాని అణే. ఇక్కడ డిప్యూటీ కమిషనర్ విల్సన్‌కు సలాం కొట్టనందుకు చదువు ఆపివేయవలసి వచ్చింది. పూనా వెళ్లి రాష్ట్రీయ విద్యాపీఠ్‌లో మెట్రిక్యులేషన్ చేశారు డాక్టర్‌జీ.

**కలకత్తాలో**

1910లో వైద్యశాస్త్రం చదవడానికి డాక్టర్‌జీ కలకత్తాలోని నేషనల్ మెడికల్ కాలేజీకి వెళ్లారు. ఆయనను అక్కడకు పంపించినది కూడా నాగపూర్ కేంద్రంగా పనిచేసే కొందరు తీవ్ర జాతీయవాదులేనని చెబుతారు. ఆనాడు నాగపూర్‌లో పనిచేస్తున్న తీవ్ర జాతీయవాదులలో ఒకరు దాజీ సాహెబ్ బుటి డాక్టర్‌జీకి ఆర్థికసాయం అందించారు. కలకత్తాలో ఆయన అనుశీలన్ సమితిలో చేరి ఆ సంస్థలో ప్రముఖుడు పులిన్ బిహారీదాస్ వద్ద తీవ్ర జాతీయ వాద కార్యకలాపాలలో శిక్షణ పొందారు. త్రైలోక్యనాథ్ చక్రవర్తి రచించిన 'ముప్పయ్ ఏళ్ల జైలు జీవితం' అన్న పుస్తకంలో కేశవ బలిరామ్ హెడ్గేవార్‌కు 'అనుశీలన్ సమితి'లో సభ్యత్వం ఇచ్చినట్టు రాశారు. అనుశీలన్ సమితిలో డాక్టర్‌జీ ఎలాంటి బాధ్యతలు నిర్వహించారు! ఆయనకు అప్పగించిన బాధ్యత దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న తీవ్ర జాతీయ వాదులకు ఆయుధాలు అందించే పని. మరొకటి, రహస్య సాహిత్యం చేరవేయడం. విప్లవ కార్యకలాపాల సమయంలో డాక్టర్‌జీ అజ్ఞాత నామం 'కొకెన్'. ఇంద్రప్రస్థ విశ్వసంవాద కేంద్రం సీఈఓ అర్జున్ ఆనంద్ డాక్టర్‌జీ జీవితంలోని నిప్పురవ్వల వంటి అనేక అనుభవాలను క్రోడీకరించారు.

కలకత్తాలో ఉన్నప్పుడే నేషనల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌కే మాలిక్ (ఎంఎస్, ఎండి, ఎడిన్‌బరో) డాక్టర్‌జీకి స్ఫూర్తిదాయకంగా ఉండేవారు. ఆయన చాలా దేశాలలో పని చేశారు. కానీ స్థానీయతను ఆయన విస్మరించలేదు. సంస్కృతిని మరచిపోలేదు. తరగతి గదిలో పాఠం చెప్పేటప్పుడు తప్ప, మిగతా సమయాలలో మాతృభాషలోనే మాట్లాడేవారు. భారతీయ భాషలను తక్కువగా చేస్తూ ఎవరైనా ఇంగ్లిష్‌లో మాట్లాడడానికి ప్రయత్నించినప్పుడు డాక్టర్‌జీ డాక్టర్ మాలిక్‌ను ఉదాహరణగా చూపేవారు. అనుశీలన్ సమితిలో చాలామంది ప్రముఖులతో సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికి కలకత్తాలో డాక్టర్‌జీకి శాంసుందర్ చక్రవర్తి, మౌల్వీ లియాఖత్ హుస్సేన్ సన్నిహితంగా ఉండేవారు. చక్రవర్తి బర్మా జైలులో ఏకాంత శిక్ష అనుభవించి కలకత్తా రావడం, డాక్టర్‌జీ వైద్య విద్య కోసం వెళ్లడం 1910లోనే జరిగాయి. 'ప్రతివాసి', 'సంధ్య', 'వందేమాతరం' వంటి పత్రికలలో బ్రిటిష్ జాతికి వ్యతిరేకంగా చక్రవర్తి పదునైన భాషతో వ్యాసాలు రాసేవారు. వైద్య విద్యార్థిగాను డాక్టర్‌జీ అత్యంత నిరుపేద జీవితమే గడిపారు. ఒకే జత బట్టలతో ఆయన విద్యార్థి జీవితం గడిచింది. చాలాసార్లు కాళ్లకు చెప్పులు కూడా ఉండేవి కావు. ఎక్కువ సమయాలలో మిత్రులే సహకరించేవారు. హుస్సేన్ తిలక్ అభిమాని. ఒకసారి హుస్సేన్ తీవ్ర అస్వస్థతకు గురైతే డాక్టర్‌జీ రెండు మాసాల పాటు వైద్య సేవలు అందించారు.

**వైద్య విద్య పూర్తయింది**

వైద్యవిద్యను పూర్తి చేసుకుని 1916లో డాక్టర్‌జీ తన మిత్రుడు భావుజీ కార్వేతో కలిసి నాగపూర్ తిరిగి వచ్చారు. లాభసాటిగా ఉండే ఉద్యోగం చేరవలసిందంటూ బ్యాంకాక్ ఆహ్వానించింది. అయినా చేరలేదు. భావుజీ కార్వే సాయంతో క్రాంతిదళ్ అనే సంస్థను నెలకొల్పారు. ఇది కూడా విప్లవ సంస్థయే. అనుశీలన్ సమితి అడుగుజాడలలోనే మహారాష్ట్రలోని విదర్భ, మరాఠ్వాడా ప్రాంతాలలో తీవ్ర జాతీయవాద సంస్థను నిర్మించాలని డాక్టర్‌జీ భావించారు. ఆశించిన ఫలితాలు రాలేదు. కానీ ఆ ప్రయత్నంలో డాక్టర్‌జీకి నాగపూర్‌లోని అఖాడాలు, వ్యాయామశాలలతో మంచి పరిచయం ఏర్పడింది. 1921 నాటికి 230 అఖాడాలు అక్కడ ఉండేవి. వాటి సంఖ్య 1931నాటికి 570కి చేరింది. ఇది డాక్టర్‌జీ ప్రభావంలోకి వచ్చిన తరువాతి పరిణామం.



1919 ప్రాంతంలో డాక్టర్‌జీ భారత జాతీయ కాంగ్రెస్‌లో క్రియాశీలకంగా పనిచేశారు. ఆ సంవత్సరం అమృత్‌సర్‌లో జరిగిన వార్షిక సమావేశాలకు కూడా హాజరయ్యారు. అంటే జలియన్‌వాలా బాగ్ దురంతం తరువాత జరిగిన సమావేశాలు అవి. నాగపూర్ కాంగ్రెస్ సమావేశాలలో రాష్ట్రీయ మండల్‌లో పని చేశారు. ఇది తిలక్ అనుచరులు ఏర్పాటు చేసినది. నాటి జాతీయవాద నేతల ప్రేరణతో రాష్ట్రీయ ఉత్సవ మండల్ అనే సంస్థను ఆయన స్థాపించారు. 1920లోనే డాక్టర్ ఎల్వీ పరాంజపే స్థాపించిన భారత్ సేవక్




## డాక్టర్‌జీ ఓ వాస్తవికవాది

**డా**క్టర్ హెడ్గేవార్ కేవలం ఆదర్శవాది కాదు. వాస్తవికవాది కూడా. ఆయన కలలు గన్నారు. ఆ కలలకు రూపకల్పన చేయడానికి జీవించారు. ఈ ప్రయత్నంలో ఆయన మనకు రాష్ట్రీయ స్వయంసేవక సంఘమనే మహా సంస్థను ప్రసాదించారు. అది ఆయన జీవితకార్యానికి చిహ్నం. ఈ సాధనం ద్వారానే ఆయన సార్థక జీవితం గడిపే సమర్థవంతమైన సమాజ దృశ్యాన్ని దర్శించదలిచారు. డాక్టర్‌జీ ప్రారంభించింది సంస్కరణ ఉద్యమం కూడా కాదు. వ్యవస్థలను మార్చితే అటు వ్యక్తి, ఇటు సమాజం కూడా సంస్కరించబడతాయని సంస్కర్త అనుకుంటాడు. కొన్ని సందర్భాలలో అతడు చేసేది సరైనదేననిపించవచ్చు. కానీ మనకు కావలిసింది సంస్కరణోద్యమం కాదు, సంఘటన అని డాక్టర్‌జీ భావించారు.

**– దీనదయాళ్ ఉపాధ్యాయ (జాగృతి, ఏప్రిల్ 5, 1962)**

మండల్‌లో కూడా డాక్టర్‌జీ పనిచేశారు. కాంగ్రెస్ సమావేశాలలో సేవలు చేసేందుకు 1000 నుంచి 1500 మందితో కూడిన ఒక స్వచ్ఛంద సేవకుల దళాన్ని నిర్మించేందుకు ఆయన ప్రయత్నాలు ప్రారంభించారు. అయితే అంతలోనే తిలక్ అస్తమించారు. స్వాతంత్ర్యోద్యమం గాంధీజీ నాయకత్వంలోకి వస్తున్న తరుణంలో భారత్‌కు తగిలిన పెద్ద



గాయం తిలక్ మరణమే. ఆనాడు గాంధీజీ కూడా ఆయన మరణాన్ని పెద్ద విపత్తుగా భావించారు. అతివాద, మితవాద భావాలు కాంగ్రెస్‌ను వేధిస్తున్నాయి. తీవ్ర జాతీయ వాదులు సాయుధ సమరం మీద నమ్మకం పెంచుతున్నారు. పలు ప్రాంతాలలో వారిదే పైచేయిగా ఉంది. అయినా వారందరి లక్ష్యం దేశానికి స్వాతంత్ర్యమే.

వందల ఏళ్లపాటు అంధకారంలో ఉండిపోయిన జాతిని మేల్కొల్పడానికి చేసే మహా చికిత్సలో కొన్ని 'సైడ్ ఎఫెక్ట్స్' తప్పవు. అదే జరిగింది. కానీ డాక్టర్‌జీలోని వైద్యుడు వాటిని గొప్పగా గమనించాడు. తిలక్ మరణించిన (జులై 31, 1920) తరువాత స్వాతంత్ర్యోద్యమ గతిని డాక్టర్‌జీ సరిగానే ఊహించారని అనిపిస్తుంది. స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించదగిన వ్యక్తి అని భావించిన డాక్టర్‌జీ తన మిత్రుడు డాక్టర్ మూంజేతో వెళ్లి ఆయన్ను దర్శించుకున్నారు. ఆయనే అరవింద ఘోష్. కాంగ్రెస్‌ను నడిపించవలసిందిగా ఆ ఇద్దరు పుదుచ్చేరి వెళ్లి ఆయన్ను అడిగారు. కానీ ఆయన నిరాకరించారు. డిసెంబర్ 1920లో నాగపూర్ కాంగ్రెస్ సమావేశాలు జరిగాయి. 15,000 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మరొక 3000 మంది ఆహ్వాన సంఘం సభ్యులు ఉన్నారు. వీరు కాక సాధారణ ప్రజలు ఉన్నారు. ఈ సమావేశాల సమయంలో డాక్టర్ పరాంజపే, డాక్టర్‌జీ ప్రతినిధులందరికీ బస, భోజనవసతి బాధ్యత తీసుకున్నారు. 1921లోనే గాంధీజీ పిలుపు మేరకు డాక్టర్‌జీ సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నారు. కాటోల్, భరత్వాడా (భండారా)లలో రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారన్న ఆరోపణతో దేశద్రోహం కేసు పెట్టారు. ఈ కేసు విచారణ సమయంలోనే డాక్టర్‌జీ ఒక లిఖిత పూర్వక ప్రకటన చేశారు. ఆర్ఎస్ఎస్‌కూ, స్వరాజ్య సమరానికీ సంబంధమే లేదన్న దివాంధుల కోసం ఆ కేసు విచారణ గురించి చరిత్రకెక్కిన నాలుగు విషయాలు గుర్తు చేస్తున్నాం. డాక్టర్‌జీ అరెస్టుకు కారణమైన ప్రసంగం కంటే, దానిని సమర్థిస్తూ కోర్టు ఎదుట చేసిన ప్రకటన మరింత రాజద్రోహంగా పరిగణించవలసినదిగా ఉందని న్యాయాధికారి వ్యాఖ్యానించారు. ఏం చెప్పారు డాక్టర్‌జీ! ఒక 'విదేశీ శక్తి' ఒక భారతీయుడు భారతదేశంలో చేసిన పని మీద విచారణకు పూనుకోవడం నాకూ, మహత్తరమైన నా దేశానికీ అవమానకరమని భావిస్తున్నాను.' ఇది జన్మ చేతనే జాతీయవాది అయిన భారతీయుడి నోటి నుంచి మాత్రమే వస్తుంది. దీనస్థితిలో ఉన్న నా మాతృభూమి పట్ల ప్రేమను, జాగృతం చేసేందుకు నేను ప్రయత్నించాను అని ప్రకటించారు డాక్టర్‌జీ. తాము మర్యాదగా వైదొలగవలసిన (భారత భూమి నుంచి) తరుణం మించిపోతున్నదన్న హెచ్చరికను వారు గమనించడం మంచిది అని విస్పష్టంగా పలికారాయన (జాగృతి, ఏప్రిల్ 5,1962).

రెండేళ్ల శిక్ష తరువాత అజనీ కారాగారం నుంచి డాక్టర్‌జీ విడుదలయ్యారు. అదే రోజు సాయంత్రం ఏర్పాటు చేసిన అభినందన సభలో మోతీలాల్ నెహ్రూ, హకీమ్ అజ్మల్ ఖాన్ ప్రసంగించారు. డాక్టర్‌జీ 1922లో ప్రాంతీయ కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శిగా నియమితులయ్యారు. కాంగ్రెస్‌లో స్వచ్ఛంద సేవకుల దళం హిందుస్తాన్ సేవాదళ్‌లో కూడా డాక్టర్‌జీ భాగస్థులయ్యారు. హిందుస్తాన్ సేవాదళ్ స్థాపకుడు డాక్టర్ ఎన్ఎస్ హర్డీకర్ (హుబ్లీ) డాక్టర్‌జీకి విద్యార్థి దశ నుంచి తెలుసు. 1923లో ఖిలాఫత్ ఉద్యమం నేపథ్యంలో దేశంలో మత ఘర్షణలు జరిగాయి. ఆనాడు ఒక చిత్రమైన పరిస్థితి ఉంది దేశంలో, స్వాతంత్ర్య సమరంలో. సహాయ నిరాకరణోద్యమాన్ని గాంధీజీ నిలిపివేశారు. అందుకు కారణం చౌరీ చౌరా ఉదంతమని అన్నారు. కానీ దానితోనే మొదలైన ఖిలాఫత్ ఉద్యమం దేశంలో పెను విపత్తుకు బాటలు వేసింది. ఆ సమయంలో దారుణంగా గాయపడిన హిందువుల మనోభావాలను గుర్తించడంలో, అభిప్రాయాలను స్వీకరించడంలో, గౌరవించడంలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమైందని డాక్టర్‌జీ అభిప్రాయానికి వచ్చారు. 'జాగృతి' సంపాదకీయంలో (మార్చి 10,1969) కొన్ని వాక్యాలు ఇక్కడ ప్రస్తావించడం అవసరం. 'అనంతర చరిత్ర (ఖిలాఫత్ ఉద్యమం మొదలైన తరువాత) డాక్టర్‌జీ హెచ్చరికలోని సత్యాన్ని నూటికి నూరుపాళ్లు రుజువు చేసింది. ఖిలాఫత్ ఉద్యమం తరువాత 1921లో కేరళలో మోప్లాలు హిందువులపై భారీయెత్తున హత్యాకాండ సాగించారు. సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ ప్రకటించిన నివేదిక ప్రకారం ఆ దారుణకాండలో 1500 హిందువులు

## సాత్వికశక్తి మహానిర్మాణం



**సం**ఘ సిద్ధాంతం ఏమిటి? సంఘ సంస్థాపకులు ఏదో కొత్త సిద్ధాంతాన్ని తమ మస్తిష్కం నుంచి సృష్టించలేదు. యుగయుగాలుగా పరంపరగా వస్తున్న సనాతన హిందూ రాష్ట్ర శాశ్వత తత్వజ్ఞానం, జీవన దర్శనం గత కొన్ని శతాబ్దాలుగా ప్రజల మనసులలోను, ప్రజా జీవనంలోను లోపిస్తూ వస్తున్నది. దానిని జాగృతం చేసే పనినే పూజనీయ డాక్టర్‌జీ ప్రారంభించారు. కనుక హిందూ విచార ధారయే సంఘ విచారధార. ఆ విచార ధార ఆధారంగా సమాజమంతటినీ తిరిగి సంఘటిత పరచడమే సంఘకార్యం.

**– ఏకనాథ్‌జీ రానడే (జాగృతి, ఏప్రిల్ 5, 1962)**


శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
VIKSIT BHARAT Foundation
24x7 UNTIL 2047
Aims and Initiatives
Dr.Meghana Jain
(General secratary)
Viksit Bharat
VKB
24/7 Until 2047
https://www.instagram.com/viksit_bharat_247until2047?igsh=c21uNDNqdDd2ZmQ3
https://youtu.be/7YTXImABJsY?si=Jm7iQSMWDeebZkwl


మీకు, మీ కుటుంబ సభ్యులకు
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
Welcome to Tasty Food Lovers
PRIYADARSHINI Veg.
A/C. RESTAURANT
Boarding, lodging at Suchitra Centre, Suraram main road, and at Medchal Checkpost;
Kallakal Nagpur high way 44 & Banquet halls at Suraram Restaurant
Cell : 9866258554, 9948780140
Pure vegetarian -Best Taste-Resonable Rates | శుద్ధ శాకాహారము - రుచి శుచి - సరసమైన ధరలు
SOUTH INDIAN • NORTH INDIAN • CHINESE




శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
మధురమైన ప్రతిక్షణం జీవితాంతం నిలుస్తుంది.
రాబోతున్న కొత్త సంవత్సరం
అలాంటి క్షణాలనెన్నో అందించాలని ఆశిస్తున్నాను.
శ్రీరామ జయరామ జయజయ రామ...
AP Jithender Reddy
Member of Parliament (Former)
Special Representative to Government of Telangana at New Delhi &
Advisor to Government (Sports Affairs)




జాగృతి పాఠకులకు, శ్రేయోభిలాషులకు, రచయితలకు
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలతో...
శ్రీరామ రామ రామేతి
రమే రామే మనోరమే।
సహస్రనామ తత్తుల్యం
రామ నామ వరాననే॥
న్యాయవాద పరిషత్ - ఆంధ్రప్రదేశ్

# జాతిని సాహసోపేతం చేశారు



**డా**క్టర్ హెడ్గేవార్ పుట్టుకతోనే వికసించిన ప్రఖర దేశభక్తుడు. నిప్పుకణం లాంటి దేశభక్తుడు. స్వాతంత్ర్యోద్యమంలో చాలాకాలం అగ్రశ్రేణి కార్యకర్తలలో ఒకరిగా పనిచేశారు. విప్లవవీరులతో మొదట్లో, ఆ తరువాత కాంగ్రెస్‌లో పని చేశారు. సంఘాన్ని ప్రారంభించాలని నిర్ణయించే సమయానికి సెంట్రల్ ప్రావిన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ కార్యకర్తలలో ఒకరిగా పేరు సంపాదించుకున్నారు. కాని మనల్ని బానిసలుగా మార్చిన ఆంగ్లేయులనూ, పెరుగుతున్న ముస్లిం వేర్పాటువాదాన్నీ ఎదుర్కొవాలంటే భిన్నమైన మరో మార్గం అవసరమని భావించి రాజకీయ ఆందోళనల నుంచి పూర్తిగా విరమించుకుని రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని ప్రారంభించారు.

**– హెచ్‌వీ శేషాద్రి (జాగృతి, నవంబర్ 8, 1997)**


హత్య గావించబడ్డారు. 20 వేల మంది హిందువులు బలాత్కారంగా ముస్లింలుగా మార్చబడ్డారు. కాంగ్రెస్ నాయకత్వం ఈ వాస్తవాలను గుర్తించడానికి నిరాకరించింది.' ముస్లింలను జాతీయోద్యమంలో, జీవన స్రవంతిలో కలపడమనే ప్రక్రియ ఒక పెద్ద చారిత్రక తప్పిదానికి బీజం వేస్తున్న సంగతి అర్థం చేసుకున్నవారిలో డాక్టర్‌జీ ప్రథములు. అప్పుడే ఆయనలో హిందువుల ఐక్యతకు ఒక సంస్థ అవసరమన్న భావన కలిగి ఉండాలి.

'సంఘ స్థాపనకు పూర్వరంగం' అన్న వ్యాసంలో (ఏప్రిల్ 5, 1962) భయ్యాజీ దాణే ఆ నేపథ్యాన్ని సరైన రీతిలో అంచనా వేశారు. దాని సారాంశం: గాంధీజీ నాయకత్వం తరువాత దేశంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడే శక్తి పెరిగింది. కానీ కొంచెం త్యాగం చేసి ఆత్మ సంతృప్తిని వెతుక్కోవడం కూడా మొదలయింది. తమ ఉన్నతికి త్యాగం పెట్టుబడిగా చేసుకునే తత్వం ప్రబలింది. అప్పుడు వచ్చిన ఖిలాఫత్ ఉద్యమం మాత్రం భారతీయ సమాజం ఆలోచనను ప్రశ్నించింది. దీనికి గాంధీజీ నాయకుడు. కానీ ఖిలాఫత్ ఉద్యమాన్ని డాక్టర్‌జీ అఖిల ఆఫత్ (పెద్ద ప్రమాదం) అని వ్యాఖ్యానించేవారు. హిందూ సమాజం పిరికిదనీ, ముస్లింలు దుడుకు స్వభావం కలిగినవారని గాంధీజీ భావించడమే కాకుండా, అదే అభిప్రాయాన్ని బాహాటంగానే వ్యక్తం చేస్తూ ఉండేవారు. ముస్లింలలోని దుందుడుకుతనం లక్షణాన్ని అంగీకరిస్తూనే అందుకు అవిద్య కారణమని భావించారాయన. ఆ అవిద్యే మతోన్మాదులుగా చేస్తున్నదని కూడా ఆయన నమ్మినట్టు కనిపిస్తుంది. గాంధీజీ నమ్ముతున్నారు కాబట్టి ప్రతి కాంగ్రెస్ నాయకుడు అదే ధోరణిలో ఉండేవారు. ఇదే పెద్ద అగాధాన్ని తెచ్చింది. ఈ సూత్రీకరణను డాక్టర్‌జీ పూర్తిగా నిరాకరించారు. ముస్లింలలో అవిద్య, పేదరికం ఉన్నమాట వాస్తవమే అయినా, అవి మాత్రమే మతోన్మాదానికి కారణమనుకోవడం సరికాదని డాక్టర్‌జీ విశ్వసించారు. చదువుకున్న ముస్లింలు ఈ దేశంలో తమ పూర్వ వైభవాన్ని కోరుకోవడమే మతోన్మాదానికి కారణమని డాక్టర్‌జీ నిష్కర్షగా పేర్కొనేవారు. శకులు, హూణులు దండయాత్ర చేసినప్పుడు భారతీయ సమాజం తనవైన జీవన మూల్యాలతో దృఢంగా ఉంది. దీనితోనే ఆక్రమణదారులు కూడా ఈ జీవనంలో భాగస్థులుగా ఉండిపోయారు. అలాగే కొత్త ఆక్రమణదారులను కూడా అదే విధంగా భారతీయ సమాజంలో ఐక్యం చేసుకోలేమా? ఇందులో సాధ్యాసాధ్యాలు వెతక్కుండా సాధ్యం చేసుకోవడం ఎలా అన్నదే ప్రధానంగా చూడాలన్నదే డాక్టర్‌జీ దృఢ నిశ్చయం. వీటన్నిటికి మూల సూత్రం, పరిష్కారం హిందూ ఐక్యత అని ఆయన అంతిమంగా నిర్ణయానికి వచ్చారు. అది నిజమని చరిత్ర నిరూపించింది.

1925లో విజయదశమికి హిందూ ఐక్యత ఉద్దేశంతో డాక్టర్‌జీ కొద్దిమంది బాలురతో ఒక సంస్థను స్థాపించారు. తన హిందూ సంఘటనా యజ్ఞానికి అదే అంకురార్పణ. అప్పుడు ఆయన వయసు 36 ఏళ్లు. ఆదిలో ఆ సంస్థను ఆర్‌ఎస్‌ఎస్ అని పిలవలేదు. ఏప్రిల్ 17,1926న 26 మంది స్వయంసేవకులతో ఒక సమావేశం జరిగింది. అది సంస్థకు ఏం పేరు పెట్టాలనే దాని మీదే. కొన్ని పేర్లు అనుకున్న తరువాత చివరకు ఆర్‌ఎస్‌ఎస్ పేరును ఖరారు చేశారు.

కొందరు ఎంత మహాత్ములైనా, చరిత్ర పురుషులైనా వారి అభిప్రాయాలను మాత్రం యథాతథంగా స్వీకరించలేం. తాత్కాలిక ప్రయోజనాల కోసం చరిత్రకూ, ధర్మానికీ హాని చేసే అభిప్రాయాలనూ, కార్యక్రమాన్నీ ఆచరించలేం. అక్కడ రాజీ పడితే భవిష్యత్ అంధకార బంధురమే. రేపటి తరం ఉనికి ప్రశ్నార్థకమే. జాతి నిర్మాణమే ప్రధానం. వ్యక్తులను తృప్తిపరచడం కాదు. వర్తమానంలో తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ తరాలకు శాపాలు కాకూడదు. తాత్కాలిక పరిష్కారాల కోసం వ్యవస్థ మౌలిక విలువలను ఫణంగా పెట్టకూడదు. అందుకే తన కాలంలో ఎంతటి మహాపురుషులయినా వారి అన్ని అభిప్రాయాలను డాక్టర్‌జీ స్వీకరించలేదు. కాలపరీక్షకు నిలిచిన ఒక నిర్ణయం చేశారు. హిందూ ఐక్యత హిందూ దేశ లేదా భారతావనికి శ్రీరామరక్ష అని ఆయన భావించారు. ఇవాళ విశ్వగురు నినాదం వెనుక, హిందువు సగర్వంగా తలెత్తుకు తిరగడం వెనుక ఉన్నది ఆయన ఆ భావనా బలమే.

**– జాగృతి డెస్క్**





Dr. G. Suryanarayana Raju
M.S. Mch, FRCS, FUICC
Chief of Surgical Oncology
40+ Years of Experience



Dr. D. Raghunadharao
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology
40+ Years of Experience

శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు

40+ Years of Oncology Expertise

**Asvins Cancer Care in Hyderabad**

99% Success Rate Over 1,78,000 Cancer Patients
Treated 63,000 Success Surgeries

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort

**Sugical Oncology Services**

- Diagnostic Procedures
- Cancer Resection
- Sentinel Node Biopsy
- Oncoplastic Surgery
- Minimally Invasive Surgery
- Endocrine Surgery
- Gastrontestinal Surgery
- Head and Neck Surgery
- Skin Cancer Surgery
- Palliative Surgery
- Supportive and Reconstructive Surgery
- Surgical Management of Metastasis
- Multidisciplinary Team Care

**Medical Oncology Services**

- Chemotherapy
- Targeted Therapy
- Hormone Therapy
- Immunotherapy
- Biologic Therapy
- Cancer Genetics and Genomics
- Palliative Care
- Radiation Oncology Coordination
- Survivorship Care
- Multidisciplinary Team Care

We do All types of Radical as Well as Organ Sparing Surgeries

SCAN ME

**Book Your Consultation Now +91 9440445775**

6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.

We Expertise in Treating All Cancers    Expert Treatment At Affordable Prices

**అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్**

6-3-903/A&B, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ 500082.

www.asvinshospitals.com    +91 94404 45775

అశ్విన్స్
స్పెషాలిటీ హాస్పిటల్స్



ప్రముఖ సర్జికల్ ఆంకాలజిస్ట్
**డా॥ జి సూర్యనారాయణ రాజు**
M.S. MCh,FRCS,FUICC సర్జికల్ ఆంకాలజీ అధినేత
వ్యవస్థాపక డైరెక్టర్, అశ్విన్స్ స్పెషలిటీ హాస్పిటల్స్
మాజీ సభ్యుడు, MARB, NMC, న్యూఢిల్లీ
మాజీ సహచరుడు. రీసెర్చ్ & ప్రాజెక్ట్స్ డీన్, రిజిస్ట్రార్, ప్రొఫెసర్
మరియు సర్జికల్ ఆంకాలజీ వ్యవస్థాపక అధిపతి, నిమ్స్



ప్రముఖ గైనో ఆంకాలజిస్ట్
**డా॥ రమణి GSV**
MS, OBG
కన్సల్టెంట్ గైనకాలజీ, గైనక్ ఆంకాలజీ &
ప్రివెంటివ్ ఆంకాలజీ

ప్రతి
నెల మొదటి
ఆదివారం



ప్రముఖ హేమాటో ఆంకాలజిస్ట్
**డా॥ గెంటే. విక్రమ్ కుమార్**
MBBS, MD ఇమ్యునో-హిమటాలజీ మరియు రక్త మార్పిడి (JIPMER),
పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్ ఇన్ క్లినికల్ హెమటాలజీ (CMC వెల్లూర్)
కన్సల్టెంట్ హెమటాలజీ మరియు
హెమటో- ఆంకాలజీ

ప్రతి
నెల రెండవ
ఆదివారం

ఈ దిగువ లక్షణాలు కలవారు డాక్టర్ గారిని సంప్రదించగలరు.

తెల్ల బట్ట, అధిక నెలసరి, PCOS లక్షణాలు, గర్భసంచి క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, అండాశయపు గడ్డలు & సిస్ట్ గడ్డలు, గర్భ సంచి కణితులు, గర్భాశయ క్యాన్సర్ వ్యాక్సిన్ (HPV), రుతువిరతి తర్వాత సమస్యలు, దీర్ఘకాలిక దగ్గు, దగ్గేటప్పుడు రక్తం పడటం, మూత్రంలో రక్తం, ఆహారం మింగలేకపోవడం, నోటి పూతలు, మెడలో గడ్డలు, రొమ్ము లో గడ్డలు, వాంతులు, రక్తపు వాంతులు, కామెర్లు, దీర్ఘకాలిక అతిసారం, మలబద్ధకం, రక్తస్రావం, తెల్లబట్ట

బ్లడ్ క్యాన్సర్, అధిక రక్తస్రావం (Bleeding Problem), రక్తహీనత (Anaemia), ప్లేటిలెట్స్ కణాలు తగ్గడం, రక్త కణాలు సమస్య, రక్తం అధికంగా గడ్డకట్టడం, పసికలు (Jaundice), ప్లీహం పెద్దగా అవడం (Splenomegaly), బోన్ మ్యారో మార్పిడి

అభినవ్ డయగ్నోస్టిక్స్ జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు బ్యాంకు దగ్గర, భీమవరం
08816 224338

ఉదయం
గం॥ 10:30 ల
నుండి
గం॥ 2:00 ల
వరకు

లోటస్ డయగ్నోస్టిక్స్ జెపి రోడ్, ఆనంద బ్లడ్ బ్యాంకు బ్యాంకు దగ్గర, భీమవరం
08816 230555

గమనిక పేషెంట్స్ తమ పాత రిపోర్టులతో సంప్రదించండి | అన్ని రకాల క్యాన్సర్ల కు చికిత్స మరియు సలహాలు ఇవ్వబడును.

అపాయింట్మెంట్ కొరకు

Satyanarayana: +91 75698 11119

సీత: +91 9618161032



శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
ఈ విశ్వావసు నామ వత్సరము
మన భారతాంబికకు మరింత
శోభను కలుగజేయుగాక.
యం.డి.వి. జోగయ్య శర్మ
న్యాయవాది, కర్నూలు




హిందు బంధువులకు
శ్రీ విశ్వావసు నామ సంవత్సర & శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
యుగపురుష్ డా॥ కేశవ బలిరామ్ హెడ్గేవార్ జయంతి
ఉగాది నవరాత్రుల రోజులలో "జాగోహిందూస్థాన్" పుస్తకమును
పరమపూజనీయ సర్‌సంఘ్‌చాలక్ డా॥ మోహన్ భాగవత్ (ఆర్.ఎస్.ఎస్) గారి
కరకమలములచే ఆవిష్కరిస్తున్న సందర్భంగా శుభాకాంక్షలు...
సూర్యనారాయణ రెడ్డి, అధ్యక్షులు
"విరాట్ ఫౌండేషన్", హైదరాబాద్.




Respected Members Please Elect
DR. JANARDHAN GOUD SUNKARI
M.A., L.L.M. Ph.D
As
President
Telangana High Court Advocates Association
Mob. 9848535626


NEHA JEWELLERS
916 Hall marked Gold & Certified Daimond Jewellery
శ్రీ విశ్వావసునామ
సంవత్సర
ఉగాది
శుభాకాంక్షలు
D. NAGASEKHAR GUPTA
9848982127
#1-8-702/35, Windsor Plaza,
Veg-Market, Nallakunta, Hyderabad-44,
Phone : 8330942127 email : sekhardn@yahoo.com


జాగృతి పాఠకులకు, శ్రేయోభిలాషులకు, రచయితలకు
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలతో...
శ్రీరామ రామ రామేతి
రమే రామే మనోరమే।
సహస్రనామ తత్తుల్యం
రామ నామ వరాననే॥
T. Srikanth Reddy- President, Nyayavadhi Parishad High court of Telangana

**రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ వ్యవస్థాపకులు పూజనీయ డాక్టర్ కేశవ బలిరామ్ హెడ్గేవార్ వ్యక్తిత్వం విరాట్ స్వరూపాన్ని గురించి చెప్పుకున్నప్పుడు వారిని 20వ శతాబ్దపు అనేక మంది మహాపురుషుల్లో ఒకరిగా పేర్కొనడంతో సరిపోదు. ఇలా అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. డాక్టర్‌జీకి సమష్టి అనే భావన పుట్టుకతోనే వచ్చింది. వారికి ఉన్న ప్రత్యేకతల్లో పరిస్థితిని నిశితంగా పరిశీలించడం, జరుగుతున్న పరిణామాలను విశ్లేషించడం, వాటిని సామాజిక దృష్టికోణంతో నిశ్చయించి అందుకు తగిన కార్యాచరణకు రూపకల్పన చేయడమనేవి ప్రధానమైనవి.**



# నేను నుంచి


అప్పట్లో 'మహారాష్ట్ర' పేరిట నాగపూర్ నుంచి వెలువడే ఓ వార్తాపత్రిక లో ఓ సభకు సంబంధించిన వార్త ప్రచురితమైంది. 'సభలో కొందరు వ్యక్తులు ఉన్నట్టుండి లేచి నిలబడ్డారు. అలా చూస్తూ ఉండగానే ఐదు సెకండ్లలో ఏదో విద్యుదాఘాతానికి గురైనట్టుగా లేకుంటే ఏదో ఓ సింహం వారిపై దాడి చేస్తున్నట్టుగా సభలో ఉన్నవారందరూ వాకర్ రోడ్డు పక్కకు వచ్చి నిలబడ్డారు. వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని మరీ పరిగెత్తుకుంటూ వచ్చి అక్కడ నిలబడ్డారు. ఈ హడావుడిలో జనం ధాటికి దీపాలు కిందపడి ఆరిపోయాయి. జనాలు పరిగెత్తుతూ పరిగెత్తుతూ వెంకటేశ్ థియేటర్ గోడను ఢీకొని పడిపోయారు. జనం ఉన్నట్టుండి పరిగెత్తడంతో వారిలో కొందరు తమ చేతికర్రలు పోగొట్టుకున్నారు. ఇంకొందరు వారి చెప్పులు, టోపీలను పోగొట్టుకున్నారు. 4,000 మంది ప్రజలు క్షణకాల భయంతో వారి ఇంగిత జ్ఞానాన్ని కోల్పోయారు. ఈ మొత్తం ఘటనకు దారితీసిన ఓ విషయం వెలుగులోకి వచ్చింది. అదేమిటంటే సభికుల మధ్యలో కూర్చొని ఉన్న ఓ వ్యక్తి కాళ్ల కిందకు ఓ చిన్న కప్ప పిల్ల ఎక్కడ్నుంచో వచ్చింది. అతడు లేచి నిలబడి తలవంచి దాన్ని చూడసాగాడు. ఇది చూసి అతడి చుట్టుపక్కల ఉన్న మరో 5 నుంచి 10 మంది సభికులు లేచి నిలబడ్డారు. వారిలో ఒకతను హఠాత్తుగా పెద్దగా పాము.. పాము అని అరవడం మొదలుపెట్టాడు. అది వినగానే సభలో ఉన్న జనం ఒకర్ని చూసి మరొకరు అన్నట్టుగా పారిపోసాగారు. వారిలో నూటికి 99 మందికి తామెందుకు పారిపోతున్నదీ తెలియనే తెలియదు. కానీ అలాంటి వారు కేవలం భయంతోనే పరుగు లంకించుకున్న వారితో జత కట్టారు' ఇదీ వార్త.

మనం కూడా అక్కడే ఉండి ఉంటే ఆ వార్తకు మరికాస్త మసాలా దట్టించి మిగిలినవారికి కథలు కథలుగా చెప్పుకొని ఉండేవారం. ఆ కాసేపు దాన్నొక వినోదంగా అనుభవించేవారం. జరిగిందేమిటసలు? ఓ కప్పపిల్ల ప్రతాపమా? అది 4,000 మందితో కూడిన ఓ సభను భగ్నం చేసింది. ఎవరైతే ఆ సభలో లేరో వారు ఈ వార్తను చదివి నవ్వుకొని ఉంటారు. చాలా మందైతే 'జనం తెలిసీ తెలిసీ ఎలాంటి తుంటరి పనులు చేస్తుంటారో కదా' అని అనుకొని ఉంటారు.

డాక్టర్ హెడ్గేవార్ ఆ రోజున నాగపూర్‌లో లేరు. వారు ఆ తర్వాత 'మహారాష్ట్ర' పత్రికలో సభకు సంబంధించిన వార్తను, అందులోని వర్ణన చదివి చింతాక్రాంతులైనారు. వారు సభా నిర్వాహకులను నేరుగా కలుసుకున్నారు. డాక్టర్‌జీ ఈ సందర్భంగా నిర్వాహకులతో మాట్లాడుతూ 'క్షేత్రస్థాయిలో సంగతి వదిలిపెట్టండి. మీరైనా వెంటనే ముందుకు వచ్చి సభికులను ఎందుకని నియంత్రించలేకపోయారు?' అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు బదులుగా వారంతా ముక్తకంఠంతో 'నేనొక్కడినే ఏం చేయగలను' అని ఒకే మాటన్నారు.

**ఒక్కడినే అనే మాట సరికాదు**

డాక్టర్‌జీ నేనొక్కడినే ఏం చేయగలను అనే మాట అనేకసార్లు వినాల్సి వస్తున్నదే అన్న ఆలోచనలో పడ్డారు. వారికి ఒక హిందువు ఓ సభలో ఉన్నా కానీ, యాత్ర చేస్తున్నాకానీ, కుంభమేళాలో పాల్గొన్నప్పటికీ అతడు ఒంటరిగానే ఉంటాడు అని అనిపించింది. ఈ ఒంటరిగా ఉండటమనే భావన హిందూ సమాజాన్ని ఆత్మ వినాశం వైపునకు తీసుకువెళుతుంది. దీనికి విరుగుడు అన్నట్టుగా మనం 'నేను ఒంటరిని కాను.. నా చుట్టూ ఉన్న సమాజం నాది.. అది నాతోనే ఉంటుంది' అని. హిందూ సమాజం నరనరాల్లో 'నేను కాదు మనం' అనే భావన ఇంకి పోవాలి. డాక్టర్‌జీ ఇలా ఆలోచిస్తూ 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ' పేరిట ఓ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంఘ అంటే అర్థం రోజూ ఓ గంటసేపు జరిగే సంఘ శాఖ అని. శాఖ అంటే ఓ సామూహిక అనుభవం. మనం ప్రతి రోజూ ఏకమై ఒంటరిగా ఉండిపోకుండా అనేకుల్లో ఒకరిగా ఉండిపోవడం. ఇంకా వివరంగా చెప్పాలంటే 'సింధువులో ఓ బిందువు' అనే భావన అంతరాల్లోకి చేరుకొని ఆత్మగతమైన పక్షంలో ఒంటరితనం నుంచి ఉత్పన్నమయ్యే భయాందోళన దూరమైపోతుంది.



సంఘ శాఖ అంటే దానర్థం వ్యక్తిలో నేను అనే భావన నుంచి మనం అనే భావనకు చేరుకోవడం. 'నేను' ను నేలమట్టం చేసి 'మనం' అనే భావనను నలుదిక్కులకు విస్తరింపజేయాలి. సంఘ శాఖలో ఆలపించే పాటలు అత్యంత సరళంగా ఉంటూ 'మనం' అనే భావనను బలోపేతం చేస్తుంటాయి. ఉదాహరణకు 'నేను మాత్రమే కాదు మనమంతా శిఖరాగ్రంపై ఉందాం.. శివాజీ అనుచరులమై జీవిద్దాం' లాంటివి. 'సమాజం సంఘానిది.. సంఘం సమాజానిది' అనే పీఠిక మొదటిరోజు నుంచీ ఉంది. శాఖ గ్రామానిది.. శాఖ పట్టణానిది కూడా. శాఖను నడిపే స్వయంసేవకులు ఏ కులానికి చెందినవారైనప్పటికీ ఆలోచన యావత్ గ్రామానిదీ, యావత్ పట్టణానిదీ అయి ఉంటుంది.

సంఘ ఎప్పుడూ కూడా ఏ ఒక్క వ్యక్తినీ నెత్తిన పెట్టుకోలేదు సరికదా నాయకుడిని చేసే ఎలాంటి కార్యక్రమాన్నీ చేపట్టింది లేదు. సంఘ శాఖకు సామూహికత అనే భావన మూలాధారము. శాఖా



# మనం దాకా..

స్వరూపంలో సామూహిక క్రీడ, సామూహిక సమానత్వం, సామూహిక నిర్వహణ, సామూహిక గానం, సామూహిక ప్రార్థన ఇమిడి ఉన్నాయి. దీని వెనుక ఉద్దేశమేదైతే ఉందో అది సంఘ శాఖలో మిళితమై ఉన్న బాల, యువ, ప్రౌఢ స్వయంసేవకుల్లో 'మనం' అనే భావాన్ని పాదుగొల్పడం. 'మనం' అన్న మాటే ఆత్మవిశ్వాసంతో నిండి ఉంది. 1926లో శాఖ పద్ధతి ఆరంభమైంది.

నాగపూర్‌కు చెందిన కొందరు యువకుల్లో మనం అనే భావన నిర్మితమైంది. ఆ కారణంగానే 1927లో నాగపూర్‌లో అల్లర్లు జరిగినప్పుడు హిందువులు భద్రంగా ఉన్నారు. మనం అనే దానికి ఓ కొలమానం అంటూ ఉండదు. నేడు 80 వేలకు పైగా శాఖలు ఇదే భావనను పెంపొందించే పనిలో ఉన్నాయి. అది అరుణాచల్ లేదా గుజరాత్ కావొచ్చు, అది ఉత్తరాఖండ్ లేదా కేరళ కావొచ్చు ఇలా అన్ని చోట్లా ఆ ప్రయత్నం అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. మనం అన్న మాటలో ఆత్మీయత ఉట్టిపడుతుంది. భూకంపం, వరదలు, తుఫాను లాంటి అకాల ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులకు సాయం చేయడానికి ముందుకు ఉరికే లక్షణం సహజసిద్ధంగా అలవడుతుంది. మనం అంటే సహ అనుభూతి. శాఖల్లో సహ అనుభూతిని కలిగించే పాటలను అత్యంత ఉత్సాహంతో ఆలపిస్తారు. పది ఉపన్యాసాల ద్వారా కాని పని ఒక్క పాటతో అయిపోతుందనేది సంఘ శాఖ ద్వారా అనుభవంలోకి వస్తున్నది. ప్రస్తుతం స్వయంసేవకుల ద్వారా మనం అనే భావనతో 1,60,000 సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయి.

సమాజంలో కర్తవ్యభావనను జాగృతం చేయడమే సంఘ శాఖ పని. భారతదేశం నా మాతృభూమి, భారతీయులందరూ నా బంధువులు అనే వాక్యంతో రాజ్యాంగంలో ప్రతిజ్ఞ మొదలవుతుంది. 'భారత్ మాతా కీ జై' అనే నినాదాన్ని సంఘం తొలి రోజు నుంచే స్వీకరించింది. శాఖలోని స్వయం సేవకులందరూ సామూహికంగా ఈ నినాదం చేస్తారు. సమూహం ఎంత పెద్దదైనప్పటికీ, అందులో వేర్వేరు భాషలు మాట్లాడేవారు, వేర్వేరు సంప్రదాయాలు పాటించేవారు, వేర్వేరు ప్రాంతాలకు చెందినవారు ఉన్నప్పటికీ వారంతా కూడా ముక్త కంఠంతో 'భారత్ మాతా కీ జై' అని నినదిస్తారు. తద్వారా 'భారత్ నా దేశం' అనే భావన బలపడుతుంది. ఒక తల్లికి బిడ్డలం అని చెప్పడం ద్వారా ఎక్కువ, తక్కువ భేదం, అంటరానితనం, భాషాభేదం, ప్రాంత భేదం, ఉత్తర–దక్షిణం లేదా తూర్పు–పశ్చిమం లాంటి భేదాలు అంతరించి పోతాయి. అందరినీ ఒకే విధంగా ప్రేమించడం, నియమాలు పాటించడం స్వభావ సిద్ధంగా అలవడుతుంది. అధికార బోధ కాకుండా కర్తవ్య బోధ జాగృతమౌతుంది.

సంఘం తన కార్యకలాపాలను ప్రారంభించుకొని 99 సంవత్సరాలు పూర్తయ్యింది. సంఘం మనం అనే భావనను సమాజంలో పాదుగొల్పడంలో తగినంత ఫలితాన్నే రాబట్టింది. శతాబ్ది సంవత్సరంలో మనం అనే పరిధిని మరింత విస్తృత పరచడమే సంఘ ఆలోచన. సమాజం మేలు కోసం చిన్నా పెద్ద పనులు చేసేవారు, చేయాలనే ఆకాంక్ష ఉన్నవారితో పాటుగా అదే భావ సారూప్యత కలిగిన సంస్థలు చాలా ఉన్నాయి. వీరందరిలో మనం అనే భావన కలిగించడమే సంఘ ఆలోచన. ఆ దిశగా ప్రణాళికలు తయారవుతున్నాయి. భారతదేశపు ఈ మహారథాన్ని ముందుకు తీసుకెళ్లడానికి తరతమ భేదాల్లేకుండా ఎవరైనా సరే కలిసికట్టుగా నడుం బిగించవచ్చు. అభిప్రాయభేదం లేదా ఆలోచనల్లో భేదం ఉత్పన్నమయ్యే ప్రసక్తి లేదు. అవన్నీ కూడా సమాజంలో మనం అనే భావన చేసే అద్భుతాన్ని చూడటం కోసమని ఏకమైపోతాయి. సంఘ శతాబ్ది సందర్భాన్ని పురస్కరించుకొని అత్యంత కీలకమైన ఐదు అంశాలను ఎంపిక చేయడం జరిగింది. అవేమిటంటే..

1. వ్యక్తిగత, కుటుంబ, సామాజిక వ్యవహారాలు సామరస్యపూర్వకంగా జరగాలి. ఏ విధమైన భేదభావానికి చోటు ఉండరాదు. అంటరానితనం అనే భావనను మొగ్గలోనే తుంచి వెయ్యాలి. మన కుటుంబంలో సంస్కారం మరింతగా పెరగాలి.
2. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ పట్ల శ్రద్ధ పెట్టాలి. ఇల్లు, పనిచేసే చోటు, పంట పొలాల్లో అవసరమైనంత మేరకు మాత్రమే నీటిని వినియోగించాలి. పుట్టినరోజును ఒక మొక్కను నాటడం ద్వారా కూడా జరుపుకోవచ్చు. నిషేధిత ప్లాస్టిక్‌ను వినియోగించవద్దు. చెత్తను, వ్యర్థ పదార్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా సరైన పద్ధతిలో ఒకచోట వేయాలి.
3. దైనందిన జీవితంలో పౌరులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడానికి తోడు ఎన్నిక లప్పుడు సరైన అభ్యర్థిని ఎంచుకోవడంలో ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవడం వరకు అనేక విషయాలు వస్తాయి. ఈ విషయా లన్నింటిని స్వంతంగా ఆలోచించాలి.
4. స్వదేశీ భావన ఆచరించడానికి తోడు స్వాభిమానంతో జీవనం సాగించాలి. స్వదేశీ భావనను మనదిగా చేసుకోవడం వలన ఉపాధి, ఉద్యోగావకాశాలు కలుగుతాయి. ప్రతి ఒక్కరూ కనీసం ఒక్కటైనా ఖద్దరు వస్త్రాన్ని ధరించిన పక్షంలో చాలా మందికి పని దొరుకుతుంది. భజన, భోజనం, భవనం, భాష, భూషణం.. ఇలా ఎన్ని విషయాల్లో మనం స్వదేశీ వస్తువులను వినియోగించగలం అనే దానిపై ఆలోచించి, ఆచరణలో పెట్టాలి.
5. మన దేశం, పర్వతాలు, నదులు, రుషులు, మునులు, సాధు సంతులు, శాస్త్రవేత్తలు, కళాకారులు, వీర పరాక్రమ పురుషులు, వీరనారీమణులు, అన్ని దేశ భాషల పట్ల స్వాభిమానాన్ని తప్పనిసరిగా కలిగి ఉండాలి. మనం ఈ స్వాభిమానాన్ని రానున్న తరాలకు సైతం ఓ వారసత్వంగా అందించాలి. మనం అనే భావన ఎంత ఎక్కువ మందికి చేరితే అంతే శరవేగంతో భారత్ ప్రగతి పథంలో ముందంజలో నిలుస్తుంది. డాక్టర్ హెడ్గేవార్ నాగపూర్‌లో జరిగిన ఓ సంఘటనను ఆధారంగా చేసుకొని ఎంతో దూరం ఆలోచించారు. వారి లోతైన ఆలోచన, దూరదృష్టి నుంచే దేశానికి ఒంటరితనం అనే దోషాన్ని తొలగించి, మనం అనే భావనను వృద్ధి చేసే సంఘ శాఖ లభించింది. ఇది ఒక వ్యక్తిలో, సమాజంలో సమూలమైన పరివర్తన తీసుకొనివచ్చే ఆలోచన కాదంటారా?




**మధుభాయి కులకర్ణి**

వరిష్ఠ ప్రచారక్, ఆర్.ఎస్.ఎస్.


– 'పాంచజన్య' నుంచి

*With best compliments from*

# Sree Madhava Handlooms

**Mfrs of : Gadwal Handloom Zari Sarees**



**GOPAL RAO AKBOTE**
**Mob: 9440703366**

**SURESH AKBOTE**
**Mob: 9440395966**

**NAVEEN AKBOTE**
**Mob: 9866074440**

**SHIVA AKBOTE**
**Mob: 9701008666**


6-3-19, Ved Nagar, Gadwal - 509125
Jogulamba Gadwal Dist, Telangana

Branch at: Flat 102, Indra Estates Opp. Union Bank,
Currency Chest, Narayanaguda, Hyderabad-500029

Email: sreemadhavahandlooms@gmail.com

For trade enquiries Contact : 9701008666


రాయప్రోలు


దేవులపల్లి


దాశరథి


సినారె

# సాహిత్యంలో సంవత్సరాది సౌందర్యాలు

షడ్రుతువులలో వసంతం నవరస భరితమై, నవరాగ రంజితమై సర్వులకు ఆనందామృతం పంచేటట్టిది. తెలుగువారి ఆశలకు, ఆశయాలకు ప్రతీకగా ప్రత్యక్షమయ్యేది సంవత్సరాది పండుగే. తెలుగుదనం ముమ్మూర్తుల, మూడు పూవులు ఆరు కాయలుగా వెలుగొందే, ప్రాకృతిక రామణీయకంలో నర్తించే వసంతలక్ష్మి బాహ్య స్వరూపమే సంవత్సరాది సౌందర్యం. ఆ కాంత పండుటాకు వస్త్రాలను తీసివేసి సరికొత్త చిగురాకులను ధరించి, ముసిముసి నవ్వులు వొలకబోస్తుంటే, గున్న మావిచిగుళ్లు మేసి కోయిలలు మత్తిలి పాడుతుంటే, పూలతో, నెత్తావి నిగనిగలతో ప్రతిచోటా పులకించిపోతుంటే, పూతేనియలు గ్రోలి రెక్కలార్చుకొంటు ఎగిరే సీతాకోక చిలుకల, భ్రమరాల ఝుంకార నినాదాలు నినదిస్తుంటే, అందుకు వేసంగి వరిపొలాలు తలలూపుతూ తాళాలేస్తుంటే, తెలుగింటి తలుపులు తట్టి, వలపులు రేపే వసంత లక్ష్మి వయో లావణ్యలాస్యమే సంవత్సరాది పండుగ సౌందర్యం. షడ్రుచులు మేళవించిన వేపపచ్చళ్లు, మధురిమలతో, అభ్యంగన స్నానపానాదులతో, నూతన వత్సర పంచాంగ శ్రవణాదులతో, సర్వేసర్వత్ర గత జీవితంలోని దుర్గతులకు తిలోదకాలిచ్చి, నవనవోన్మేష జీవితాలకూ ప్రాతిపదికలు వేసుకునే తెలుగయ్యలకు, అమ్మలకూ ప్రియనెచ్చెలి సంవత్సరాది.

ఇంతటి మనోహర పర్వదినాన్ని గూర్చి నాటి నుంచి నేటివరకు ఎందరో కవితిలకులు తమ కవితల్లో స్తుతిస్తూ, సంవత్సరాది సౌందర్యాలను తాము దర్శించి, ప్రదర్శించి యావదాంధ్రులను రసపరవశు లజేశారు. ఆ అమలిన తారకా సముదయంబుల నెన్నని లెక్కించుట? దిఙ్మాత్రంగా అటు జానపద సాహిత్యంలోనూ, ఇటు జ్ఞానపద వాఙ్మయంలోనూ నీరాజనాలీయబడిన సంవత్సరాది సాహితీ సౌందర్య విశేషాలను కొన్నింటిని తిలకించి, పులకిద్దాం.

ప్రకృతీ పురుషుల కలయికను ఆకాంక్షిస్తూ, నిరభ్యంతరంగా, సర్వజనులలో సమతాపూర్వకా శ్లేషాన్ని ఆశంసిస్తూ యడవల్లివారు తమ శతపత్ర కావ్యంలో నవ వసంత శోభను నిండార వర్ణించారు.

***"క్రొన్నన దంతకాంతులను కొంచెపు నవ్వుల రువ్వుచున్నదీ/నన్నని జాజి కుంజము; ప్రశాంతము నిచ్చటు, గంధవాయువుల్***

***చెన్నుగ సంస్పృశించెడిని శీతకరమ్ముల, కోకినాంగనల్/సన్నగ నాలపించు, మనసారగని య్యెదనేక మోదమే..."***

భాష కన్నా, భావానికి పెద్దపీట వేస్తూ, సామాన్యుని ఎదలోతులు తాకే రీతి నీతులతో ఉగాది కర్తవ్యాన్ని ప్రబోధిస్తున్నారు అభ్యుదయ ప్రజాకవి సి.నా.రె. పరికించండి.

***"మ్రగ్గిన గతానికి నాడె అగ్గివెట్టి,***
***గతుకుబడిన మతాలకు చితిరగిల్చి***
***సామ్య జీవన సాధనాశయము దీర్ప,***
***కట్టుకొండి ఉగాదిని కంకణంబు"***

భావ కవితా పయోనిధి, ఆత్మాశ్రయ సాహితీ సార్వభౌములు, దేవులపల్లి కృష్ణశాస్త్రి నిరాశావాదం లోనే తన ఉగాది తలపులు తెలుపుతూ, పరోక్షంగా నైనా అది అభ్యున్నతికి ప్రతీక అంటున్నారు.

"నాకుగాదులు లేవు, నాకుషస్సులు లేవు. నేను హేమంత కృష్ణానంత శార్వరిని, నాకు కాలమ్మొక్కటే కారురూపునా బ్రతుకువోలె. నా శోకమ్మువలెనే, నా వలెనే'.

బాల వాఙ్మయంలోనూ ఉగాది దైనందిన కార్యక్రమాన్ని గూర్చి అచ్చతెనుగు కూర్పులో అచ్చివచ్చిన తీరులో చెప్పారు.

***"ఉగాది పండుగ వచ్చిందీ,***
***ఊరికి అందం తెచ్చిందీ***
***ఉత్సవాలలో దేవుళ్లకు,***
***ఊరేగింపులు సాగాయి.***
***గుడిలో దేవుని పూజించి,***
***గురువుల పెద్దల రావించి,***
***పంచాంగాలను చదివించి,***
***మంచీ చెడ్డలు విన్నాము***
***అక్కలు, బావలు ఆసలతో,***
***చక్కా వచ్చారు పండక్కి***
***అమ్మ వేకువనే లేచింది,***
***అందరి తలలూ కడిగింది***
***సరిపడ నగలు ఇచ్చింది,***
***క్రొత్త బట్టలను పెట్టింది***
***కులదేవతలను కొలిచింది,***
***కూర్మిమీరగా నిలిచింది***
***ఊటలు నోట్లో వూరగ,***
***ఉగాది పచ్చడి పెట్టింది"***

మరో అభ్యుదయ కవి ఉగాది ఊసులు చిత్తగించండి;



*"ఎప్పుడెప్పుడా*
*పండుగ, ఉగాది*
*పండగ, ఇచ్చినోళ్ల పుణ్యం*
*ఇయ్యనోళ్ల పాపం*
*కోయిల కో అని పిలిచింది,*
*కొమ్మల చిగురులు మొలచినవి*
*కలకల పూవులు విరిసినవి,*
*కొమ్మల గాలులు విసిరినవి,*
*కిలకిల చిలుకలు పలికినవి,*
*ఫలములు రసములు చిలికినవి,*

*"పాత్యేగేయేచ మధురమ్"* అన్నట్లు వికసించిన ప్రకృతి పద్మాలను పండుగ సంబరంతో ఎంత మనోజ్ఞంగా, దిగువ గేయంలో చిత్రించారో కవిచంద్రులు, తిలకించండి.

*"జగానికంతకు జాగృతి నీయగ,*
*ఉగాది వచ్చెను ఉల్లాసముగను*
*మామిడి చిగురును మేసిన కోయిల,*
*మత్తిలి పాడెను మధురగీతులను*
*నవపల్లవ సుమతరువల్లరి,*
*నవనవమై వికసించెను నిండుగ*
*తూరుపు దిక్కున తోచిన సూర్యుడు,*
*వేడినియిచ్చెను వేడుకలలరగ*
*చైత్రలక్ష్మి సర్వాంగములందున,*
*చేతసత్వములు పొంగి పొరలెను*
*మంచిగతమున కొంచెమేనను,*
*నీరసాలకు నమమలొసగి*
*నవ్య జీవన గతుల పాత్రల*
*నవరసాలను నింపుకొందాం*
*ఆటపాటల నోలలాడుచు,*
*చైత్రలక్ష్మికి ప్రణుతులిద్దాం."*



రాయప్రోలువారి మరో రమణీయ సుందర గీతి ఇది.

*"పాడవే నీ పాట పాడవే చెల్లెలా!*
*వేడితో వుడికేటి విశ్వంబు చల్లపడ*
*వీడరానీబాట వీడరా తమ్ముడా!*
*హింసతో సకలంబు ధ్వంసమగు నీ పాట*

ఆధునిక కవితా మహారథి దాశరథి ఉగాది శపథం ఇది.

*'ఈ ఉగాదికి క్రొత్త శపథం చేయవలెరా,*
*పోయెనా స్వాతంత్ర్య సంపద ముందెన్నడు రాదురా."*

మరో యువకవి గుండెలు పిండే ఉగాది పచ్చడిలాంటి చేదునిజాన్ని,

*"తిండి గింజల్లేవు పాప*
*పిండివంటలెక్కడివి తల్లి?"*

అని ఆక్రోశిస్తూ ఉన్నారు.

మామూలు కవుల నుంచి మహాకవుల వరకు ఎందరెందరో సంవత్సరాది సౌందర్యాలను విభిన్న రీతులలో విశ్లేషించి చూపారు. కలిమిలేముల కావడి కుండల జీవితంతో పోరాటం సాగిస్తున్న సగటు మనిషిని సంపద్భరితం చేసి ఆత్మానుశీలనం కలిగించి, భవిష్యద్బంగరు జీవితానికి పట్టుకొమ్మయై ఆనందా మోదాలను గూర్చే తెలుగువారి జాతీయ పర్వదినం సంవత్సరాది.

తెలుగుల సమగ్ర భవితవ్యానికి సంవత్సరారంభంలోనే నాందీ గీతం పలికే ఈ తెలుగింటి ఆడబడుచు నర్చించి, సక్రమ ప్రగతి పథ విధాతల మవటమే నేటి మన వక్తవ్యకర్తవ్యాలు కావాలి.


*"నవ్య వాసంతశోభల వత్సరమ్ము*
*దివ్య మధురోహ లహరుల నిచ్చుగాక."*

– 'సుచంద్ర', జాగృతి, 07.04.1978

# ఉగాది :

మనము సంవత్సరాది పండుగను ఉగాది యని కూడ బిల్చుచుందుము. ఈ ఉగాది శబ్దము సంస్కృతయుగాది శబ్దమునకు వికృతరూపంగా గానవచ్చుచున్నది. భవిష్యపురాణోత్తర భాగమున కృతయుగము వైశాఖ తృతీయ నాడును, త్రేతాయుగము కార్తిక నవమినాడును, ద్వాపర యుగము శ్రావణ త్రయోదశినాడును, కలియుగము మాఘపౌర్ణమినాడును మొదలిడెనని చెప్పబడి యున్నదట! దీనినిబట్టి కలియుగ వాసులమగు మనకు మాఘ పౌర్ణమి యుగాది కావలయును. కాని ఆచారము దానికి విరుద్ధముగానున్నది. మనము ప్రతి సంవత్సరమును చైత్రశుద్ధ ప్రతిపత్తునాడీ పండుగను జరుపుకొనుచున్నాము. దీనికి గొన్ని పూర్వగ్రంథములలో ఆధారము కనబడుచున్నది.

హేమాద్రి పండితుడు "చైత్రేమాసి భద్బ్రహ్మా ససర్జ ప్రదమే హని" అని వ్రాసియుండెను. అనగా బ్రహ్మదేవుడు ప్రథమ దినమున జగత్తు సృష్టించెనని యర్థము. ఇంక చైత్రమాసమున ప్రథమ దినమేది యను విషయమున గూడ సందేహము కలుగవచ్చును ఇతరుల కెట్లున్నను, దాక్షిణాత్యులకు పాడ్యమియే ప్రారంభమని ధర్మసింధుకారుడు చెప్పుతున్నాడు – "అథ శుక్ల ప్రతిపదాది హరిత ఏవమాసః ప్రాయేణ దాక్షిణాత్యై కాక్షియతే" అని యాతని వాక్యము. ఇందలి 'ప్రాయేణ' అను శబ్దముచే దీనికి విరుద్ధమనే ఆచారము కూడ నుండె యను సందేహము కలుగుచున్నది. కాని ఆంధ్ర కర్ణాటకాదులు చైత్రశుద్ధ ప్రతిపత్తునాడే ఈ పండుగను గావించుచున్నారు.



దివాకర్ల వేంకటావధాని

# నవయుగాది

భాస్కరాచార్యుడు సిద్ధాంత శిరోమణి లంకానగరమున 'భాను డానా దుదయించుటే జైత్రమాసారంభ దినమే...'ఉగాదికముల ఆరంభమనియు నుడివియుండెను. యజుర్వేదం గూడ వసంతముతో సంవత్సరారంభమనియు, మధు మాధవము అనునది క్రమముగా రుతు మాసముల కాలములనియు చెప్పినదట. రుతుమాసములనే మనము వసంత చైత్రములని వ్యవహరించుచున్నాము. దాక్షిణాత్యులకే కాక ఈ చైత్ర శుద్ధ ప్రతిపత్తు పార్సీలకు గూడ సంవత్సరముగా ఉండేవని ఔరంగజేబు తన కుమారునకు వ్రాసిన లేఖను బట్టి తెలియుచున్నది. ఆతడా ఉత్తరములో సంవత్సరాదిని గూర్చి ఈ దినమగ్నిని బూజించు పారశీకుని పండుగ. ఇది విక్రమాదిత్యుడను రాజు రాజ్యాభిషిక్తుడైన దినము. హిందూ దేశమున ఇది సంవత్సరాది పండుగగా లిఖింపబడుచున్న'దని రాశాడు. చాల పురాతన కాలమున ఆర్యులును, పారశీకులును గలసి ఉన్నప్పుడు ఈ పండుగ చేసుకొనేవారని,ఒకప్పుడు హిందూ దేశమందంతట నీ పండుగ చైత్ర మాస ప్రథమ దినమునాడే పాటించేవారని దీనినిబట్టి తెలుస్తున్నది.

పార్సీ వారి ఇప్పటికిని సంవత్సరాది పండుగను నిర్వహిస్తారు. దానిని వారు 'నౌరోజ్' (కొత్త దినం) అని పిలుస్తారట. ఇది సాధారణంగా మార్చి నెలలో మనకు ఉగాది అప్పుడే వస్తుందట. హిందూ దేశంలో మాత్రం మాసభేదమునుబట్టి ఈ పండుగను రెండు భిన్న కాలములలోనూ పాటిస్తున్నారు. చాంద్రమానమును అనుసరించే దాక్షిణాత్యులు కొందరు దానిని చైత్రమాస ప్రథమ దినమున జరుపుకొనుచుండగా, ఔత్తరాహులు సౌరమానమును అనుసరించి మేష సంక్రాంతి నాడు (అనగా సూర్యుడు మేషరాశిని జొచ్చునప్పుడు) చేసికొనుచున్నారు.

సంవత్సరాదినాడు ఆచరించవలసిన కార్యకలాపాల గురించి, ధర్మసింధుకారుడు ఇలా చెబుతున్నాడు. 'నూతన సంవత్సర కీర్తనాద్వారంభం, ప్రతి గృహ ధ్వజారోహణం, నింబ పత్రాశనం, సంవత్సరాది శ్రవణం, నవరాత్రారంభః". ఇందులో ధ్వజారోహణం తప్ప మిగిలినవన్నీ మనం ఆచరిస్తున్నవే. సంవత్సరాదినాడు ఇప్పటికిని గ్రామములలోనో దేవాలయంలోనో బ్రాహ్మణులు కొత్త పంచాంగం తెచ్చి నూతన సంవత్సర రాజాదుల గురించి,తత్ఫలితాల గురించి చదువుతుంటారు. గ్రామస్తులు వచ్చి దానిని వింటారు.దీనినే మనం పంచాంగ శ్రవణం అంటాం. ధర్మసింధుకారుడు చెప్పిన వత్సరాది శ్రవణమిదే కాబోలు. ఈ సమయముననే ప్రజలు తమ జన్మ నక్షత్రమునో, నామ నక్షత్రమునో చెప్పి కందాయ ఫలములను (సున్నలను)ఎరిగి తాత్కాలికంగా సంతోషమునో విషాదమునో పొందుచుందురు.

సర్వోచితములైన నవవస్త్ర ధారణలతో పాటు ఈ సంవత్సరాదినాఁడు ప్రజలు కొత్త చింతపండు, కొత్త బెల్లం, వేపపూవు, చెరకు ముక్కలు మున్నగు వానితో చేసిన ద్రవరూపమైన పచ్చడిని ప్రసాదంగా స్వీకరిస్తారు. ఆంధ్ర, కర్ణాటులేకాక మహారాష్ట్రులు కూడా నీ ఉగాది పచ్చడి చేసికొని సేవిస్తారట. పరిశీలించి చూడగా ఈ పచ్చడి షడ్రసముల కదంబముగా గోచరించును. ఇది నూతన సంవత్సరంలో కలిగే ఫలాదులకు ఉపక్రమణము. ధర్మసింధుకారుడు నింబపత్రా శనమని వేప ఆకులు తినడాన్ని సూచించాడు.ఆ ఆకుల బదులుగా మనము పూవులను వాడుతాము. ఎవ్వరైనను గొందరు వేప చిగుళ్లను కూడా ఆ పచ్చడిలో వేసికొందురేమో! నిజమైన చేదు రుచి చూడవలెనన్న వేప పూవుకంటె వేప ఆకులనే భక్షించాలి.

చైత్రశుద్ధ ప్రతిపత్తినాడు శ్రీరామ నవరాత్రా రంభము జరుగును. కొందరు ఈ దినమున మత్స్యజయంతి జరుపుదురట! మన ప్రబంధములలో సౌధముల వర్ణన సందర్భంలో ధ్వజములను గుంభములను గూడ వర్ణించారు. ఆ కాలంలో గృహాలంకరణ సామగ్రిలో ధ్వజకుంభాదులు కూడ ఉన్నాయి కాబోలు. ఈ రెండిటిని గూడా మనమిప్పుడు విసర్జించినాము. దేవాలయాలలో మాత్రం కనిపిస్తున్నాయి. జాతీయ భావాలు పెంపొందిన తర్వాత స్వతంత్ర దినములలో కొందరు తమ ఇండ్లపై జాతీయ పతాకారోహణము చేస్తున్నారు.

భారతదేశమునకు స్వాతంత్ర్యము లభించి ఆరేండ్లయినది. దేశ సౌభాగ్యమునకై నాయకులు అనేక ప్రణాళికలను తయారు చేయుచున్నారు. కాని అభ్యుదయము మాత్రం పెండ్లి నడకలనే సాగించు చున్నది. విజయ సంవత్సరం యావద్భారత దేశమునకును, ముఖ్యంగా ఆంధ్రులకు కొంత ఉత్సాహాన్ని జేకూర్చినది.


***సత్యము వెల్లడించుటకు జంకక ధర్మము కై మహాజన/స్తుత్యములైన కార్యముల తోరపుసిద్ధికి బట్టుకొమ్మయై***

***యత్యకలంక భారత పురాధిగ తోన్నతి వెల్లడించుచున్/నిత్యశుభంబు కూర్చి రవణిల్లుత జాగృతి సార్థకాఖ్యయై***

– జాగృతి, 04.04.1954










## విశ్వ కల్యాణానికి హిందూ సంఘటన


వర్తమాన శతాబ్దం–స్వామి దయానంద సరస్వతి, బాలగంగాధర తిలక్, అనీబిసెంట్, శ్రీరామ కృష్ణ పరమహంస,స్వామి వివేకానంద, రవీంద్ర నాథఠాకూర్, మహాత్మాగాంధీ వంటి మహనీయుల, ఆదర్శపురుషుల అవతరణ, కృషి ద్వారా ఒక మహ త్తరమైన ఆధునిక హైందవ ధర్మ పునరుద్ధరణను దర్శించింది. దీనితో పాటు హిందూ ధర్మం ఇస్లాం, క్రైస్తవ మతాల తీవ్రతర తాకిడిని కూడా ఎదుర్కొంటూ వస్తోంది. ఇందులో ఇస్లాం ఈ దేశాన్ని విభజించడం ద్వారా బలిగొనటంలో సఫలీకృతమయింది. క్రైస్త వోత్తేజితులైన విప్లవకారులు నాగభూమి, మిజోకొండ జిల్లాలలో మరింతగా దేశాన్ని అనైక్యత పాలు చేయ టానికి యత్నిస్తున్నారు. విఘటనకు గురి చేస్తున్నారు. స్వాతంత్ర్యానంతరం భారత్‌లో తెల్లవారి విఘట నాత్మక దాడి ధోరణి తీవ్రతరమే అయింది. ఈ యత్నం బొంబాయిలో జరిగిన 'యూకరిస్టిక్' సమ్మేళ నాలతో ఒక దృశ్యమానమైన ఉరవడిని అందుకొంది. విదేశీ మతాచార్యులు హరిజన, గిరిజనులను 'పాల పొడి' క్రైస్తవులుగా మతాంతరులను చేయటంలో నిమగ్నమై ఉన్నారు. చాలా ఆత్రుత పడుతున్నారు. 'లౌకికవాదం'(సెక్యులరిజం)గా బహుళ ప్రచారం పొందుతున్న మన ప్రభుత్వ విధానం 'హైందవ వ్యతి రేకం'గా స్ఫురింపబూనింది. భారతీయ జీవన ఆలోచనలు దేశంలో హిందూధర్మమే ఒక శతాబ్దం గడిచేసరికి అదృశ్యమౌతుందని– ఒక పెద్ద దేశ నాయ కుడు శ్రీ ప్రకాశ వంటి వ్యక్తి దీపావళి (1948) 'ఆర్గనైజరు'సంచికలో రాసిన వ్యాసంలో పేర్కొన్నారు.

పరిస్థితి భయానకమనీ సంతృప్తికీ, ఉపేక్షకూ ఎలాంటి అవకాశం లేదనీ స్పష్టం. అయితే అంత మాత్రాన భయం చెందవలసిన అవసరం గూడా లేదు. రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్, విశ్వహిందూ పరిషత్‌ల ఆవిర్భావం ఈ పరిస్థితులలో ఒక శుభ సూచకంగా తోస్తోంది. హైందవ ధర్మానికి ఎదురైన ఈ సవాల్‌ను ఎదుర్కొని, వాటి పరిరక్షణకు ఎట్టి శ్రమకూ, త్యాగాలకైనా ఓర్చేందుకు ఈ రెండూ ధైర్యంగా బాధ్యతలు స్వీకరించాయి. మధ్యప్రదేశ్‌లో అక్కడి ప్రభుత్వ ఒత్తిళ్లతోనో, ప్రలోభాలతోనో ఆక్రమంగా మతాంతరీకరణలు చేయటాన్ని నిషేధిస్తూ ఒక ముసాయిదా 'చట్టం' జరిగింది. ఇది ఒక సార్థకమైన విజయం. భవిష్యత్తు ఆశావహం. గాంధీ శతజయంతి వత్సరమైన ఈ యేడు (1969) హైందవలెల్లరకూ ఒకే సమాన అనుష్ఠాన ప్రక్రియా 'స్మృతి'ని రూపొందించ సంకల్పించి, అందుకోసం సమ్మేళనాలనూ, సమావేశాలనూ ఏర్పరుస్తూ విశ్వహిందూ పరిషత్ హైందవ భవితవ్య మహావైభవ సందర్శన కృషికి, మహాయత్నానికి అంకితం కావటం మన విధి. హిందూ సంఘటన ద్వారానే దేశంలో జాతీయైక్యత, సంఘటన సాధ్యం. ఒత్తిడులవల్లగాని, బలవంతాలవలనగాని, మోసం తోగాని, ప్రలోభాల కారణంగాగాని అన్య మతాలలోకి మార్పిడి చేసిన ఆది హిందువులందరూ తిరిగి హిందూ ధర్మ పథంలోకి తీసుకురావడం తక్షణావసరం.

అనీబీసెంటు మాటలలో....'హైందవం వినా భారతదేశానికి భవిష్యత్తు లేదు. భారతీయ తత్త్వ మూలాలు హైందవ ధర్మంలో పాదుకొని ఉన్నాయి. ఆ ధర్మం నుంచి భారతీయ జీవన విధానాన్ని పెకలించడం అంటే..ఒక చెట్టును స్వస్థానం నుంచి పెకలించడమే. అదే జరిగితే ఈ భారతీయ జీవన వటవృక్షం వసివాడి పోవటం తప్పనిసరి. భారత దేశంలో భద్రంగా మన్నుతున్న ఇంకా అనేక మతా లున్నాయి. అయితే ఏ ఇతర మత ధర్మం గూడా భారతీయ స్వాస్థ్యానికీ, భారతీయతకు అగత్య మయినది కాదు. ప్రతి ఒక ఇతర మతధర్మము, వ్యక్తీ నశించుగాక–కాని హిందూ దేశం ఇంకా నిలిచే ఉంటుంది. కాని హైందవం అదృశ్యమైతే 'హిందూ దేశం' ఏమిటి? దాని చరిత్ర, సారస్వతం, కళా వైభవం, దాని దివ్యస్మృతి చిహ్నాలు అన్నీ 'హైందవ' వెన్నెముకగా రూపొందినవే! హైందవ ఛాయలు కలిగి ఉన్నవే! ప్రపంచంలోని అన్ని ఇతర దేశాలూ పుట్ట టానికి ముందే హిందూ దేశం పుట్టి ఉంది. అవన్నీ అంతరించినా హిందూ దేశం నిలిచే ఉంటుంది. కాని హైందవం అంతరిస్తే?... అది హిందూ దేశ శిశువుకు ఊయెలే!? దాని అంతంలో – హిందూదేశ సమాధి!(పాపం శమించుగాక) అప్పుడు హిందూ దేశం ఎంతోకాలం "జాతి"గా నిలవదు! నిలవలేదు."

**– కమలాదేవి, జాగృతి, 17.2.1969**




## నరమేధ నివార కారకుడు శునశ్శేవుడు

శునశ్శేవుడు ఋచీకుడు అనే బ్రాహ్మణుడి ముగ్గురి కుమారుల్లో మధ్యవాడు. వేదవేదాంగాలు అభ్యసించాడు. మంత్రద్రష్ట. ఆయనకు బ్రహ్మర్షి విశ్వామిత్రుడు పెట్టిన మరో పేరు 'దేవరాతుడు'. ఆయన ఉన్నతికి విశ్వామిత్రుడి ఔన్నత్యం కారణమని పురాణ కథనం. అంబరీషుడు తలపెట్టిన యజ్ఞం తనకు ముప్పు తెస్తుందన్న భావనతో ఇంద్రుడు, యజ్ఞ పశువును మాయం చేశాడు. అయితే యాగపశు వుకు ప్రత్యామ్నాయంగా ఉత్తముడు, వేదవేదాంగాలు అభ్యసించి, సర్వాంగాలు సలక్షణంగా గల వ్యక్తిని 'అర్పణ'చేసినా యజ్ఞఫలం దక్కుతుందని విప్రో త్తములు సూచించారు. అంబరీషుడు తన కార్య నెర వేర్చుకునేందుకు, దారిద్ర్యంతో బాధ పడుతున్న ఋచీ కుడిని కలిసి లక్ష గోవులను ఇచ్చి ప్రతిగా శునశ్శే వుడిని దక్కించుకున్నాడు. రాజుతో వెళుతున్న ఆ యువకుడికి విశ్వామిత్ర మహర్షి కనిపించగా, తన దీనస్థితిని వివరించాడు. 'నిన్ను యూపస్తంభానికి బంధించిన సమయంలో నేను ఉపదేశించే మంత్రా లను ఉచ్చరిస్తే ప్రాణహాని ఉండదు' అంటూ మహర్షి తపశ్శక్తి ధారపోసి మంత్రోపదేశం చేశాడు. శునశ్శేవుడు దానిని అక్షరాల పాటించాడు. ఇంద్రాది

# తత్త్వ ప్రచార సమర్థులు శంకరులు

60




ఆదిశంకరులు హేతుబద్ధ వాదనలో తత్త్వ ప్రచారంలో సమర్థులు అనేందుకు అనేక ఉదంతాలు ఉన్నాయి. ఒకసారి ఆయన శిష్యు లకు పాఠం చెబుతూ ఉండగా వచ్చిన వృద్ధ బ్రాహ్మణుడు, శంకరుడు వేదాంత సూత్రాలకు చేసే వ్యాఖ్యానాన్ని పదేపదే ప్రశ్నిస్తూ, ఖండిస్తూ వాదించసాగాడు. శంకరుడూ తన భాష్యాన్ని సమర్థించుకొంటూ వృద్ధుడితో వాదించాడు. ఇరువురి మధ్య వాదన హోరాహోరీగా వారం రోజులు సాగింది. చివరికి ఆ వృద్ధుడు శంకరుని వాదనను ఒప్పుకొని సంతోషంతో వెళ్లిపోయాడు. అప్పటికి శంకరుడు భగవద్గీత, బ్రహ్మ సూత్రాలు (వేదాంత సూత్రాలకు), ఈశ, కేన, ప్రశ్న, ముండక, మాండుక్య, తైత్తిరీయ, ఐతరేయ, ఛాందగ్యో, బృహదారణ్యక ఉపనిషత్తులకు భాష్యాలు రాశారు. పై చెప్పిన భాష్యాలకు అన్నింటికి కలిపి 'ప్రస్థాన త్రయం' అని పేరు. ఉపనిషత్తులు అత్యున్నత సత్యాన్ని గురించి తెలుపుతాయి. వేదాంత సూత్రాలు దాన్ని గురించి తర్కించి అర్థం చేసుకునేందుకు సహాయ పడతాయి. భగవద్గీత ఆ సత్యాన్ని జీవితంలో ఆచరణలో పెట్టే మార్గాన్ని చెపుతుంది. అంటే అద్వైతానికి ఇవి మూడు ముఖ్యమైన మజిలీలు లేక మెట్లు అని చెప్పవచ్చు. అతి క్లిష్టమైన విషయాలను సులభమైన భాషలో చెప్పడం శంకరుని ప్రత్యేకత. ఆయన రచనలు శైలినేకాక శాస్త్రీయ పద్ధతికి, చక్కని వివరణకు పేరు పడ్డవి. చెప్పవలసినది స్పష్టంగా రూపుకట్టించడం, వివరించడం ఆయన రచనల్లోని ముఖ్య లక్షణాలు. శంకరాచార్యుని రచనలను భాష్యాలు, ప్రకరణాలు, స్తోత్రాలు అని మూడురకాలుగా విభజించవచ్చును. ఒక గ్రంథంలోని అర్థాన్ని సొంత మాటలతో వర్ణిస్తూ, ఆ గ్రంథంతో తన సిద్ధాంతానికి ఆనుకూలంగా ఉండే విషయాలను ఎత్తిచూపుతూ వ్రాసే గ్రంథాన్ని 'భాష్యం' అంటారు. ఉదాహరణకు బాదరాయణ మహర్షి తన 'బ్రహ్మసూత్రాలు'లో శంకరులు అద్వైత సిద్ధాంతాన్ని బలపరచే విషయాలను, రామానుజులు విశిష్టాద్వైతాన్ని సమర్థించే విషయాలను ఎత్తి చూపుతూ రాశారు. రచయిత తాను స్వయంగా ఆలోచించి ఏర్పరచుకున్న అభిప్రాయాలను పూర్వ రుషుల రచనలలో గమనించి, తన ఆలోచన సరైనదేనని నిర్ధారించుకుని వాటిని ఇతరులకు బోధించటానికి భాష్యాలను రచిస్తాడు. వారే ఉత్తమ తత్త్వవేత్త. శంకరులు 19 భాష్యాలు రాశారు.

ఇక శాస్త్ర విషయాన్ని నిరూపించడానికి తాను స్వతంత్రంగా రాసిన దానిని 'ప్రకరణ గ్రంథం' అని అంటారు. భాష్యాలలో ప్రతిపాదించిన, స్థిరపరచిన వాదాన్ని సులభంగా మార్చి, ఎక్కువమందికి అర్థమయ్యేటట్లు రాసినవి ప్రకరణాలు. భాష్యాలు ఇతరుల గ్రంథాలపై రాసినవి కనుక వాటిలో రచయిత తన సిద్ధాంతాన్ని పూర్తి స్వేచ్ఛతో, ప్రతిభావంతంగా వివరంగా రాసే అవకాశం తక్కువ. వాటిలో శాస్త్రీయ పదజాలం, నిర్వచనాలు ఎక్కువ. ప్రకరణాలలో ఇంత క్లిష్టమైన విషయాలు ఉండవు. శంకరాచార్యులు 41 ప్రకరణ గ్రంథాలు రాశారు. వాటిలో ముఖ్యమైనవి ఉపదేశ సహస్రి, వివేక చూడామణి, రోక్షానుభూతి, ఆత్మబోధ, యోగతారావళి, శివానందలహరి, పంచీకరణము, లఘువాక్యవృత్తి, సర్వవేదాంత సిద్ధాంత సారసంగ్రహము, దేవపూజా విధానం.. అనేవి.

భాష్యములు, ప్రకరణాలు ముఖ్యంగా నిర్గుణ, బ్రహ్మను గురించి చెప్తాయి. నిర్గుణ బ్రహ్మ అంటే పేరు, రూపములేని స్వచ్ఛమైన చైతన్యం. అది మాటలకు అందదు. కాబట్టే బ్రహ్మము అంటే "అదికాదు, ఇది కాదు" (నేతి, నేతి) అనే వ్యతిరేక పద్ధతితో వివరిస్తారు.

స్వచ్ఛమైన బంగారం వంగిపోతూ కొంచం రాగి కలిపితేగాని నగలు చేయడానికి ఎలా పనికిరాదో, బ్రహ్మము కూడా స్వచ్ఛమైన స్థితిలో సామాన్యులకు అర్థంకాదు. అర్థంకానిది ఆసక్తికరంగా ఉండదు. కాబట్టే మనకు తెలియని విషయాన్ని 'ఇది బ్రహ్మ పదార్థం' అంటూ ఉంటాము. అయితే అర్థం కానంత మాత్రాన అది పనికిమాలినదని, అవసరం లేనిదని కాదు. మనం ఒప్పుకున్నా, మానినా మనమంతా ఆ బ్రహ్మ పదార్థంతోనే నిండి, దానివల్లనే సాగుతున్నాం.

– సత్యదేవప్రసాద్, జాగృతి, 12.5.1986

దేవతలు ప్రత్యక్షమై, ఆతనిని యజ్ఞానికి సమర్పించక పోయినా, అంబరీషుడికి యజ్ఞఫలం దక్కుతుందని అభయం ఇచ్చారు. శునశ్శేవుడికి దీర్ఘాయువు ప్రసాదించారు. అలా మరణం దాకా వెళ్లి దేవతల దయతో తన బతికి వచ్చినవాడు కనుక 'దేవరాతుడు' అయ్యాడు. ఇక, గోవులను తీసుకొని కుమారుడిని విక్రయించినందుకు, ఋచీకుడి దంపతులకు పునర్జన్మ పొందిన 'దేవరాతుడు'కి తల్లిదండ్రులుగా చెప్పుకొనే అర్హత లేదు. రాజు అంబరీషుడు ఆతనిని యజ్ఞపశువును చేయాలనుకున్నాడు కనుక అయనకూ తండ్రిగా పిలి పించుకునే అర్హతలేదు. మంత్రోపదేశంతో తమ అనుగ్రహ పాత్రుడిని చేసిన విశ్వామిత్రుడికే పాలక జనక యోగ్యత ఉందని దేవతలు తేల్చి చెప్పారు. దాంతో శునశ్శేవుడిని విశ్వామిత్రుడు 'దేవరాతుడు' అనే పేరుతో దత్తత తీసుకున్నాడు. 'ఈ యువకుడిని దత్తత తీసుకోవడం ద్వారా లోకంలో నరమేధాన్ని మాని పించాను. అందుకు కారణమైన ఈతడు గొప్ప తపశ్శాలి, మంత్రద్రష్ట అవుతాడు. కనుక ఈతనిని జ్యేష్ఠ సోదరుడిగా గౌరవించాలి' అని కుమారులకు సూచించాడు. అయితే గోధనానికి అమ్ముడు పోయిన వ్యక్తిని సోదరుడిగా పరిగణించ లేమని కొందరు కుమారులు బదులివ్వడంతో 'పండి తులమనే అహంకారంతో వ్యవహరిస్తున్న మీరు నాగరికత, విజ్ఞానం నశించి, దక్షిణాపథంలో ఆట వికులతో కలసిపోతారు' అని విశ్వామిత్రుడు శపించాడని, పశ్చాత్తాప పడిన తనయులను తిరిగి అనుగ్రహించాడని పురాణాలు చెబుతున్నాయి. బ్రహ్మర్షి వాక్కు ఫలితంగా శునశ్శేవుడు రాణించాడు. ఇంద్రుడు, ప్రజాపతి,అగ్ని,సవిత, వరుణుడు, విశ్వేదేవతలు, అశ్వినీదేవతలు, ఉషస్సు గురించి చేసిన ప్రార్థనలు మంత్రాలుగా వేదాల్లో కనిపిస్తాయి.

– రామచంద్ర రామానుజ

## వివేకానంద సూక్తిశతి

**The truths of the panishads are before you. Take them up, live up to them, and the salvation of India will be at hand.**



ఉపనిషత్తులన్ని ఉర్విసత్యములవ్వి
స్వీకరింప విశ్వశ్రేయమగును
వచరింపనవ్వి అందించు ముక్తిని
వినుడి స్వామి సద్వివేక వాణి!!



బండిరాజుల శంకర్
ఆలేరు,
9948050608

# తూర్పు పడమర



19

రెండు రోజుల పాటు అకాడమీని పూర్తిగా పరిశీలించాను. అందులో సుమారు 200 మంది దాకా శిక్షణ పొందుతున్నారు. ఇక్కడ కన్నా తను బాగా తర్ఫీదు ఇవ్వగలిగితే చాలా మంది అందులో చేరే అవకాశం ఉంది. సివిల్ సర్వీసెస్‌కు తోడు ఇంజనీరింగ్ సర్వీసెస్ కూడా అందులో బోధిస్తే మరింత మంది చేరే అవకాశం ఉంది.

ముందు సివిల్ సర్వీసెస్ సిలబస్, నిబంధనలు, మెటీరియల్స్, 10 సంవత్సరాల ప్రశ్నపత్రాలు, వాటికి సంబంధించిన పుస్తకాలు, అలాగే ఇంజనీరింగ్ సర్వీసెస్‌కు సంబంధించిన ప్రశ్నపత్రాలు, మెటీరియల్స్ కొని ఇంటికి వచ్చేసాను. ఇంటికొచ్చిన తర్వాత వారం పాటు వాటిని క్షుణ్ణంగా పరిశీ లించాను. ఆ తర్వాత నాకు వాటి మీద మంచి అవగాహన కలిగింది. మంచి లెక్చరర్లను నియమించు కుంటే ఫలితాలు బాగా రావచ్చనే భావం నాకు కలిగింది. అద్దె భవనానికి, మెటీరియల్స్, కంప్యూటర్స్, ఫర్నీచర్, ప్రింటర్స్, స్టాఫ్ జీతాలు ఇలా ఒక ఎస్టిమేషన్ తయారు చేసాను. ఆ తరువాత మా అమ్మకి చెప్పి హైదరాబాద్ వచ్చి అక్కడ ఐయ్యేయస్ అకాడమీలో చేరాను. అక్కడ పదిహేను రోజులున్నా సమీరను కలవలేదు. చేరింది శిక్షణ కోసం కాదు.. ఆ సంస్థ నిర్వహణని, మెటీరియల్స్, పరీక్షలు అన్నీ గమనించాలనీ. వారెవ్వరికీ నేను కోచింగ్ సంస్థ పెడుతున్నట్లు చెప్పలేదు. కాబట్టి వారికి నా పరిశీలన అనుమానం కలగలేదు. అలా నెల్లాళ్ల పాటు ఆ సంస్థని నిశితంగా పరిశీలించే సువర్ణ అవకాశం నాకు కలిగింది. దాంతో పాటు వాళ్లిచ్చిన నోట్సులు, మెటీరియల్స్, ప్రశ్నపత్రాలు, పరీక్షల నిర్వహణ, ఆన్‌లైన్ పరీక్షలు... ఇలా చాలా వాటిని నిశితంగా గమనించి ఇంటికి వచ్చాను.




ఆ తరువాత విశాఖపట్నం వెళ్లి నాకు తెలిసిన ఇద్దరు ముగ్గురు లెక్చరర్లను కలిసి వారికి నేను పెట్టబోయే కోచింగ్ సంస్థ గురించి చెప్పాను. ముందుగా మంచి కూడలి దగ్గర కాంప్లెక్స్‌లో ఒక ఫ్లోర్ అద్దెకు తీసుకొని, దాన్ని కోచింగ్ ఇనిస్టిట్యూట్‌గా మార్పులు చేసాను. కంప్యూటర్ల గది, రెండు క్లాస్ రూమ్‌లు, ఆఫీసు గది, వాటికి ఫర్నీచర్ అంతా సమకూర్చాను. అన్నీ ఆధునిక హంగులతో తీర్చిదిద్దాను. ఆ తర్వాత పేపర్లలో యాడ్స్ ఇచ్చాను. లెక్చరర్లను, ట్యూటర్లను తీసుకోవడం మొదలుపెట్టాను. నా స్నేహితుడు రాజు ఓ ప్రైవేట్ కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. వాడిని నేను పెట్టిన కోచింగ్ కేంద్రానికి ఇంఛార్జిగా నియమించి ఇంటికొచ్చేసాను.

మొత్తం దీనికి 50 లక్షలు ఖర్చైంది. ఇదివరకు నేను మా ఐదకరాల మెట్ట పొలాన్ని కోటి రూపాయలకు అమ్మి, బేంకులో వేసిన సొమ్ములోంచి ఈ డబ్బుని తీసి, కోచింగ్ కేంద్రం కోసం ఖర్చు పెట్టాను. నాన్నగారు చనిపోయిన తర్వాత 20 ఎకరాల పల్లం పొలాన్ని బోర్లు తీసి నీటి వనరుల్ని పెంచేను. పదెకరాల మెట్టలో 5 ఎకరాల పొలాన్ని అమ్మేసి, మిగతా ఐదెకరాల్లో మామిడి తోట వేసాను. ఇప్పుడు నాకు గమ్యం తెలిసింది. వ్యవసాయం చేస్తూ, కోచింగ్ కేంద్రాన్ని నడుపుతూ, జీవితాన్ని గడిపెయ్యాలి. ఇదీ నా గమ్యం. ఇది ఎంతవరకు సఫలమవుతుందో, నేను గమ్యం చేరుకోగలనో లేదో కాలమే చెప్పాలి.

* * *

రెండు నెలల తరువాత కోచింగ్ కేంద్రంలో అభ్యర్థుల చేరికలు మొదలయ్యాయి. నేను కూడా వెళ్ళి అక్కడే ఒక ఇల్లు తీసుకొని అక్కడే ఉండడం మొదలుపెట్టాను. మొత్తం నూటయాభై మంది చేరారు. అందరికీ మెటీరియల్స్ ఇచ్చి క్లాసులు మొదలు పెట్టాము. ప్రతీ రెండు రోజులకు ఒక టెస్ట్. లెక్చరర్లు అనుభవం ఉన్న వాళ్లు కావటంవల్ల రెండు నెలలకి మంచి పేరు వచ్చింది. రాను రాను చేరికలు పెరగడం మొదలైంది. ఈలోగా రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ వన్, టూ ఉద్యోగాలు ప్రకటించడంతో చేరికలు మరింత పెరిగాయి. రాన్రాను కోచింగ్ కేంద్రం గాడిలో పడుతోంది. రాజు దాన్ని బాగా నిర్వహిస్తూ పూర్తిగా బాధ్యతలు తీసుకున్నాడు. దాంతో నాకు భారం తగ్గి

వ్యవసాయం మీద ధ్యాస పెట్టాను.

ఒకరోజు నేను విశాఖపట్నం వెళుతున్న సమయంలో సమీర ఫోన్ చేసి నన్ను వెంటనే హైదరాబాద్ రమ్మనమని చెప్పింది. నేను ఆశ్చర్య పోతూ ఫ్లైట్‌లో హైదరాబాద్ వెళ్లాను. నేను వెళ్లేసరికి నా గురించి ఎదురు చూస్తున్న ఆమె ముఖంలో ఆందోళన కనిపిస్తోంది. మా అత్త సుశీల నన్ను పలకరించి, ఇద్దరికీ కాఫీలు తెచ్చింది. కాఫీ తాగుతుంటే సమీర చెప్పడం మొదలు పెట్టింది.

"ఆ నీచుడు రవితేజను నన్ను కలవవద్దనీ చెప్పాను కదా! అయినా వాడు వినకుండా మళ్లీ రోజూ ఆఫీసుకు రావడం మొదలుపెట్టాడు. అమెరికాలో వాడికి వార్నింగ్ ఇచ్చిన తరువాత వాడు నన్ను కలవడంగానీ, మాట్లాడటంగానీ చెయ్యలేదు.

ఆ తరువాత మా నాన్నగారు చనిపోవడం, నేనిక్కడకు వచ్చేయడం జరిగింది. నేను ఇండియా

తప్పి పడి ఉన్నాడని, తలమీద, ముఖం మీద బాగా దెబ్బలు తగలడంతో బాగా రక్తం పోయిందనీ, ప్రస్తుతం హాస్పటల్లో ఉన్నాడనీ, అంత క్రితం అతను మా ఇంటికి వచ్చినట్లు తెలిసిందనీ, ఇంట్లో ఏమైనా గొడవ జరిగిందా? దెబ్బలు ఎలా తగిలాయనీ నన్ను ప్రశ్నించాడు.

అతని మాటలకు నేను ఆశ్చర్యపోయాను. ఆ తరువాత తేరుకొని అతను మా ఇంటికి వచ్చిన మాట నిజమేననీ, కాకపోతే అతను ఆ సమయంలో తాగి ఉన్నాడనీ, గొడవ చెయ్యడంతో మా వాచ్‌మన్ వచ్చి అతన్ని బయటకు పంపించి వేసాడనీ, ఆ దెబ్బలు ఎలా తగిలాయో నాకు తెలియదనీ చెప్పాను. నిన్న మళ్లీ ఎస్సై మా ఇంటికి వచ్చి అన్నీ పరిశీలించి, నన్ను అనుమానితురాలిగా పేర్కొని కేసుని రిజిస్టర్ చేసినట్లు చెప్పాడు" అని జరిగినదంతా చెప్పింది సమీర.




వచ్చిన సంగతి తెలుసుకొని వాడు హైదరాబాద్ వచ్చేడు. ఇక్కడ కూడా మళ్లీ రోజూ ఆఫీసుకు రావడం మొదలుపెట్టాడు. అప్పుడు నేను పోలీసులకి ఫిర్యాదు ఇవ్వడంతో వాడిని పోలీసులు అరెస్ట్ చేసి తీసికెళ్లిపోయారు.

ఆ తరువాత వాడు నామీద కక్ష కట్టి, రెండు రోజుల క్రితం నేను ఆఫీసు నుంచి వచ్చిన తరువాత, రాత్రి ఎనిమిది గంటలప్పుడు మా ఇంటికి తాగి వచ్చి పెద్ద గొడవ చేసాడు. నేను, మా అమ్మ గట్టిగా కేకలు వేయ్యడంతో, మా వాచ్ మన్ రావడంతో వాడు పారిపోయాడు. కానీ నిన్న మధ్యాహ్నం పోలీస్ ఇన్ స్పెక్టర్ మా ఆఫీసుకి వచ్చి మా ఇంటి నుంచి వెళ్లిపోయిన తర్వాత రవితేజ రోడ్డు మీద స్పృహ

" రెండు రోజులు ఆఫీసుకి వెళ్లకుండా శలవు పెట్టు, ఈలోగా వాడి వ్యవహారం తేలుస్తాను" అని చెప్పి బయటకొచ్చాను.

అప్పుడు నాకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధీర్ గుర్తుకు వచ్చాడు. అతనికి ఫోన్ చేస్తే మర్నాడు స్టేషన్‌కి రమ్మనాడు. ఆ రోజు నేను హోటల్లో ఉండి, మర్నాడు పోలీస్ స్టేషన్లో సుధీర్ని కలిసి, సమీర చెప్పిన వివరాలు అతనికి చెప్పాను. రవితేజ గురించి అతనికి ఇదివరకే తెలిసి ఉండటంతో సమీరను పిలిపించిన ఎస్సై దేవానంద్‌కి ఫోన్ చేసి కేసు వివరాలు కనుక్కున్నాడు. అదృష్టవశాత్తూ ఆ కేసు రిజిస్టరైన పోలీసుస్టేషన్ సుధీర్ కంట్రోల్లోనే ఉండటం వల్ల ఎస్సై దేవానంద్ అరగంటలో సుధీర్ దగ్గరికి వచ్చాడు.

**'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ద్వితీయ బహుమతి పొందిన రచన**

సుధీర్ అతనికి రవితేజ గురించిన వివరాలు చెప్పి, అమెరికాలో సమీర ఉన్నప్పట్నుంచీ రవితేజ ఆమెను ఎలా అల్లరి చేస్తున్నాడో, వాడు ఎటువంటి వాడో చెప్పాడు.

"దేవానంద్! రవితేజ మొన్న సమీర గారున్న ఇంటి కొచ్చి అల్లరి చేసినప్పుడు వాచ్‌మన్ రావడంతో భయపడి వెళ్లిపోయాడు. ఆ తర్వాత అతనికి దెబ్బలు తగిలాయి. అంటే అతనికి ప్రమాదమైనా జరిగి ఉండాలి లేదా ఎవరైనా దాడిచేసి కొట్టి ఉండాలి. ఏం జరిగిందీ సీసీ కెమెరాల్లో రికార్డ్ అయి ఉంటుంది. వెంటనే వాటి ఫుటేజ్ తెప్పించి చూడు. ఇంకో విషయం.. ఆ రవితేజకి పెళ్లయింది. అతని భార్య, పిల్లాడు ఇక్కడే ఉన్నారు. దాని వెనుక వాళ్ల హస్తం ఉండొచ్చు. కాబట్టి వాళ్ల గురించి ఆరా తియ్యి. ఏదైనా ఈ రోజు సాయంత్రానికి నాకన్ని విషయాలు తెలియాలి" అని చెప్పాడు సుధీర్.

" సీసీ ఫుటేజ్‌ని మనవాళ్లు కలెక్ట్ చేసారు. ఇంకో గంటలో వివరాలు తెలుస్తాయి. ఈ లోగా అతని భార్య, ఆమె కుటుంబ వివరాలు తెలుసుకుంటాను" అని చెప్పి వెళ్లిపోయాడు ఎస్సై దేవానంద్.

సుధీర్ దగ్గర శలవు తీసుకొని, నేనిదివరకు కోచింగ్ తీసుకున్న కేంద్రానికి వెళ్లి, అక్కడ సాయంత్రం దాకా ఉండి, కొన్ని పేపర్లు, మెటీరియల్స్ కలెక్టు చేసాను. ఆ తరువాత మళ్లీ సుధీర్ దగ్గరికి వెళ్లాను.

నేను వెళ్లేసరికి సుధీర్, దేవానంద్ ఇద్దరూ స్టేషన్లో ఉన్నారు. నన్ను చూడగానే సుధీర్ "రా వంశీ! మీ కేసు ఆల్మోస్ట్ ఓ కొలిక్కి వచ్చింది. ఈ కేసుని

మావాళ్లు ఛాలెంజ్‌గా తీసుకొని ఛేదించారు. దేవానంద్ ! జరిగింది చెప్పు?" అంటూ ఎస్సై వంక చూసాడు.

ఎస్సై దేవానంద్ చెప్పడం మొదలుపెట్టాడు.

**(సశేషం)**



గన్నవరపు నరసింహమూర్తి

**1906 డిసెంబరులో కలకత్తాలో దాదాబాయ్ నౌరోజీ అధ్యక్షతన జరిగిన జాతీయ కాంగ్రెస్ మహాసభల్లో స్వరాజ్య తీర్మానాన్ని ఆమోదించడంతో పాటు "వందేమాతరం" జాతీయగీతంగా అంగీకారమైంది. ఇది స్వాతంత్రోద్యమంలో ఓ ముఖ్యఘట్టం. ప్రజల్లో దేశాభిమానం, స్వాతంత్రేచ్ఛ రగులుకుంది. కవులు చారిత్రక నాటకాలు రాసిందీ కాలంలోనే. తెలుగు కవులు భారతాదిక కథలను గ్రహించి, వాటిల్లో పాత్రలను వీరరస ప్రధానంగా తీర్చిదిద్దారు. రసపుత్ర చారిత్రకాంశాలను తీసుకొని స్వదేశాభిమాన దీక్షను చిత్రించారు. అలాంటివారిలో కోలాచలం శ్రీనివాసరావు ఒకరు.**



# జాతీయోద్యమ చారిత్రక

"తాళికోట యుద్ధంలో పరాజయం పొందిన హిందూ రాజులు విజయనగరాన్ని కోల్పోయారు. అదే యుద్ధంలో రామరాజు తల నరికినవాడు, అతడి సేనాధిపతుల్లోని ఒక మహమ్మదీయుడు" అని ఒక చరిత్రకారుడు రాశాడు. కోలాచలం శ్రీనివాసరావు దీని ఆధారంగా 'రామరాజు చరిత్ర (కర్ణాటక రాజ్య నాశనం)' అనే నాటకాన్ని రాశారు. ఈ నాటకాన్ని బాగా ప్రచారంలోకి తీసుకొచ్చింది బళ్లారి రాఘవాచారి. శ్రీనివాసరావు చారిత్రక నాటకాలు రాయటం వెనుక కారణాన్ని వివరిస్తూ "ఒక రచయితకు పౌరాణిక కథలను నాటకాలుగా మలచడం పెద్ద కష్టమేమీ కాదు. సామాన్యప్రజలకు చరిత్ర గురించి పెద్దగా తెలియదు. కనుక వారికి చరిత్రను తెలియపరచడం కోసమని చారిత్రకాంశాలతో నాటకాలను రాశాను" అని అన్నారు. (పేజీ. 265).

విషాదభరితమైన సారంగధర నాటకం కథ విషయానికి వస్తే, భానుమతీ–విమలాదిత్యుల పుత్రుడు రాజరాజ నరేంద్రుడు. ఇతడి రాజధాని రాజమహేంద్రవరం. ఇతడు వేంగి దేశపురాజు. రాజరాజ నరేంద్రుడి పెద్ద కొడుకు సారంగధరుడు. ఇతడు శాంతస్వభావుడు. తన పినతల్లి వల్ల వచ్చిన ఆపదను దాటుకొని "చౌరంగి" అనే సిద్ధుడిగా మారాడు. దీన్ని ఆంధ్రనాటక పితామహుడు ధర్మవరం రామకృష్ణమాచార్యులు తెలుగు కథగా మార్చారు. సారంగధర కథను పోలిన కథలు గ్రీకు రోమన్ సాహిత్యంలోనూ ఉన్నాయి.

మరో ప్రసిద్ధ నాటక కర్త శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి రాసిన నాటకాలన్నింటిలో ఎక్కువ పేరు తెచ్చుకున్న నాటకం "బొబ్బిలి యుద్ధము" (1908). దీనిలో రంగారాయుడు కథానాయకుడు. కాని అతడి మరణంతో నాటకం ముగుస్తుంది. వేదం వెంకట రాయశాస్త్రి ఇదే నాటకాన్ని 1916లో రాశారు. ఈ నాటకానికి తెలుగు రాష్ట్రాలలో మంచి ఆదరణ దక్కింది.

కొప్పరపు సుబ్బారావు ప్రాచ్య పాశ్చాత్య నాటక రచనా విధానవేత్త. సుబ్బారావు తన తొలి రచన "రోషనారా"ను ఇంగ్లీషులో రాసి విదేశాల్లో ప్రదర్శించటం విశేషం. ఆయన విదేశాల్లో నివసించే అల్ప సంఖ్యాక భారతీయులకు అత్యంత సన్నిహితులుగా, సోదరభావంతో మెలిగేవారు. సుబ్బారావు స్వదేశానికి తిరిగి వచ్చాక రోషనారా నాటకాన్ని తెలుగులో రాశారు. రోషనారా మొగలాయి చక్రవర్తి ఔరంగజేబు చెల్లెలు. ఈమె శివాజీకి చిక్కింది. ఆమె ఛత్రపతిని గాఢంగా ప్రేమించింది. కానీ శివాజీ ఆమెను మాత్రం గౌరవంతో తిప్పి పంపించివేశాడు. రోషనారా తన ప్రేమ విఫలమైనందుకు శివాజీపై పగ పడుతుంది. ఆయనపై దండెత్తుతుంది. చివరకు ప్రాణాలు కోల్పోతుంది. ఇదీ ఈ నాటకం ఇతివృత్తం. రోషనారా–శివాజీల పాత్రల చిత్రణలో కవి చాలా నేర్పు చూపాడు. రోషనారా తన ప్రేమను వెల్లడించినప్పుడు శివాజీ వితర్కము; భారత జాతి రక్షకునిగా, ప్రేమించిన యువతిని మాతృ గౌరవంతో చూసిన ఉదాత్తత; ప్రేమకు విఘాతం కలగడంతో కదన రంగాన నిలిచి పోరాడి ఓడిపోతుంది రోషనారా. అయినప్పటికీ తన ప్రేమను వదులుకోలేక పోతుంది. ఆమె మరికాసేపట్లో మరణిస్తుందనగా శివాజీపై తన ప్రేమను వదులుకోలేక సకల భారత సామ్రాజ్యాధినేత కాదగిన అర్హత నీకే ఉందంటూ అతడికి శుభాకాంక్షలు చెబుతుంది. నాటకంలో ఇలాంటి ఘట్టాలు విషాదానికి దగ్గరగా ఉండి ప్రజల మనస్సులను ఆకట్టుకొన్నాయి. ఈ నాటకంలో రోషనారా పాత్రలో స్థానం నరసింహరావు, శివాజీ పాత్రలో మాధవపెద్ది వెంకట్రామయ్య నటించారు. వీరిద్దరూ తెలుగు నాటక రంగాన్ని ఏలారు. ఈ నాటకానికి ఇంత పేరు రావడాన్ని తట్టుకోలేక అప్పటి ప్రభుత్వం రోషనారాను నిషేధించింది.

చారిత్రక నాటకాల్లో కొండముది గోపాలరాయ శర్మ రాసిన "గౌతమబుద్ధ", ఆత్రేయ రచించిన "అశోక సమ్రాట్", దుర్భా వెంకట కృష్ణమూర్తి రాసిన "విషాద తిమ్మరుసు"(1946), వింజమూరి వెంకట లక్ష్మీ నరసింహారావు రచించిన "నరసన్నభట్టు" (1957) లాంటివి చాలా ఉన్నాయి. విషాద తిమ్మరుసు నాటకానికి ఉత్తమ విషాద నాటకమనే పేరుంది. పుత్రశోకంతో తిమ్మరుసు కనుగుడ్లు పీకించాలని ఆజ్ఞాపించిన కృష్ణరాయని మానసిక వ్యథ, జీవితమంతా కృష్ణరాయల సేవల్లో గడిపి, వృద్ధాప్యంలో శరీర బాధకు మించిన మానసిక వ్యథకు లోనైన తిమ్మరుసు మానసిక స్థితి ఈ నాటకంలో కనిపిస్తుంది. ఈ నాటక రచయిత స్వయంగా నటుడు కూడా కావడం వల్ల ఆయన రచన దానికి తగ్గట్టుగా సాగింది. నందూరి రామకృష్ణమాచారి నాటకం "ధర్మచక్రం" (1950). ఈ నాటకంలో ప్రధాన పాత్రలు చంద్రగుప్తుడు, చాణక్యుడు, బిందుసారుడు. చంద్రగుప్తుడికి ఓ కుమారుడు ఉన్నాడు. అతడు వీరవనిత ఉషా సుందరి మోహంలో ఉన్నప్పుడు ఆ రాజ్యముపైకి

గ్రీకులు దండెత్తి వచ్చారు. అప్పుడు ఉషా సుందరి సర్వసేనావతి బిందుసారుడికి వీరఖడ్గాన్ని అందిస్తుంది. ఆమె అక్కడితో ఆగకుండా ధర్మదీక్ష చేపడుతుంది. బిందుసారుడికి ధర్మపత్నీ సమేతంగా రాజ్యచక్రాన్ని శాసిస్తూ, ధర్మచక్రాన్ని శిరసావహించ మనే ప్రబోధం చేసింది. దండనీతికి ప్రాధాన్యమిచ్చిన చంద్రగుప్త–చాణక్యులకు, ధర్మదీప్తి కోసమని సర్వస్వాన్ని త్యాగం చేసిన అశోకుడు– చంద్రగుప్తులకు మధ్యకాలంలో రాజ్యమేలిన బిందుసారునిలో సమన్వయం పొందిన ఆ రెండు యుగ ధర్మాలను ఈ నాటకంలో హృద్యంగా చూపించారు. నందూరి రామకృష్ణమాచారి రచించిన ఛత్రపతి శివాజీ (1947), ఉరికంబం (1954), శ్రీకృష్ణ దేవరాయలు (1953), త్యాగరాజు–భక్తిపూరిత నాటిక (1954), తెలుగు గడ్డ–వ్యంగనాటిక (1954).. ఇవన్నీ రంగస్థలంపై విజయవంతంగా ప్రదర్శితమయ్యాయి.

కన్నస్వామి రాసిన "మహారుద్రీయం" మరో చారిత్రక నాటకం. ప్రతాప రుద్రదేవుడు తన తండ్రి హత్యకు కారణమవ్వడం, ఈ కారణంగా అతడికి తన తమ్ముడితో మనస్పర్థ ఏర్పడటం, చివరకు ప్రతాప

# మ కాలంలో నాటకాలు

రుద్రదేవుడు తన తమ్ముడికి తన పట్ల విశ్వాసం కలిగించి, మళ్లీ అతడి నుంచి గౌరవాభిమానాలను పొందటం ఈ నాటకం కథాంశం. పెమ్మరాజు వేణుగోపాలకృష్ణమూర్తి రాసిన "వీర కాపయ్య", "నాగమ నాయకుడు" లాంటి నాటకాలు కూడా మంచి పేరు తెచ్చుకున్నాయి.

తెలుగు నాటక సాహిత్యంపై భారత జాతీయ ఉద్యమ ప్రభావం అమితంగా ఉండేది. అప్పట్లో దేశభక్తి భావన ఎంత తీవ్రంగా ప్రజల హృదయాల్లో నాటుకు పోయిందంటే పెళ్లిళ్లు జరిగేటప్పుడు బ్యాండు వాయిద్యాల్లో మాకొద్దీ తెల్ల దొరతనం (గరిమెళ్ల) పాట వినిపించేది, స్త్రీలు "రారా గాంధీకుమారా"ను నలుగుపాటగా, తలుపు దగ్గర పాటగా వినిపించేది. "మంగళంబు భారతమాత"ను మంగళ హారతి పాటగా పాడేవారు.

దామరాజు పుండరీకాక్షుడు (1898) గుంటూరు జిల్లా పెదమద్దూరు గ్రామవాసి. ఆయన చిన్నప్ప ట్నుంచే దేశభక్తుడు. "స్వరాజ్య సోపాన పంక్తి ప్రచురణములు" పేరుతో ఆయన రాసిన నాటకాలు ప్రచురితమయ్యాయి. వాటిల్లో "గాంధీ మహోదయం", "పాంచాల పరాభావము" అనే నాటకాలకు అప్పట్లో మంచి పేరు వచ్చింది. ఆయనలో పాండిత్యం, ఉత్సాహం, దేశభక్తి, ధైర్య సాహసాలు మూర్తీభవించి ఉండేవి.

"పాంచాల పరాభవము" నాటకం పంజాబు దురంతాలను ప్రత్యక్షంగా వర్ణించింది. ఈ నాటకం కథాంశం "దయాసురుదు" (డయ్యర్) పరిపాలన. దామరాజు పుండరీకాక్షుడు రాసిన నాటకాలు బ్రిటిష్ పార్లమెంటులో కూడా అలజడి రేపాయి. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి రచించిన "తిలక్ మహారాజు" నాటకంలో (1921) పాత్రధారి "సుజలాం, సుఫలాం" అంటూ వందేమాతర గేయాన్ని పాడుతూ రంగస్థలం మీదకు రావడం గమనార్హం. తిలక్ మరణంతో నాటకం పూర్తి అవుతుంది. శాస్త్రి "స్వరాజ్యోదయ" పేరుతో మరో నాటకాన్ని కూడా రాశారు. ఇటువంటిదే డి.సీతారామయ్య రచించిన "స్వరాజ్య ధ్వజము" (1921), జంధ్యాల అయ్యవారి శాస్త్రి ఖిలాఫత్ ఉద్యమంపై రాసిన "ఆలీ ప్రభృతుల నిర్బంధము" (1921), బుద్దవరపు పట్టాభిరామయ్య రచించిన "మాతృదాస్య విమోచనము" (1924). గరుత్మంతుడు తన తల్లి దాస్యమును పోగొట్టిన కథే ఈ మాతృదాస్య విమోచనము అనే నాటకం. రచయిత ఈ నాటకంలో పరోక్షంగా అప్పటి స్వాతంత్రోద్య మాన్ని గురించి ప్రస్తావించారు. "మాతృ ప్రేమతో ప్రజలెల్ల మసలునట్లు, దాస్యమున నేడు బాధల నందకుందునట్లు" చేయమని భరత వాక్యము. మాతృదాస్య విమోచనములో పౌరాణిక కాలం నాటి స్వాతంత్ర్య సమరయోధుడు గరుత్మంతుడు వాసవుని అర్థించుట గమనార్హం.


"చిచ్చుల పిడుగు" నాటకాన్ని కాంగ్రెస్ పత్రిక ప్రచురించింది. 1857 నాటి విప్లవవీరుడు మంగళ్ పాండే కథ ఆధారంగా హనుమంతుని వెంకటప్ప రచించారు. కాని పేరు పెట్టకపోవడంతో 'కాంగ్రెస్' సంపాదకుడు మద్దూరి అన్నపూర్ణయ్య జైలుకెళ్లారు. ఈ నాటకాన్ని ఆమంచర్ల గోపాలరావు గుంటూరులో విజయవంతంగా ప్రదర్శించారు. ఇదే వరుసలో దేవినేని వీర రాఘవ కవి రచించిన "పృథ్వీరాజు విజయం", అవసరాల శేషగిరిరావు రాసిన "రాణీ సంయుక్త", యలమర్తి శ్రీనివాసరావు రచించిన "పేష్వా నారాయణరావు వధ" (1929), జమ్ములమడక లక్ష్మీనరసింహం రాసిన "సిరాజుద్దౌలా లేక అసమాన్య", శనగవరపు రాఘవ శాస్త్రి రామరాజుతో పాటుగా ఇతర కవులు రచించిన అనేక నాటకాలు వెలువడ్డాయి.

పింగళి నాగేంద్రరావు 1922లో "మేవాడ్ రాజ్యపతనము" పేరిట పద్యాల్లేని వచన నాటకాన్ని రాశారు. కలకత్తాకు (నేటి కోల్‌కతా) చెందిన ద్విజేంద్రలాల్‌రాయ్ రచించిన మేవాడు రాజ్యపతనా నికి అనువాదం ఈ నాటకం. దీన్ని 1924లో బందరులో ప్రదర్శించారు. నాటకంలో గోవిందసింగ్ పాత్రలో డి.వి.సుబ్బారావు ఇమిడి పోయారు. పింగళి నాగేంద్రరావు ఆ తర్వాత జేబున్నీసా పేరుతో ఓ నాటకాన్ని రచించారు. కానీ అప్పటి ప్రభుత్వం హిందువులు, ముస్లింల మధ్య మత సామరస్యం దెబ్బతింటుందనే భయంతో ఈ నాటక ప్రదర్శనను నిషేధించింది. నాగేంద్రరావు రాసిన చివరి నాటకం "క్షాత్ర హిందు". ఈ నాటకానికి మూలం పృథ్వీరాజ్ రాసో (చంద్ బర్దాయి) అనే కావ్యం. రచయిత ఈ నాటకంలో భారత జాతీయతను రక్షించడానికి కంకణం కట్టుకున్న యోధునిగా పృథ్వీరాజ్‌ను, తన వీరపూజకు పృథ్వీ రాజ్‌ను లక్ష్యంగా నిలుపుకున్న వీరవనితగా సంయుక్త పాత్రలను రూపొందించారు. అంతేకాకుండా ఈ నాటకం ద్వారా మతాలకు అతీతమైన జాతీయతను ప్రబోధించడం గమనార్హం. నాగేంద్ర రావు సాటి మానవుణ్ణి బానిస భావంతో చూసే నీచత్వం ఈ దేశంలో ఎవరికీ లేదు అని చాంద్‌బట్టు ప్రభోదించే జాతీయ ధర్మానికి ఆక్రోశించిన కుతుబుద్దీన్, చాంద్‌బట్టుకు తగ్గట్టుగా అతడి భార్య చంచరి, మహా యోధుడు కైమోష్ పాత్రలను చక్కగా తీర్చిదిద్దాడు.

1907లో బిపిన్ చంద్రపాల్ రాజమండ్రి (నేటి రాజమహేంద్రవరం) వచ్చినప్పుడు చిలకమర్తి లక్ష్మీ నరసింహం ఆశువుగా "భరత ఖండంబు చక్కని పాడియావు;–హిందువులు లేగ దూడలై ఏడ్చుచుండ తెల్లవారను గడుసరి గొల్లవారు – పితుకుచున్నారు మూతులు బిగియగట్టి" అనే పద్యం చెప్పారు.

చిలకమర్తి లక్ష్మీనరసింహం నాటకాలు రాయడా నికి తోడు రాజమహేంద్రవరంలో హిందూ నాటక సమాజాన్ని నెలకొల్పారు. టంగుటూరి ప్రకాశం పంతులు చిలకమర్తి రాసిన నాటకాల్లో స్త్రీ పాత్రలతో పాటుగా అనేక ఇతర పాత్రల్లో నటించేవారు.

1910లో గుంటూరులోని యువజన సంఘం ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధనకు నాంది పలికింది. అది 1913లో ఆంధ్ర మహాసభ స్థాపనకు కారణమైంది. 1916లో కలకత్తా కాంగ్రెస్ సభలో పట్టాభి సీతారామయ్య పట్టుదల వల్ల భాషా ప్రయుక్త రాష్ట్ర విభజనకు అంగీకారమైంది. దీంతో ఓ వైపు స్వరాజ్యోద్యమం, మరోవైపు ప్రత్యేక రాష్ట్ర సాధన ఏకకాలంలో సాగాయి. ఈ రెండూ కూడా తర్వాతి కాలంలో సాహిత్య రంగంలో ఉద్యమాలు కావడం గమనార్హం.



**డా. కాశింశెట్టి సత్యనారాయణ**
విశ్రాంత ఆచార్యుడు

# అమెరికా గడ్డపై భారత

**ఖగోళశాస్త్రానికీ పురాతన భారతదేశానికీ అవినాభావ సంబంధం ఉంది. ఆర్యభట్టు, బ్రహ్మగుప్తుడు, వరాహమిహిరుడు, భాస్కరుడు, లల్ల, శతనానంద,రెండో భాస్కరుడు, శ్రీపతి వంటి వారంతా వందల ఏళ్ల క్రితమే గ్రహాల కదలికలను, గ్రహణాల క్రమాన్ని వర్ణించారు.**





వీరు రాసిన అద్భుత గ్రంథాలు ఇప్పటికీ లభ్యమవుతున్నాయి. ఇప్పుడిప్పుడే ఆత్మ విస్మృతి నుంచి బయటపడుతున్న భారతీయ ఆత్మకు ప్రతీక రాగదీపిక పూచా. తెనాలికి చెందిన రాగదీపిక ఇప్పుడు అమెరికా గడ్డ మీద ఉండి ఖగోళశాస్త్రం మీద లోతైన పరిశోధనలు చేస్తూ, విశ్వ విజ్ఞానశాస్త్రానికి ఆశాజ్యోతిగా కనిపిస్తున్నారు. పైన చెప్పుకున్న మహనీయుల ఆశీస్సులతో అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్నారు. వారి అడుగుజాడలలో నడుస్తున్నారు. ఈ ఉగాది సందర్భంగా రాగదీపిక గురించి ఓ చిరు పరిచయం:

డ్వార్ఫ్ గెలాక్సీలలో బ్లాక్ హోల్స్ ఉనికి, పెరుగుదలపై పరిశోధనలు చేసిన భారత సంతతి శాస్త్రవేత్త రాగదీపిక పూచా. తెనాలి వాస్తవ్యురాలు. పూచా రాజగోపాల్ కుమార్తె. ఆర్ఎస్ఎస్ కుటుంబా నికి చెందిన కోట సుబ్రహ్మణ్యం (భారతీయ మజ్దూర్ సంఘ్) మనుమరాలు. ముత్తాత కోట లక్ష్మీనారాయణ స్వయంసేవక్. రాగదీపిక యూనివర్సిటీ ఆఫ్ యూటా (University of Utah)లో పోస్ట్‌డాక్టరల్ పరిశోధకురాలిగా పనిచేస్తూ, బ్లాక్ హోల్స్, గెలాక్సీల పరిణామంపై గణనీయమైన కృషి చేశారు.

**రాగదీపిక పరిశోధన, ఒక పరిచయం**

రాగదీపిక డార్క్ ఎనర్జీ స్పెక్ట్రోస్కోపిక్ ఇన్‌స్ట్రుమెంట్ (DESI) సర్వే ద్వారా సేకరించిన డేటాను ఉపయోగించి, డ్వార్ఫ్ గెలాక్సీలలో యాక్టివ్ గాలక్టిక్ న్యూక్లియై (AGN) లేదా చురుకైన బ్లాక్ హోల్స్ ఉనికిని కనుగొనడంలో కీలక పాత్ర పోషించారు. విశ్వం ప్రారంభ బ్లాక్ హోల్స్ పరిణామం, గెలాక్సీల అభివృద్ధి గురించి ఈ పరిశోధన కొత్త అవగాహనను అందించింది.

**పరిశోధన సారాంశం**

రాగదీపిక నేతృత్వంలోని బృందం DESI సర్వే ప్రారంభ డేటా (మొదటి సంవత్సరం నుండి 20% డేటా)ను విశ్లేషించి, 410,757 గెలాక్సీల స్పెక్ట్రాను అధ్యయనం చేసింది. వీటిలో దాదాపు 114,496 డ్వార్ఫ్ గెలాక్సీలు ఉన్నాయి. డ్వార్ఫ్ గెలాక్సీలు చిన్నవి, విస్తరించినవి, వేల నుండి కొన్ని బిలియన్ల నక్షత్రాలను కలిగి ఉంటాయి. వాటిలో గ్యాప్ చాలా తక్కువ. ఈ గెలాక్సీలలో బ్లాక్ హోల్స్ ఉనికిని కనుగొనడం ఖగోళశాస్త్రంలో ఒక సవాలు. ఎందుకంటే అవి చిన్నవి. వాటి కేంద్రాలను స్పష్టంగా గమనించడం కష్టం.

**పద్ధతి:** బీపీటీ (BPT) ఎమిషన్-లైన్ రేషియో డయాగ్నస్టిక్ డయాగ్రామ్‌ను ఉపయోగించి, రాగదీపిక బృందం AGN సంకేతాలను గుర్తించింది. బ్లాక్ హోల్ చురుకుగా పదార్థాన్ని గ్రహిస్తున్నప్పుడు, అది ప్రకాశవంతమైన అటామిక్ ఎమిషన్ లైన్‌ల స్పెక్ట్రమ్‌ను ఉత్పత్తి చేస్తుంది. దీనిని AGNగా గుర్తిస్తారు.

**ఫలితాలు:** 75,928 హై-మాస్ గెలాక్సీలు (స్టెల్లార్ మాస్ > 9.5 లాగ్ వీ)లో 25.6%లో AGN సంకేతాలు కనుగొనబడ్డాయి.

114,496 డ్వార్ఫ్ గెలాక్సీలలో (స్టెల్లార్ మాస్ > 9.5 లాగ్ M) 2,444 (2.1%)లో AGN ఉనికిని గుర్తించారు.

ఈ పరిశోధన డ్వార్ఫ్ గెలాక్సీలలో గతంలో తెలిసిన బ్లాక్ హోల్స్ సంఖ్యను మూడు రెట్లు పెంచింది. మొత్తం 2,500 కొత్త యాక్టివ్ బ్లాక్ హోల్స్ 300 ఇంటర్మీడియట్-మాస్ బ్లాక్ హోల్స్‌ను కనుగొంది.

**బ్లాక్ హోల్స్ రకాలు**

**ఇంటర్మీడియట్-మాస్ బ్లాక్ హోల్స్:** ఈ బ్లాక్ హోల్స్ సూర్యుని కంటే 100 నుండి 1,000 రెట్లు ఎక్కువ ద్రవ్యరాశి కలిగి ఉంటాయి. స్టెల్లార్-మాస్ (సూర్యుని కంటే తక్కువ లేదా సమానమైనవి), సూపర్‌మాసివ్ బ్లాక్ హోల్స్ (మిలియన్ల లేదా బిలియన్ల సూర్య ద్రవ్యరాశి) మధ్య ఉంటాయి. వీటిని విశ్వం ప్రారంభంలో ఏర్పడిన బ్లాక్ హోల్స్ అవశేషాలుగా భావిస్తారు.

**డ్వార్ఫ్ గెలాక్సీలలో బ్లాక్ హోల్స్:** ఈ పరిశోధన తక్కువ ద్రవ్యరాశి గల గెలాక్సీలలో బ్లాక్ హోల్స్ సాధారణంగా ఉండవచ్చని సూచిస్తుంది, గతంలో గుర్తించని ఈ బ్లాక్ హోల్స్ విశ్వ పరిణామంలో 'మిస్సింగ్ లింక్'గా పరిగణిస్తారు.

**ప్రాముఖ్యం**

**విశ్వ పరిణామం:** స్టెల్లార్-మాస్ నుండి సూపర్‌మాసివ్ బ్లాక్ హోల్స్‌కు ఎలా పరిణామం చెందాయో అర్థం చేసుకోవడంలోఈ ఆవిష్కరణలు సహాయ పడతాయి. డ్వార్ఫ్ గెలాక్సీలు ప్రాచీన గెలాక్సీల సమాన రూపాలుగా భావిస్తారు కాబట్టి, వీటిలో బ్లాక్ హోల్స్ అధ్యయనం విశ్వం చరిత్రను వెల్లడిస్తుంది.

**సంఖ్యాత్మక డేటా:** ఈ పరిశోధన గతంలో తెలిసిన డ్వార్ఫ్ గెలాక్సీలలో బ్లాక్ హోల్స్ సంఖ్యను తక్కువ ద్రవ్యరాశి గెలాక్సీలలో, ఎక్కువ రెడ్‌షిఫ్ట్ (అనగా, గతంలోకి ఎక్కువ దూరం) వరకు విస్తరించింది.

**రాగదీపిక పాత్ర**

రాగదీపిక ఈ పరిశోధనకు నాయకత్వం వహించి, DESI డేటాను విశ్లేషించి, AGN సంకేతాలను గుర్తించడంలో కీలకంగా వ్యవహరించారు. ఆమె పరిశోధన The Astrophysical Journalలో ప్రచురణకు సిద్ధంగా ఉంది (ఈ ఏడాదే ప్రచురితం కానుంది). ఆమె గెలాక్సీ ఫార్మేషన్, డ్వార్ఫ్ గెలాక్సీలు, యాక్టివ్ గాలక్టిక్ న్యూక్లియైపై నిపుణత కలిగి ఉంది.

**ఉపయోగాలు**

రాగదీపిక పూచా నేతృత్వంలో జరిగిన బ్లాక్ హోల్ పరిశోధన, డ్వార్ఫ్ గెలాక్సీలలో చురుకైన బ్లాక్ హోల్స్ (AGN-యాక్టివ్ గాలక్టిక్ న్యూక్లియై) ఉనికిని కనుగొనడం ద్వారా విశ్వశాస్త్రంలో ఒక ముఖ్యమైన



# కీర్తిపతాక రాగదీపిక

ముందడుగు సాధించింది. ఈ పరిశోధన ప్రపంచానికి, భవిష్యత్ తరాలకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. దీని ప్రభావం శాస్త్రీయ అవగాహన నుండి సాంకేతిక పురోగతి వరకు విస్తరించి ఉంటుంది. ఈ ఉపయోగాలు ఏమిటో వివరంగా తెలుసుకుందాం:

**ప్రపంచానికి ఉపయోగం**

**1. విశ్వచరిత్ర గురించి లోతైన అవగాహన**

ఈ పరిశోధన డ్వార్ఫ్ గెలాక్సీలలో బ్లాక్ హోల్స్ ఉనికిని గుర్తించడం ద్వారా, విశ్వం ప్రారంభ దశల గురించి కొత్త సమాచారం అందింది. డ్వార్ఫ్ గెలాక్సీలు ప్రాచీన గెలాక్సీల రూపాలుగా భావిస్తారు కాబట్టి, వీటిలో బ్లాక్ హోల్స్ అధ్యయనం విశ్వం ఎలా ఏర్పడింది, గెలాక్సీలు ఎలా పరిణామం చెందాయి అనే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది.

**2. బ్లాక్ హోల్స్ పరిణామ రహస్యాలు**

స్టెల్లార్-మాస్ బ్లాక్ హోల్స్ (నక్షత్రాల ద్రవ్యరాశి ఉన్నవి) నుండి సూపర్‌మాసివ్ బ్లాక్ హోల్స్ (మిలియన్ల లేదా బిలియన్ల సూర్య ద్రవ్యరాశి ఉన్నవి) వరకు ఎలా పెరిగాయనే 'మిస్సింగ్ లింక్'ను ఈ పరిశోధన వెల్లడిస్తుంది. ఇంటర్మీడియట్-మాస్ బ్లాక్ హోల్స్ గుర్తింపు ఈ పరిణామ ప్రక్రియను అర్థం చేసుకోవడంలో కీలకం.

**3. ఖగోళశాస్త్రంలో కొత్త దిశ**

డ్వార్ఫ్ గెలాక్సీలలో బ్లాక్ హోల్స్ సంఖ్యను మూడు రెట్లు పెంచిన ఈ ఆవిష్కరణ, ఖగోళశాస్త్రవేత్తలకు కొత్త అధ్యయన రంగాన్ని చూపింది. ఇది గతంలో తక్కువగా అన్వేషించిన గెలాక్సీలపై దృష్టి సారించేలా చేస్తుంది. ఇది బ్లాక్ హోల్ గురుత్వ తరంగాలు, గామా కిరణాల వంటి ఇతర దృగ్విషయాల అధ్యయనానికి దారితీస్తుంది.

**4. సాంకేతిక పురోగతికి స్ఫూర్తి**

ఈ పరిశోధన DESI వంటి అధునాతన స్పెక్ట్రోస్కోపీ సాధనాల వినియోగంపై ఆధారపడింది. ఇటువంటి పరిశోధనలు ఖగోళశాస్త్రంలో ఉపయోగించే టెలిస్కోప్‌లు, డేటా విశ్లేషణ సాఫ్ట్‌వేర్‌ల అభివృద్ధికి దోహదపడతాయి. ఇవి భవిష్యత్ శాస్త్రీయ ఆవిష్కరణలకు ఉపయోగపడతాయి.

**భవిష్యత్ తరాలకు ఉపయోగం**

**1. శాస్త్రీయ విజ్ఞాన ఆధారం**

ఈ పరిశోధన భవిష్యత్ తరాల శాస్త్రవేత్తలకు బ్లాక్ హోల్స్, గెలాక్సీల అధ్యయనంలో ఒక బలమైన ఆధారాన్ని అందిస్తుంది. రాగదీపిక బృందం కనుగొన్న 2,500 కొత్త బ్లాక్ హోల్స్, 300 ఇంటర్మీడియట్-మాస్ బ్లాక్ హోల్స్ డేటా సెట్ రాబోయే దశాబ్దాల్లో మరింత లోతైన అధ్యయనాలకు పునాదిగా ఉంటుంది.

**2. బ్లాక్ హోల్ సీడ్ థియరీ**

ఈ ఆవిష్కరణలు బ్లాక్ హోల్ 'సీడ్స్' (ప్రారంభ బీజాలు) ఎలా ఏర్పడి, సూపర్‌మాసివ్ బ్లాక్ హోల్స్‌గా ఎలా పెరిగాయనే సిద్ధాంతాన్ని బలపరుస్తాయి. భవిష్యత్ తరాలు ఈ డేటాను ఉపయోగించి విశ్వ బిగ్ బ్యాంగ్ తర్వాతి దశలను మరింత కచ్చితంగా అర్థం చేసుకోవచ్చు.

**3. పర్యావరణం, శక్తి అధ్యయనాలకు సహాయం**

బ్లాక్ హోల్స్ అధ్యయనం గురుత్వాకర్షణ, శక్తి సంరక్షణ సూత్రాలను లోతుగా అర్థం చేసుకోవడంలో సహాయపడుతుంది. ఈ జ్ఞానం భవిష్యత్‌లో శక్తి ఉత్పత్తి, అంతరిక్ష పరిశోధన వంటి రంగాలలో కొత్త సాంకేతికతల అభివృద్ధికి దోహదపడవచ్చు.

**4. సామాజిక స్ఫూర్తి**

రాగదీపిక వంటి భారత సంతతి శాస్త్రవేత్తల విజయాలు భవిష్యత్ తరాల యువతకు స్ఫూర్తి నిస్తాయి. ఆమె పరిశోధన శాస్త్రంలో మహిళలు, భారతీయులు సాధించగల సామర్థ్యాన్ని చాటుతుంది, ఇది విద్యార్థులను ఖగోళశాస్త్రం, భౌతిక శాస్త్రం వంటి రంగాల్లోకి ఆకర్షిస్తుంది.

**5. అంతరిక్ష పరిశోధనకు దోహదం**

బ్లాక్ హోల్స్ గురించి ఈ కొత్త అవగాహన అంతరిక్ష మిషన్లలో (ఉదా. భవిష్యత్ టెలిస్కోప్‌లు, గ్రావిటీ వేవ్ డిటెక్టర్లు) ఉపయోగపడుతుంది. ఇది భవిష్యత్ తరాలకు గ్రహాంతర జీవం, విశ్వ విస్తరణ వంటి అంశాలను అన్వేషించడంలో సాయపడుతుంది.

**దీర్ఘకాలిక ప్రభావం**

**విశ్వ సిమ్యులేషన్:** ఈ డేటా ఆధారంగా విశ్వం కంప్యూటర్ సిమ్యులేషన్లు మెరుగుపడతాయి. ఇవి భవిష్యత్‌లో విశ్వం ఎలా విస్తరిస్తుంది, బ్లాక్ హోల్స్ ఎలా ప్రవర్తిస్తాయి అనే విషయాలను అంచనా వేయడంలో ఉపయోగపడతాయి.

**శాస్త్రీయ సహకారం:** ఈ పరిశోధన DESI వంటి అంతర్జాతీయ సహకార ప్రాజెక్టులను ప్రోత్సహిస్తుంది, ఇది భవిష్యత్‌లో మరిన్ని దేశాలు, శాస్త్రవేత్తలు కలిసి పనిచేసేందుకు దారితీస్తుంది.

రాగదీపిక పూచా పరిశోధన డ్వార్ఫ్ గెలాక్సీలలో బ్లాక్ హోల్స్ ఉనికిని గుర్తించడంలో ఒక విప్లవాత్మక అడుగు వేసింది. ఆమె కృషి భారత సంతతి శాస్త్రవేత్తల సామర్థ్యాన్ని చాటడమే కాక, విశ్వ పరిణామ రహస్యాలను విప్పడంలో సహాయపడింది. ఆమె పరిశోధన ప్రపంచానికి విశ్వం గతాన్ని అర్థం చేసుకునే అవకాశాన్ని ఇస్తుంది.



తల్లిదండ్రులతో..

అదే సమయంలో భవిష్యత్ తరాలకు శాస్త్రీయజ్ఞానం, సాంకేతిక పురోగతి, సామాజిక స్ఫూర్తిని అందిస్తుంది. ఈ ఆవిష్కరణలు ఖగోళశాస్త్రంలో కొత్త అధ్యాయాన్ని తెరిచాయి. ఇవి రాబోయే శతాబ్దాల వరకు మానవాళికి ఉపయోగపడే సమాచారాన్ని అందిస్తాయి. ఈ కృషి ద్వారా మనం విశ్వ రహస్యాలను ఒడిసి పట్టడమే కాక, భవిష్యత్‌లో మరిన్ని ఆవిష్కరణలకు మార్గం సుగమం చేయవచ్చు.రాగదీపిక ఆర్‌ఎస్‌ఎస్ కుటుంబం నుంచి వచ్చిందన్న విషయం కార్యకర్తలు గర్వించేలా చేసింది. ఆమె విజయం ఆంధ్రప్రదేశ్, భారతదేశ ఖగోళశాస్త్ర సమాజానికి గర్వకారణం. ఈ ఆవిష్కరణలు ఖగోళశాస్త్రంలో మరిన్ని అధ్యయనాలకు దారితీస్తాయని ఆశిద్దాం.

**డాక్టర్ కాకాని పృథ్వీరాజు**
ఆరోగ్యభారతి ఆంధ్రప్రదేశ్ కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు

# ఆధ్యాత్మికతతోనే ఆరోగ్య

**తీపి గురుతులతో పాటు చేదు అనుభవాలను మిగిల్చి శ్రీక్రోధి నామ సంవత్సరం వీడ్కోలు తీసుకుంటోంది. ప్రభవాది ఆరు పదుల వత్సరాలలో 39వదిగా విశ్వావసు నామ సంవత్సరం కొలువు దీరుతోంది. దీని పేరును, రీతిని బట్టి 'ధనం సమృద్ధిగా లభిస్తుంది' అని పంచాంగకర్తలు, జ్యోతిష ప్రముఖులు విశ్లేషిస్తున్నారు. ఇక్కడ అంటే 'ధనం' కేవలం నగదు కాదని, ఆనందారోగ్యాలు సంపదతో సమానమని వ్యాఖ్యానిస్తున్నారు. దాటిపోతున్న ఏడాదిలోని శుభాశుభాలను మననం చేసుకుంటూ కొత్త సంవత్సరంలో శుభాలు కలగాలని, విశ్వావసు అందరి విశ్వాసాలను నిజం చేయాలని అభిలషిద్దాం.**

ప్రతి పండుగకు ఏదో హేతుబద్ధ నేపథ్యం ఉంటుంది. ***'ఋతూనాం ముఖో వసంతః'*** అన్న ఉపనిషద్ వాక్యాన్ని బట్టి రుతువులన్నిటిలో వసంతానిదే అగ్రస్థానం. శిశిరం తరువాత ప్రకృతి కొత్త అందాలు సంతరించుకుంటుంది. ఈ రుతువుతో ప్రారంభమయ్యే చైత్రంలో ప్రకృతి నూతనంగా వికసించినట్లే మనుషులు కొత్త దుస్తులు ధరిస్తారని స్థూలంగా చెబుతారు. బ్రహ్మ సృష్టికార్యాన్ని ఆరంభించిన రోజును పండుగలా అత్యంత వైభవంగా జరుపుకోవాలనే ఆకాంక్షకు ఉగాదికి నాంది అని చెబుతారు.

*'చైత్రే మాసి జగద్బ్రహ్మా ససర్జ ప్రథమే హని*
*శుక్లపక్షే సమగ్రం తు తదా సూర్యోయే సతి'*

(చైత్రమాస శుక్లపక్ష ప్రథమ దినం సూర్యోదయ వేళ బ్రహ్మదేవుడు జగత్తును సృజియించాడు) అని చతుర్వర్గ చింతామణి తదితర ధర్మశాస్త్రాలు చెబుతున్నాయి. కనుక సృష్టి కర్తను, కాల సంబంధ పర్వం కనుక ఆదిత్యుడిని అర్చించిన తరువాతే ఇష్టదేవతారాధన చేసి ప్రసాదం స్వీకరించాలని వేదజ్ఞులు చెబుతారు. సూర్య సిద్ధాంతం ప్రకారం, సృష్టి ఆరంభమై 1,95,58,85,125 సంవత్సరాలు. చాంద్రమాన పంచాంగ కర్తల ప్రకారం, కలియుగం ప్రారంభమై ఇది 5,127వ సంవత్సరం.

సంవత్సరాదిగా వ్యవహరిస్తున్న ఉగాది పండుగ నిర్ణయంపై కొన్ని వాదనలు ఉన్నాయి. ఒకప్పుడు కార్తెలను బట్టి రుతు నిర్ణయం జరిగేదట. ఉత్తరాయణ ప్రవేశ కాలంలో.. అంటే... ధనిష్ఠా కార్తెతో ప్రారంభమైన శిశిర రుతువుతో మాఘ పూర్ణిమ నుంచి సంవత్సరం ప్రారంభమయ్యేదని పరిశోధన గ్రంథాలు పేర్కొంటున్నాయి. కృతయుగం వైశాఖ శుద్ధ విదియ నాడు, త్రేతాయుగం కార్తిక శుద్ధ నవమి నాడు, ద్వాపరయుగం శ్రావణ శుద్ధ త్రయోదశి నాడు, ఈ (కలి)యుగం చైత్రశుద్ధపాడ్యమి నాడు ప్రారంభమయ్యాయని ధర్మశాస్త్రాలు పేర్కొంటున్నాయి.

చంద్రుడి గమనం ద్వారా తిథి, నక్షత్రాలను తెలుసుకోవడాన్ని చాంద్రమానం అంటారు. తెలుగువారు దీనినే పాటిస్తారు.

'ఉ' అంటే నక్షత్రం, 'గ' అంటే గమనం.'ఉగ' అంటే.. నక్షత్ర గమనం. 'ఉగాది' అంటే నక్షత్ర గమనాన్ని లెక్కింపు మొదలు పెట్టిన రోజు అని కొందరి అభిప్రాయం. కొన్ని పండుగల విషయంలో తిథి, నక్షత్రాలే ప్రధాన పాత్ర వహిస్తాయని పంచాంగకర్తలు చెబుతారు. ధర్మశాస్త్రాలూ పేర్కొంటున్నాయి. ఉదాహరణకు ఉగాదినే తీసుకుంటే... సూర్యోదయానికి పాడ్యమి ఉంటేనే సంవత్సరాది. మధ్యాహ్నానికి చవితి, నవమి తిథులు ఉంటేనే వినాయక చవితి, శ్రీరామ నవమి. అర్థరాత్రి వేళకు అష్టమి తిథి ఉంటేనే



కృష్ణాష్టమి.

ఉగాది పర్వానికి పౌరాణిక, చారిత్రక, సామాజిక పరంగా అనేక విశిష్టతలు ఉన్నాయి. సోమకుడనే దానవుడు అపహరించిన వేదాలను కాపాడేందుకు శ్రీ మహావిష్ణువు చైత్ర శుద్ధ పాడ్యమి నాడే మత్స్యావతారం దాల్చాడని ఐతిహ్యం. శ్రీరామచంద్రుడు, ధర్మరాజు,మహావీరుడు విక్రమాదిత్యుడు, శాలివాహనుడు చైత్ర శుద్ధ పాడ్యమి నాడే పట్టాభిషిక్తులయ్యారు.

ఉగాది పచ్చడి సేవనం కేవలం మొక్కుబడి కాకూడదంటారు పెద్దలు. ఇందులోని ఆరు రుచులతో మానవ జీవితం ముడిపడి ఉంది. కష్ట సుఖాలను, సుఖదుఃఖాలను ఒకేలా స్వీకరించాలని ఆ షడ్రుచుల ప్రసాదం చెబుతోంది. ప్రధానంగా తీయదనం విజయానికి, చేదును పరాజయాది అపఖ్యాతులకు ప్రతీకలుగా చెబుతారు. అంతేకాదు. ఇందులో వైద్య అంశాలు, ఆరోగ్య రహస్యం కూడా ఇమిడి ఉంది. షడ్రుచుల ప్రసాదం వ్యాధి నిరోధకశక్తిని పెంచుతుందని వైద్యశాస్త్రం పేర్కొంటోంది. ఉగాది నుంచి చైత్రపూర్ణిమ వరకు దీనిని సేవించడం వలన సంవత్సరమంతా ఎలాంటి అనారోగ్య లక్షణాలు పొడచూపవని, వాతపిత్త శ్లేష్మాలవలన కలిగే దోషాలు తొలగిపోతాయని ఆయుర్వేదం పేర్కొంటోంది 'శతాయుష్యం వజ్రదేహం దదాత్యర్థం సుఖానిచ/సర్వారిష్ట వినాశంచ నింబకందళ భక్షణమ్' (వజ్రసమానమైన దేహం, దీర్ఘాయుష్షు లభిస్తాయి.





# ...్యం... అదే ఉగాది సారం

సర్వ అభీష్టాలు తొలగిపోతాయి.) అనీ చెబుతోంది. వేపపూత పచ్చడిని ఆరగించడం సకల అరిష్టాలకు విరుగుడు ('సర్వ అరిష్ట వినాశయ నింబకందళ భక్షణం') అని, 'త్వామష్ఠ శోక నరాభీష్ట,మధుమాస సముద్భవ/నిబామి శోక సంతప్తాం మమశోకం సదాకురు'(మధుమాసంలో పుట్టి శోకబాధలను దరిచేరనివ్వని వేప కుసుమమా! నన్నెల్లప్పుడు శోకరహితుడిని చెయ్యి) అనే శ్లోకాన్ని పఠిస్తూ ఉగాది పచ్చడిని స్వీకరించాలని శాస్త్రవచనం.

ఈ ప్రసాదం తయారీలో వినియోగించే ప్రతి పదార్థానికి ఒక ప్రత్యేకత ఉందని వాటి వినియోగంలో తెలుస్తుంది. ఉదాహరణకు, బెల్లం-వేప కలిపి తినడం వల్ల దేహం వజ్ర సమం అవుతుందట. సంవత్సరానికి ఒకసారి- ఉగాది నాడు తీసుకునే వేప ప్రసాదం వల్ల ఏడాదంతా వ్యాధులు రావా? అని సందేహం వెలిబుచ్చేవారికి శాస్త్రం సమాధానం చెప్పింది. చైత్రశుద్ధపాడ్యమి నుంచి నవమి వరకు (వసంత నవ రాత్రులు) ఉప్పు,కారం, వగరు, చేదు, పులుపు, తీపి రుచులు కలగలసిన పచ్చడి తినడం ఆరోగ్యానికి ఎంతో మేలు అని శాస్త్రాలు చెబుతున్నాయి. గతంలో చైత్ర శుద్ధ పాడ్యమి నుంచి పౌర్ణమి వరకు దీనిని సేవించేవారట.

కొత్త సంవత్సరంలోని పరిణామాలను (గ్రహాల కదలికలు, సంచారం, శుభాశుభ ఫలితాలు) తెలుసుకొనేందుకు పంచాంగ శ్రవణం చేస్తారు. తిథి,వార, నక్షత్ర, యోగ, కరణాలను పంచాంగం అంటారు. ఇవి పంచబ్రహ్మల సృష్టి అని శాస్త్ర వచనం.

**'తిథి ప్రోక్తం మనుబ్రహ్మ వారస్య మయసంభవం నక్షత్రం త్వష్ట రూపంచ శిల్పయోగం తదైవచ దైవజ్ఞం కరణం చైవ ఇత్యేతత్ అంగలక్షణం'**

-మనుబ్రహ్మ తిథిని, మయబ్రహ్మ వారాన్ని, త్వష్టబ్రహ్మ నక్షత్రాన్ని, శిల్పి బ్రహ్మ యోగాన్ని, విశ్వజ్ఞ బ్రహ్మ కరణాన్ని సృష్టించారని శాస్త్రం. వీటిని దేవతా స్వరూపాలుగా సంభావించి నిత్యం తలచుకోవడం కాలదేవతాశక్తిని ఆరాధించడమేనని ఆధ్యాత్మికవేత్తలు చెబుతారు. 'శ్రీకళ్యాణగుణావహం రిపుహరం దుస్వప్న దోషాపహం/గంగాస్నాన విశేష పుణ్యఫలదం గోదాన తుల్యం నృణాం/ఆయుర్వృద్ధి దముత్తమం శుభకరం సంతాన సంప్రత్ప్రదం/నానాకర్మ సుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతామ్' (పంచాంగ శ్రవణం వలన సంపదలు కలిగి సద్గుణాలు అలవడతాయి. శత్రువులు నశిస్తారు. చెడు కలలు తొలగిపోతాయి. గంగా స్నాన, గోదాన ఫలితం లభిస్తుంది. ఆయుష్షు పెరుగుతుంది. సంతానం కలుగుతుంది. అంటే వంశాభివృద్ధి సంప్రాప్తిస్తుంది) అని 'పంచాగ' శ్రవణం విశిష్టతను శ్లాఘించారు.

నవనాయకుల గణన ద్వారా సంవత్సర ఫలితాలను మదింపు చేస్తారు. అంటే.. రాజు, మంత్రి, సేనాధిపతి, సస్యాధిపతి, ధాన్యాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతి, రసాధిపతి, నీరసాధిపతి. అందించే ఫలాలను, శుభాశుభ ఫలితాలు, లాభనష్టాలు, కష్టసుఖాలు, సంఘటనలు లాంటివి చెబుతారు. రాశి ఫలాలను తెలుసుకోవడం ద్వారా వాటిని ముందే అవగాహన చేసుకొని కార్యక్రమాలు, కార్యాచరణను రూపొందించుకొని విజయపథంలో సాగిపోవాలన్నది పంచాంగ శ్రవణంలోని అంతరార్థమని చెబుతారు.


**కవిసమ్మేళనాలు**

ఉగాది నాడు పంచాంగ శ్రవణంతో పాటు కవిసమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ పెద్ద ముచ్చట. ఎందరో ప్రసిద్ధ కవులు ఆ 'సమ్మేళనాల'లో వసంత రుతుశోభను ఆహ్లాదంగా, వైభవోపేతంగా ఆవిష్కరించేవారు. కేవలం తమ కవితా ప్రతిభను ప్రదర్శించడమే కాకుండా తమ కవితలలో సమకాలీన సమస్యలను ప్రస్తావిస్తూ, వాటి పరిష్కారానికి సూచనలు చేస్తూ, సమసమాజ, ఆదర్శ సమాజ కాంక్షను వ్యక్తీకరిస్తారు.

ఈ పండుగను ప్రధానంగా తెలుగు రాష్ట్రాలు, మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాలలో ప్రత్యేకంగా జరుపుకుంటారు. తెలుగు, కన్నడ, మరాఠీయులకు తొలిపండుగ. చాంద్రమానం రీత్యా ఇది సర్వప్రథమైన రోజు. రెండు తెలుగు రాష్ట్రాలు, కర్ణాటకలో ఉగాదిగా, మహారాష్ట్రలో 'గుడిపాడ్వా'గా, తమిళులు 'పుత్తాండ'గా, మలయాళీలు 'విషు', బెంగాలీలు 'పొయ్‌లా బైశాఖ్, సిక్కులు 'వైశాఖీ'అనీ పేరుతో... ఇలా వివిధ ప్రాంతాల వారు సంవత్సరాదిని జరుపుకుంటారు.


**తిరుమలేశుడి ఆస్థానోత్సవం**

తిరుమలలోని శ్రీనివాసుడికి నిర్వహించే ప్రధాన ఉత్సవాలలో 'ఉగాది ఆస్థానం' ఒకటి. ఆలయ కార్యక్రమాలు, ఉత్సవాలు ఉగాది నుంచే ప్రారంభమవుతాయి. ఆ రోజు సాయంవేళలో భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామి దివ్యమంగళరూపంతో మాడవీథుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనం అనుగ్రహిస్తారు. ఇది నలభయ్ రోజుల పాటు.. అంటే వైశాఖ శుద్ధ దశమి వరకు కొనసాగుతుంది.




**డా॥ అరవల్లి జగన్నాథస్వామి**

సీనియర్ జర్నలిస్ట్




# ఈ ఉగాదికి ఆశిద్దాం

అనాదిగా వస్తున్న బంధాలను అనుబంధాలను
పక్కకు జరుపుతున్న నేటితరం
వసంతలక్ష్మిని స్వాగతిస్తుందని ఆశిద్దాం..

డబ్బు వ్యామోహంలో తూగుతున్న సమాజం
సంప్రదాయాలనూ మరువకుండా
మధుమాసపు సంబరాల్ని జరుపుతుందని ఆశిద్దాం..

స్విగ్గి, జొమాటలను ఆరగిస్తున్న యువతరం
ప్రకృతి అందిస్తున్న షడ్రుచులనూ స్వీకరిస్తుందని ఆశిద్దాం..

కృత్రిమ పెర్ఫ్యూమ్‌లను వాడే సమూహం
ప్రకృతి నుంచి వచ్చే మల్లె, జాజి ఘుమ
ఘుమల పరిమళాలనూ అనుభవిస్తుంది ఆశిద్దాం..

అపార్ట్మెంట్ కల్చర్‌తో ముందుకు సాగుతున్న ఈ తరం
రుతువులలోని వెన్నెల రాత్రులనూ వీక్షించగలదని ఆశిద్దాం..


పంచాంగం క్యాలండర్ మరుస్తున్న ఈ రోజుల్లో పండుగల
ఆత్మీయ్య అంతరార్ధాన్నీ ఆలింగనం చేసుకోగలరని ఆశిద్దాం

అన్ని ఫలాలను అందిస్తున్న ప్రకృతి ఆకృతిలోని
సంపదను అందరు ఆస్వాదిస్తారని ఆశిస్తూ
ఈ ఉగాదికి స్వాగతం సుస్వాగతం



చివుకుల వాసుదేవమూర్తి
9849651444




SURYA
A journey of brilliance completes
50+
Years
SINCE 1973
Surya Roshni has been a beacon of excellence,
illuminating lives with innovation and quality.
Here's to 50+ years of brilliance, and to many more years of lighting up the future together!
LIGHTING | FANS | APPLIANCES | WATER PUMPS | STEEL PIPES | PVC PIPES
I am SURYA | 50 YEARS OF TRUST | DURABLE PRODUCTS | ASSURED QUALITY
SURYA ROSHNI LIMITED | www.surya.co.in | surya surya_roshni surya.roshni surya-roshni
Email: info@surya.in Tel.: +91-11-47108000



తెలుగు సాహిత్యం వరకు 'పేరడీ' అనగానే మొదట గుర్తుకొచ్చే వారిలో ఒకరు మాచిరాజు దేవీప్రసాద్. ఇది మన సాహిత్యంలో అరుదుగా కనిపించే ప్రక్రియ. అసలు పేరడీ అంటే ఏమిటో, ఎన్ని రకాలో మాచిరాజే ఒక వ్యాసం రాసుకున్నారు. మాచిరాజుతో పాటు జలసూత్రం రుక్మిణీ నాథ శాస్త్రి, ఇటీవలి కాలంలో శ్రీరమణ, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు వంటివారు ఆ ప్రక్రియను సుసంపన్న చేసినవారనే అనాలి. ఇదొక అధిక్షేపణ ప్రక్రియ అంటారు కొందరు. వెక్కిరించడం అంటారు ఇంకొందరు. ఎవరు ఏమన్నా, పేరడీస్టు తీసుకున్న పద్యం, వచనం ఏదైనా అది ప్రసిద్ధమైనదన్న వాస్తవం మరొకసారి రుజువు అవుతూ ఉంటుంది. అలా అందరి నోళ్లలోనూ నానిన పద్యాన్నీ, గద్య భాగాన్నీ తీసుకుని, ఒక సమకాలీన సమస్య మీద పేరడీ రాస్తారు. కాబట్టి ఇది వెక్కిరింతతోపాటు, మూలాన్ని మరింత గౌరవించడం కూడా ఉంటుంది. చమత్కారం ఇందులో తొణికిసలాడుతూ ఉంటుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. 'సాంబారులో స్నానిస్తున్న ఇడ్లీ సుందరి' అని జరుక్ పలికినా, 'ప్రక్కన పెట్టిన రోలర్ కాదోయ్/దానిని గుద్దిన బండ్లెన్నీ' అని మాచిరాజు ప్రశ్నించినా చమత్కారంతోనే.

# కొంటె భాషతో భావాలను

తెలుగులో పేరడీ ప్రక్రియను చేపట్టి సుసంపన్నం చేసిన రచయిత మాచిరాజు దేవీప్రసాద్. ఆయన 1922 మార్చిలో చీరాల తాలూకా సంతరావూరు గ్రామంలో జన్మించారని చెబుతారు. ఆయన విద్యార్థి దశ నుండి పేరడీలు రాసేవాడు. ఆయన పేరడీలు (1939-52) మధ్య కాలంలో తెలుగులో ప్రసిద్ధమైన భారతి, కృష్ణాపత్రిక, ఆంధ్రపత్రిక వంటి వాటిలో విరివిగా ప్రచురితమయ్యాయి. పేరడీల ద్వారా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నందున ప్రభుత్వోద్యోగంలో ప్రమోషన్ రానందున ఉద్యోగం వదలి హనుమ కొండలో 'భూమాతా ఎరువుల డిపో' పేరుతో వ్యాపారం చేశాడు.

పేరడీస్టుకి మూలం మీద చాలా పట్టు ఉండాలని పేరడీలను చూస్తే అర్థమవుతుంది. ఈ ప్రక్రియను వికటకవిత్వం అనొచ్చనంటారు మాచిరాజు. అలా అని అదే సార్థక నామమన్నా ఆయనకు అంగీకారం కాలేదు. మరొక స్వతంత్ర రచనతో అన్యోన్య మైత్రి కలది అని కూడా వ్యాఖ్యానించారు. కానీ వికట కవిత్వానికి మన సంప్రదాయంలో సభా మర్యాద లేదని తేల్చారు. వెర్బల్ పేరడీ, స్టయిల్ పేరడీల గురించి కూడా ఆయనే వివరించారు. మరికొన్ని రకాలు కూడా ఉన్నాయి. పేరడీ పద్యానికో, గద్యానికో పరిమితం కాదు. ఇతర ప్రక్రియలలోను ఉంది.

'పద, పాద నియమాలతో విపరీతార్థ సాధనం చేయడం పేరడీ లక్ష్యం అని ఆయన అభిప్రాయం. విశ్వనాథ, శ్రీశ్రీ, శివశంకరశాస్త్రి, నాయని సుబ్బారావు మొదలైన వారి కవిత్వంపై పేరడీలు రాసేవాడు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవకతవకలపై అధిక్షేపాత్మకంగా పేరడీలు రాశాడు.

జీవితంలో వచ్చే కష్టనష్టాలు, ఒడుదుడుకులకు బెదిరిపోకుండా చిరునవ్వుతో వాటిని అధిగమించాలన్నది ఆయన సిద్ధాంతం. సాహిత్యరంగంలో, జీవితంలోనూ తనది విదూషక పాత్ర అనే వాడని దేవీప్రసాద్ పేరడీలకు పరిచయ వాక్యాల్లో బూదరాజు రాధాకృష్ణ (1986) పేర్కొన్నాడు. జీవితంలో విషాదాన్ని చూసి భీరువుగా కుమిలిపోకుండా నవ్వుకున్నాడు. దేవీప్రసాద్ ఎంతటివాడినైనా విమర్శించేందుకు వెనుకాడలేదు. విశ్వనాథను విమర్శిస్తే, "ఎంత బాగా వెక్కిరించావురా" అని ఆ ధిషణాహంకారి మెచ్చుకున్నారట.

దేవీప్రసాద్ కొంతకాలం ఓ పద్ధతిని పాటించాడట. "తనతో మాట్లాడితే నవ్వి పొట్ట పగిలి పోవచ్చనే తెలిసి మాట్లాడుతున్నానని" హామీని లిఖిత పూర్వకంగా 'ససాక్షి'కంగా ఇస్తే తప్ప మాట్లాడేవారు కాదట అని పేరడీలకు పరిచయ వాక్యాలు రాసిన డా॥బూదరాజు రాధాకృష్ణ పేర్కొన్నాడు.

దేవీప్రసాద్ "పేరడీ అంటే ఒక్క ముక్కలో వికటకవిత్వంగా చెప్పవచ్చునన్నాడు. వికటకవిత్వం అనేది పేరడీకి సమానార్థకం కాదు. వికటకవిత్వానికి అర్థం విస్తృతమైంది. హాస్యం, వ్యంగ్యం, దూషణ, ఆభాస, చమత్కారం ప్రధానంగా గల ప్రతి కవిత్వం వికటకవిత్వమే. వికటకవి పరకాయ ప్రవేశం చేస్తాడు. ఒక్కొక్క కవిని పేరడీ చేస్తున్నప్పుడు వికటకవి కూడా ఒక్కొక్కరిలా కనిపిస్తాడు. "ఒక సూర్యుడు సమస్త జీవులకు తానొక్కడై తోచినట్లు." శ్రీశ్రీ దేవీప్రసాదుకి గొప్ప అభిమాని. శ్రీశ్రీ 'నిజంగానే' అనే కవితలో "దానవత్వం నశించడం, మానవత్వం జయించడం

పేరడీస్టుకి మూలం మీద చాలా పట్టు ఉండాలని పేరడీలను చూస్తే అర్థమవుతుంది. ఈ ప్రక్రియను వికటకవిత్వం అనొచ్చనంటారు మాచిరాజు. అలా అని అదే సార్థక నామమన్నా ఆయనకు అంగీకారం కాలేదు. మరొక స్వతంత్ర రచనతో అన్యోన్న మైత్రి కలది అని కూడా వ్యాఖ్యానించారు. కానీ వికట కవిత్వానికి మన సంప్రదాయంలో సభా మర్యాద లేదని తేల్చారు. వెర్బల్ పేరడీ, స్టయిల్ పేరడీల గురించి కూడా ఆయనే వివరించారు. మరికొన్ని రకాలు కూడా ఉన్నాయి. పేరడీ పద్యానికో, గద్యానికో పరిమితం కాదు. ఇతర ప్రక్రియలలోను ఉంది.

# ఆడించే గారడీ.. పేరడీ

నిజంగా జరుగుతుందా?" అంటూ సామాజిక స్థితిగతుల దృష్టితో చెప్పిన గొప్ప గేయం.

*"నిజంగానే నిఖిల లోకం*
*నిండు హర్షం వహిస్తుందా*
*మానవాళికి నిజంగానే*
*మంచి కాలం రహిస్తుందా!"*

అంటూ మంచిరోజులొస్తాయా! అనే భావాన్ని శ్రీశ్రీ ఆవేదనతో రాస్తే, దేవీప్రసాదు పేరడీ చేయడానికి ఒక సంఘటనను ఆధారం చేసుకున్నాడు. ఆయన మద్రాసులో విద్యార్థిగా ఉన్నప్పుడు అరవవాళ్లు నడిపే మెస్‌లో భోజనం చేసేవాడు. తెలుగు భోజనం కోసం ఎదురు చూస్తూ ఉండేవాడు. తెలుగువాళ్ల కోసం ఎదురుచూస్తూ ఉండేవాడు. తెలుగువాళ్ల కోసం 'ఆంధ్రామెస్' తెరుస్తారనే వార్త ఎవరో చెప్పారు. దేవీప్రసాదుకి మద్రాసులో 'ఆంధ్రామెస్' తెరవడం అనేది ఆశ్చర్యంగా అనిపించింది. వెంటనే శ్రీశ్రీ 'నిజంగానే' కవిత గుర్తొచ్చింది. దాన్ని 'ఆంధ్రామెస్' పేరుతో పేరడీ చేశాడు.

***"నిజంగానే నిఖిల ఆంధ్రం / నిండు హర్షం వస్తుందా / భోజనానికి నిజంగానే / భోగకాలం రహిస్తుందా! / నిజంగానే నిజంగానే / నిఖిల ఆంధ్రం హర్షిస్తుందా / తినకముందే మొహం మొత్తే / మోహన్‌దాల్ నశిస్తుందా!"***– అన్ని చేశాడు.

శ్రీశ్రీ మహాప్రస్థానంలో దేశచరిత్రలు గొప్ప కవిత. ఇది ధనికస్వామ్య వ్యవస్థను ధిక్కరించిన గేయం.

***"ఏ దేశ చరిత్ర చూసినా***
***ఏమున్నది గర్వకారణం***
***నరజాతి చరిత్ర సమస్తం***
***పరపీడన పరాయణత్వం"***

అంటూ శ్రీశ్రీ చారిత్రక పరిణామాన్నీ, దోపిడీ వ్యవస్థలో నలిగిపోయిన బానిసల స్థితినీ "దాచేస్తే దాగని సత్యం" అన్నాడు. ఈ గేయానికి తేలికైన వస్తువును తీసుకొని దేవీ ప్రసాద్

**"ఏ రోడ్డు చరిత్ర చూసినా**
**ఏమున్నది గర్వకారణం**
**రహదార్ల చరిత్ర సమస్తం**
**ధూళి, దూసర్ పరిణ్యస్తం"** – అని పేరడీ చేశాడు.

'కచేరీ కథనం' ఖండికలో మాతృభాషలో పరిపాలన జరగాలంటే ప్రభుత్వ వ్యవహారాలను ప్రభుత్వోద్యోగులు లేఖల ద్వారా ఎలా నడుపుతారో అధిక్షేపాత్మకంగా చూపించారు. లేఖలకు సకాలంలో సమాధానమివ్వక పోవడానికీ, ఆలస్యానికి గల కారణాలు తెలుపుతూ "పక్కన మావిడిపుంతలో ఉన్న కోయిలే కారణం అవడం, కోయిలంటే ఎవరు? స్త్రీయా, పురుషుడా అని చిత్రపటం గీసి చూపుడు అని ఆజ్ఞ రావడం మొదలైన అంశాలు చెప్పి, కాలయాపనతో ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు కాకుండా ఎలా ఆగిపోతాయో హాస్యస్ఫోరకంగా చిత్రించారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఏర్పడిన కాగితపు కరువు గురించి చెపుతూ, కాగితాల పొదుపు చేయాలనీ, అదెలా అసాధ్యమో చెప్పేందుకు పేరడీ రచన చేసి చూపించాడు.

***"లేవు లేవింక కాగితాల్లేవు లేవు***
***బిల్లుకయిన, అంటించు లేబిల్లుకైన***
***నోటుకైనను, ప్రాంసరీ నోటుకైన***
***లార్డులాంటి మా నోటీసు బోర్డుకైన***

***సరుకు దేశాన పూర్ణాను స్వారమయ్యె***
***అంటె అడుగు మన గవర్నమెంటు స్టోరు***
***అయ్యాయో! లేదు చిన్న ముక్కైన మంత్రి***
***సెలవు రాయ ప్రధాని రిజైను చేయ"***

కాగితాల కొరతను చమత్కారంగా అధిక్షేపించాడు. "నోటుకైన ప్రాంసరీ నోటుకైన" దొరుకుట లేదన్నాడు. మంత్రిగారి 'సెలవు చీటి రాసేందుకు, ప్రధాని రిజైన్ చేసేందుకు కూడా పేపరు కొరతగా ఉందనటంలో అధిక్షేపాత్మక ధోరణి హాస్యస్ఫోరకంగా ఉంది.


దేవీ ప్రసాద్ వ్యక్తిత్వం విశిష్టమైంది. ఆయన మద్రాసులో విద్యార్థిగా ఉన్నప్పటి నుండి, ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్నప్పటి నుంచీ ఒక విలక్షణత కనిపిస్తుంది. ఆ విలక్షణత కనిపిస్తుంది. ఆ విలక్షణతే ఆయనను పేరడీ కవిగా నిలబెట్టిందనిపిస్తుంది.

కొన్ని ఉదాహరణలు:

పేరడిస్టుని బాగా విసిగించిన సందర్భాలు, వస్తువులు ఉంటే వాటి మీద కూడా పేరడీ రాస్తారు. 'మా వాహనం' అన్న పేరడీలో ఇలా అన్నారు, ***'ఆ కనపేడి మేము కొన్నట్టి కాదు/కాస్త పెట్రోలు అందితే కదిలిపోవు/ కదమ క్రొంగొత్త కార్త వేగాలు మించు/ కాని స్టార్టవన్ ఒక్కరగంట పట్టు'.***'తడాఖా' అన్న పేరడీలో వైద్యుడిని వెక్కిరిస్తారు. ఇలా, ***'ఇంటి యేర్మన్నా నుస్తి యొక్కింత జేయ/ అసలు ఇంటికింజక్షనీయాలి అనును'.*** మాచిరాజు పేరడీలలో 'రహదార్లు' కి బాగా ఖ్యాతి ఉంది. శ్రీశ్రీ దేశచరిత్రలకు ఇది పేరడీ. అందులో మొదటి పేరడి ఏ రోడ్డు చరిత్ర చూసినా ఎక్కువ మంది చెబుతారు. కానీ ఇంకొన్ని కూడా ఆ పేరడీలో చమత్కారంతో తొణికిసలాడేవీ ఉన్నాయి. ***'పెనుదారులు కాలిబాటలను/సామంతులుగా కావించెను/ హైరోడ్డులు అశోకుళ్లై / చరిత్రమున ప్రసిద్ధికెక్కెను'*** అనే పేరడీ అందులో ఒకటి. మరొకటి, ***'ఒక కారును వేరొక కారూ/ ఒక బస్సును వేరొక లారీ/ చుంబించితే ఆ క్షణమందున/ రూల్సన్నీ దాగును యెచ్చట'.***

దేవీప్రసాద్ పేరడీ కవిగా మారడం విచిత్రంగా ఉంది. ఆయన బాల్యంలో సంస్కృతం నేర్చుకుని తెలుగు పద బంధాలను ఒప్పచెప్పేవాడు. అవ్యాకృత ప్రయోగాలను, వైరి సమాసాలను, సమకాలిక సాహిత్యంలోంచి వెలికి తెస్తుండేవాడు. అతడు కలం పట్టే నాటికి తెలుగు సాహిత్యం ఒకవైపు కవితా ప్రవాహంలో కొట్టుకపోతుంటే, మరోవైపు ప్రణయ కవితోన్మాదంలో తలకిందులయిపోతుండేది. మరోవైపు శ్రీశ్రీ అభ్యుదయ కవితా ధోరణి అప్పుడే ఆరంభమైంది. దేవీప్రసాద్ మద్రాసులో బియస్సి చదివే రోజుల్లో తెలుగు సాహిత్యంలో సాంబారు లాగా మిశ్రపాకంగా మారుతుందని గోలపెట్టేవాడు. రాను రాను ఆయనకు ఆశుకవిత్వమన్నా, ప్రణయకవిత్వమన్నా మొహం మొత్తింది. సమకాలిక భాకవులు ఎన్ని విధాల మిశ్ర సమాసాలు వాడేవారో, ఎవరెవరు ఎలాంటి వైరి సమాసాలు ప్రయోగించేవారో, ఎవ్వరు అడక్కుండానే పుట సంఖ్యతో సహా చెప్పేవాడు. అప్పటి మద్రాసులో 'అరవ తెలుగు వాతావరణం' కలుషితంగా ఉండేది. రెండో ప్రపంచ యుద్ధ కారణంగా వచ్చిన కాగితం కరువు, నిష్కారణ యుద్ధ సన్నాహాలు ప్రమాదభరితంగా ఉన్నా, ఒక కొలిక్కిరాని ప్రభుత్వ పరిపాలనా పద్ధతులు దేవీప్రసాద్‌ను పేరడీ కవిగా చేశాయని డా॥ బూదరాజు రాధాకృష్ణ పేర్కొన్నారు. మాచిరాజు దేవీప్రసాద్ ఆధునిక తెలుగు సాహిత్యంలో పేరడీ ప్రక్రియను ప్రచారంలోకి తెచ్చారనేది అక్షర సత్యం.

*'ఏ గీతం ఏ కాలంలో*
*సాధించినదీ పరిపూర్ణం?*
*ఏ 'జలసూత్రం', ఏ 'కలవింకం'*
*చూపించింది యీ వికట కవిత్వం?*
*ఎగతాళుల యీ ప్రతిబింబం,*
*ఈ భావం, ఈ కిష్కింధం,*
*ఈ భాష్యం ఈ బాంధవ్యం?* (రహదార్లు)




**డా॥పి.వి.సుబ్బారావు**
**9849177594, రిటైర్డ్ ప్రొఫెసర్**

# మొగ్గ నుంచి పు
# తెలుగు భాష, లి

మన మాతృభాష తెలుగు ప్రాకృతం నుంచి పురుడు పోసుకుంటే, మన లిపి మూలాలు బ్రాహ్మి లిపిలో ఉన్నాయి. మన చరిత్రతో పాటుగా భారత చరిత్ర దేశంలో జనపదాలు ఆవిర్భవించిన చారిత్రక యుగం తొలినాళ్లలో అంటే దాదాపు సాధారణ శకం పూర్వం 7, 8 శతాబ్దాల్లో మొదలైంది. తెలుగు చరిత్ర అస్మక, ఆంధ్ర జనపదాల ఆవిర్భావం నుంచి ఆరంభమైంది. ఈ జనపదాల తర్వాత నంద, మౌర్య సామ్రాజ్యాల రాజులు పరిపాలించారు. మౌర్య సామ్రాజ్య పతనానంతరం శాతవాహన రాజులకు ముందు కోటిలింగాల నుంచి గోబద, నారన, కంవయస, సిరివయస, సామగోప రాజులు పరిపాలించారు. కోటిలింగాల నుంచి సామగోప రాజుల పాలన దాదాపు సా.శ. 230లో ముగిసింది. ఉజ్వలమైన శాతవాహన చక్రవర్తుల పాలన సా.శ.పూ.1వ శతాబ్దంలో మొదలైంది. శాతవాహనుల తర్వాత ఇక్ష్వాకు, విష్ణుకుండిన, బాదామి చాళుక్య, రాష్ట్రకూట, కల్యాణ చాళుక్య, చివరిగా కాకతీయ రాజులు, తదితరులు విజయవంతంగా పరిపాలించారు.

**మౌర్యుల శాసనాలు**


**మన ప్రాంతంలో తొలి శాసనాలు మౌర్యుల కాలంలో జారీ అయ్యాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి:**

1. 1928లో కర్నూలు జిల్లాలోని ఎర్రగుడిలో అశోకుని అతి పెద్ద రాతి శాసనాన్ని ఘోష్ కనుగొన్నారు (ఫొటో.1). రాతి శాసనం బ్రాహ్మి లిపిలో ప్రాకృత భాషలో ఉంది. సిర్కార్ దీని గురించిన వివరాలను ఎపిగ్రాఫియా యిండికా 1957–1958 సంచికలో ముద్రించింది. ఈ రాతి శాసనం సా.శ.పూ. 244–245 మధ్య కాలంలో రూపొందింది.

**మన ప్రాంతంలో ఇదే తరహా లిపి, భాషలో మరో రెండు చిన్న శాసనాలు ఉన్నాయి. అవి:**

2.కర్నూలు జిల్లా, పత్తికొండ సమీపంలో రాజులమందగిరిలో శాసనం.

3. గుంటూరులోని పురావస్తు ప్రదర్శనశాలలో అమరావతి స్తంభంపై శాసనం.



1

**మౌర్యుల బాటలో శాతవాహనుల శాసనాలు**

1. శాతకర్ణి కుమారుడు యువరాజు హకుశ్రీ శాసనం కరీంనగర్ జిల్లా, కోటిలింగాల సమీపంలో ముక్కట్రావుపేటలో బైటపడింది. (ఫొటో.2)

2. యువరాజు హకుశ్రీ శాసనం పెద్దపల్లి జిల్లా, గట్టుసింగారంలో వెలుగులోకి వచ్చింది.(ఫొటో:3)

3. ఫణిగిరిలో వశిష్టపుత్ర శాతకర్ణి శాసనం.

4. నాగార్జునకొండలో విజయశాతకర్ణి శాసనం, శాతవాహన కాలంనాటి రాజుల పేర్లు లేని రెండు శాసనాలు చేబ్రోలు, ఘంటసాలలో బైటపడ్డాయి.


ఈ శాసనాలన్నీ కూడా బ్రాహ్మి లిపిలో, ప్రాకృత భాషలో ఉన్నాయి.

అశోకుని కాలం నాటి చిన్న, పెద్ద, స్తంభంపై వాటితో కలుపుకొని దాదాపు అన్ని శాసనాలు బ్రాహ్మి లిపిలో, ప్రాకృత భాషలో ఉన్నాయి. కానీ వాయవ్య భారత్‌లో కొన్ని శాసనాలు ఖరోష్టి లిపిలో ఉన్నాయి.



2

**ముక్కట్రావుపేటలో లభ్యమైన శాతవాహన యువరాజు హకుశ్రీ శాసనం. ఇది కరీంనగర్‌లో పురావస్తు ప్రదర్శనశాలలో ఉంది.**



3

**నేటి పెద్దపల్లి జిల్లాలోని మారుమూల ప్రాంతంలో శాతవాహన యువరాజు హకుశ్రీకి చెందిన గట్టుసింగారం శాసనం భాగాలు. అక్కడికి వెళ్లడానికి సరైన రోడ్డు కానీ రవాణా సౌకర్యం కానీ లేకపోవడంతో, నేను ఓ ట్రాక్టర్ వెనుకాల కూర్చొని గంటల తరబడి ప్రయాణించి అక్కడికి చేరుకున్నాను. అక్కడ హకుశ్రీ శాసనానికి తోడు కొండరాతిపై రాతితో చెక్కిన చిత్రాలు ఉన్నాయి. యువరాజు హకుశ్రీ చిత్రం ఇతర శాతవాహన రాజుల చిత్రాలతో పాటుగా నాసిక్ గుహల్లో బైటపడింది.**

కోటిలింగాలలో లభించిన మొదటి శాతవాహనులు, శాతవాహన కాలం నాటి నాణేలు ప్రాకృత భాషలో ఉన్నాయి. సిరి, రానో, పుతస, గోతమి, వసిటి లాంటి పదాలు అందుకు తార్కాణంగా నిలిచాయి. వాటికి సరిసమానమైన సంస్కృత పదాలుగా శ్రీ, రాజ్ఞో, పుత్రస్య, గౌతమి, వశిష్టి ఉన్నాయి. వీటిలో కొన్ని పదాలు కింద ఉన్న ఫొటోలోని నాణేలపై ముద్రించి ఉన్నాయి:



**సిరి అనే పదం మకుటంగా ముద్రితమైన తొలి శాతవాహన రాజు నారాన కాలంనాటి నాణెం.**



**రానో అనే పదం మకుటంగా సమగోప కాలం నాటి నాణెం.**

## ...వ్వు దాకా..
# ...పి పరిణామక్రమం



**పుడమవి బొమ్మతో వెండి నాణెం. ఎడమ వైపు – నాణెంపై బొమ్మ సిరి పుడుమవిస. కుడి వైపు – తిరుపుడమవిష. నాణెనికి బొమ్మ ఉన్న చోట అక్షరాలు ప్రాకృత భాషలో, బొరుసు ఉన్న చోట అక్షరాలు పురాతనమైన తెలుగు భాషలో ఉన్నాయి. వెండి నాణేలకు ఇరువైపులా కొన్ని అక్షరాలైతే బొమ్మలో ఒక రకంగా బొరుసులో మరో రకంగా ముద్రించి ఉన్నాయి.**

ఆఖరికి శాతవాహన రాజుల పేర్లు సైతం ప్రాకృత భాషలో ఉండటం ఆశ్చర్యకరం. ఉదాహరణకు గోతమి అంటే గౌతమి, కోసిక అంటే కౌశిక, రుద అంటే రుద్ర, ఖద అంటే స్కంధ.




**రానో పేరిట గౌతమీపుత్ర శాతకర్ణి నాణెం.**

పుడమవి రాజులందరి పేర్లు పుడమవి అయితే శాతవాహన సామ్రాజ్యంలో చివరి రాజు మాత్రం పులమవి అనే తెలుగు పేరుతో ప్రాచుర్యం పొందాడు.



**వసిస్టిపుత్ర – వసిటి, పుతస నాణెం.**



**పెద్దబంకూరు నుంచి శాతవాహన సామ్రాజ్యానికి చివరి రాజు పులమవి నాణెం.**

అన్ని భారతీయ లిపులకు మూలాధారమైన బ్రాహ్మి లిపిలో అచ్చులు, హల్లులను కలుపుకొని 40 అక్షరాలు ఉన్నాయి. 56 అక్షరాలతో తెలుగు / కన్నడ లిపి అభివృద్ధి చెందింది. కాకతీయుల పాలన వచ్చేంతవరకు కూడా తెలుగు, కన్నడ భాషలకు ఓ ఉమ్మడి లిపి ఉండేది. ఆ తర్వాత తెలుగు భాష అక్షరాల్లో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. నాణేలు, శాసనాలపై చిత్రాలతో కూడిన వ్యాఖ్యానాలపై జరిపిన అధ్యయనంతో కొత్త అక్షరాలను జోడించిన వైనం వెలుగులోకి వచ్చింది. కల్యాణ చాళుక్యుల నాటికి ఆ జోడింపు ప్రక్రియ పూర్తయ్యింది. ఉదాహరణకు దిగువన కల్యాణ చాళుక్య సామ్రాజ్యానికి చెందిన సత్యాశ్రయ రాజు గురించి ఓ శాసనం ఉంది. ఆయన ఎరివ బెడంగ బిరుదాంకితులు. దిగువ శాసనం, నాణెంపై ఎరివ అనే పదం ఎలా ముద్రితమై ఉన్నదీ గమనించగలరు:



**పై శాసనంలో వ్యాఖ్యానం: శ్రీ మదిరివబెడంగ దేవర.**



**వ్యాఖ్యానం: శ్రీమదిరెవబెడ**





**నాణేనికి బాణం గుర్తు: ఎరివ**

**ఎరివ నామంతో సత్యాశ్రయ నాణెం.**

శాతవాహనుల నాటికి మొగ్గగా ఉన్న తెలుగు భాష చాళుక్యులనాటికి నిండుదనాన్ని సంతరించుకుంది. ఈ సంధి కాలంలో కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వేర్వేరు చోట్లు తెలుగు చోడుల ఏలుబడిలో ఉన్నాయి. తెలుగు చోడుల్లో నెల్లూరు, రేనాటి అని పేరొందిన అనేక శాఖలు ఉన్నాయి.

తెలుగు చోడులకు తమిళ ప్రాంతపు చక్రవర్తులైన చోళులకు ఏ మాత్రం సంబంధం లేదు. తెలుగు చోడుల శాసనాలు అనేక చోట్ల లభించాయి. తెలుగు భాష పరిణామాన్ని ప్రాకృతం నుంచి చూడవచ్చు. మనదేశంలో కనీవినీ ఎరుగని రీతిలో 1913లో నెల్లూరులో 16,586 బంగారునాణేలు బయట పడ్డాయి. వాటిని కృష్ణశాస్త్రి 1917లో అధ్యయనం చేశారు. ఆ నాణేలు తెలుగు చోడులకు చెందినవిగా శాస్త్రి నిగ్గు తేల్చారు. భుజబల, భుజబలవర లాంటి బిరుదాంకితులైన తెలుగు చోడ రాజులు శైలీకృత సింహాన్ని రాచరిక చిహ్నంగా చేసుకున్నారు. ఇక్కడ ఇచ్చిన అలాంటి ఓ నాణెం కుందూరు చోడులకు చెందినది. కుందూరు చోడులు తొలుత కాకతీయులకు యుద్ధం చేశారు. ఆ తర్వాత వారికి సామంతులైనారు. ఈ బంగారు నాణెం కాకతీయుల బంగారు నాణేలను పోలి ఉంటుంది. కానీ నాణెంపై వ్యాఖ్యానం మాత్రం వేరుగా ఉంటుంది. తెలుగు చోడుల బంగారు నాణెంపై రెండు శ్రీలు, నాలుగు పద్మాలు, రెండు కదురుల్లో సూర్య, చంద్రుల చిహ్నాలు ఉంటాయి. వీటితో పాటుగా నాణెంపై భుజబలభవ అని ముద్రించి ఉంచింది. భవ అనేది సంస్కృత పదం. అది మన భాషలోకి సంస్కృత పదాలను ఎంత విరివిగా చేర్చుకున్నదీ ఎత్తి చూపుతున్నది.






**డా॥ దేమె రాజారెడ్డి**
**న్యూరో సర్జన్, అపోలో**



# 'గంగావతరణ' వైతరణి పుణ్యప్రదాయిని

ఒడిశాలోని ఆరు ప్రధాన నదులలో ఒకటైన బై(వై)తరణిలో ఏటా ఫాల్గుణ బహుళ త్రయోదశి (ఈ ఏడాది మార్చి 27న) పుణ్యస్నానాలు చేస్తారు. కావేరి తులాస్నానం, ప్రయాగరాజ్ త్రివేణి మాఘ స్నానం, రథ సప్తమి నాడు కోణార్క్‌లో, రామేశ్వరంలో సముద్రస్నానం, చొల్లంగి అమావాస్య నాటి సముద్రస్నానం, పుష్కరాల్లో నదీ స్నానం కోవకు చెందినదే ఈ బారుణీ స్నానం. జాజీపూర్‌లోని వైతరణీ నది దశాశ్వమేధ ఘాట్ (బారుణీ ఘాట్)లో స్నానం చేయడం గొప్ప సదావకాశంగా ఆ రాష్ట్ర ప్రజలు భావిస్తారు. 'వైతరణి' అంటే గరుడ పురాణంలో వివరించినట్లుగా నరకంలో దాటాల్సిన నదిగా భయపడనవసరంలేదు. సాక్షాత్తు గంగ భూమి మీద వైతరణిగా ఏర్పడిందన్న ఐతిహ్యమే ఇందుకు తార్కాణం. పైగా ఈ నదిలో స్నానమాచరించడం వల్ల నరకలోకంలోని వైతరణీ నది దాటాల్సిన పనిలేదని కూడా అంటారు.

ఈ నదీ ప్రాంతం ఆ రాష్ట్ర సనాతన సంస్కృతితో విలసిల్లుతున్న పుణ్య ప్రదేశం. ఈ నది ప్రవహించే జాజీపూర్ ఒడిశాకు ఆధ్యాత్మిక రాజధాని లాంటిది. వైతరణి ఆవిర్భావం వెనుక ఆసక్తికరైన గాథ ఉంది. ఒకసారి బ్రహ్మ అక్కడ యజ్ఞం తలపెట్టి గంగను ఆహ్వానించగా, ఏ సమయానికి చేరుకోవచ్చని గంగ ప్రశ్నించింది. 'డప్పు వాయిద్యాల మోత వినినంతనే నీవు రా' అని బ్రహ్మ సూచించాడు. కొంతసేపటికి జ్యూంగ్ జాతికి చెందిన కొందరు ఆటవికులు నృత్యం చేస్తూ, డప్పు వాయిద్యాలతో వెళుతుండగా, ఆ శబ్దం ఆలకించిన గంగ అది యజ్ఞవాటిక నుండి వినిపిస్తున్నద భావించి నేటి కేంజొర్ జిల్లాలో గోనాసిక అనే చోట భూమి మీదకు దిగింది. ఆ సమాచారం తెలిసిన బ్రహ్మ హుటాహుటిన అక్కడికి చేరి శివలింగం (బ్రహ్మేశ్వర్) స్థాపించి అక్కడ నుండి గంగను జాజీపూర్ మీదుగా ప్రయాణింపజేశాడు. ఇలా గంగ ఈ ప్రయాణంలో వైతరణిగా వ్యవహారం లోకి వచ్చింది. గోనాసిక నుంచి తూర్పున 360 కి.మీ. ప్రయాణించి బ్రహ్మణి నదిలో కలిసి,దానితో ధర్మా అనేచోట బంగాళాఖాతంలో సంగమించింది.


వైతరణీ నదిలో తీరంలోని అనేక తీర్థ ఘట్టాల్లో గోనాసిక దగ్గరి బ్రహ్మకుండం, జాజీపూర్ వద్ద దశాశ్వమేధ ఘాట్, ఘాశీపుర వద్ద జడేశ్వర్ మందిర్ మొదలైన ప్రదేశాలు బారుణీ స్నానానికి ప్రసిద్ధమైనవి. జాజీపూర్ వద్ద జరిగే స్నానయాత్రను 'ఒడిశా కుంభమేళా' అంటారు.

వైతరణీ నది ఇక్కడ పుట్టిందని చెప్పుకున్నాం కదా!. కొండలోని గోనాసికి రూపంలోని ఒక రాతినుండి ఈ నదీ జలధార ప్రవహిస్తూ ఉంటుంది. గంగోత్రి వద్ద గోముఖం ద్వారా గంగ, బ్రహ్మగిరి వద్ద గోముఖం నుంచి గోదావరి, జాజీపూర్ జిల్లాలో గోనాసిక ద్వారా వైతరణి ఉద్భవించడం వంటివి దైవలీలలకు తార్కాణంగా ఆస్తికులు భావిస్తారు.

గోనాసిక ఇంకో విశేషమేమంటే.. గంగ ఇక్కడ ఉద్భవించినపుడు ఇంకా 9 జలధారలు (జి రిపానీ, డోలా కట్ట, జమునా పానీ, కాదరరామిముండు, కీయడాలక, తెలార్ఝుర్నా, కరటకట, క్రైంఝురి, చంపాఝురి) పుట్టాయట. అవి ప్రస్తుతం ఎండిపోయి నందున కనబడవు. దశాశ్వమేధ ఘాట్ భారతదేశం లోని ప్రసిద్ధ నదులలో ఉన్న స్నాన ఘట్టాలలో ఒకటి. అక్కడ దగ్గర సాధారణ శకం 11వ శతాబ్దంలో యయాతి కేసరి అనే రాజు అశ్వమేధ యాగం చేసినట్లు చరిత్ర చెప్తోంది. గో నాసికకు సుమారు 170 కి.మీ. దూరంలోని జాజీపూర్‌లోని బిరజాదేవి శక్తిపీఠం అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటి. దేశంలో అనేక ప్రాంతాల భక్తులు పీఠాన్ని దర్శించడానికి, వైతరణీ నదిలో స్నానం చేయడానికి వస్తారు.

గో నాసిక గల కేంజొర్ జిల్లాలో యావత్ ప్రపంచంలోనే అతి పురాతనమైన రాయి (rock) సుమారు 38 మిలియన్ సంవత్సరాల పూర్వం సుమారు 100 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉందని సమాచారం.

తీర్థశబ్దానికి అనేక అర్థాలు ఉన్నాయి. రుషులు, భక్తులు సేవించే జలాశయాలు, రేవు, గురువు మొదలైనవి ముఖ్యమైనవి. 'తరంతి అనేన ఇతి తీర్థం' (మానవులను తరింప చేసేది తీర్థం). హిందూ సనాతన సంప్రదాయలలో తీర్థ దర్శనానికి, తీర్థ సేవనానికి అత్యంత ప్రాముఖ్యం ఉంది. ప్రాచీనకాలం రుషులు తపస్సు కోసం నదులు, జలాశయాల దగ్గరగా స్థావరాలను ఏర్పరచుకునే వారు. జపం, దైవ దర్శనం, పూజ చేసుకునేముందు స్నానంతో పరిశుద్ధుడు కావాలన్నది దాని భావం. హిందూ మత సంప్రదాయంలో పితృకార్యాలకు తీర్థ ప్రాంతాలను అత్యంత శ్రేష్ఠంగా పరిగణిస్తారు. తీర్థం అంటే ఏదైనా ఒక నది కానీ, నదీ స్నాన ఘట్టం,కోనేరు, సరస్సు, బావి, జలపాతం, నీటి గుండం...ఇలా ఏదైనా ఒక గుడి దగ్గర గాని విడిగా కానీ ఉండేది. 'పోయి సేవింపలేకున్నను పుణ్య తీర్థ మహిమ వినుటయునఖిల కల్మష హరంబు' అను పండిత వాక్యాలననుసరించి తీర్థ గురించి చదవడం, వినడం దర్శన సమాన ఫలం ఇస్తుందని విశ్వసిస్తారు.



మహీవాది రామకృష్ణ

# మహిళా క్రికెట్ 'మహాలక్ష్ములు'!

**ప్రపంచీకరణ పుణ్యమా అంటూ క్రికెటర్ల దశ తిరిగింది. ఐసీసీ టోర్నీలతో పాటు వివిధ దేశాల లీగ్‌ల్లో ఆడుతూ ఇబ్బడిముబ్బడిగా ఆర్జిస్తున్నారు. మహిళా క్రికెటర్లు పురుషులతో సమానంగా సంపాదిస్తూ కోట్లకు పడగలెత్తుతున్నారు.**


ఎల్సీ పెర్రీ


మిథాలీరాజ్


స్మృతి

జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రికెటర్లు విజయాలు, రికార్డుల కోసం ఆడే సత్తెకాలపు రోజులు పోయాయి. ప్రపంచీకరణతో ప్రపంచమే ఓ కుగ్రామంగా మారిపోవడం క్రికెట్ క్రీడకు బాగా కలసి వచ్చింది. బహుళజాతి సంస్థల ప్రచారానికి క్రికెట్ ఓ ప్రధాన వాహకంగా మారిపోడంతో వేల కోట్ల రూపాయల వ్యాపారంగా, క్రికెటర్ల పాలిట వరంగా రూపుదిద్దుకొంది. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ), భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ)తో పాటు వివిధ దేశాల క్రికెట్ సంఘాలు నిర్వహించే టీ-20 లీగ్ లు, దేశవాళీ క్రికెట్ మ్యాచ్‌ల్లో పాల్గొంటూ పురుష, మహిళా క్రికెటర్లు రెండు చేతులా ఆర్జించే స్థాయికి చేరుకొన్నారు.

మన దేశానికి చెందిన సచిన్ టెండుల్కర్, మహేంద్ర సింగ్ ధోనీ, విరాట్ కొహ్లీ సహా వివిధ దేశాలకు చెందిన ప్రముఖ క్రికెటర్లు రూ. వందల కోట్లు సంపాదించడం ద్వారా సంపన్నులుగా ఎదిగారు. ఐసీసీ ప్రవేశపెట్టిన పలు విప్లవాత్మక సంస్కరణల కారణంగా మహిళాక్రికెటర్లు సైతం దండిగా సంపాదించడానికి మార్గం సుగమ మయ్యింది. భారత్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ లాంటి క్రికెట్ బోర్డులు పురుషులతో సమానంగా తమ దేశాల మహిళా క్రికెటర్లకూ మ్యాచ్ ఫీజులు చెల్లిస్తున్నాయి. వారికి ప్రొఫెషనల్ క్రికెట్ లీగ్‌లు నిర్వహించడం ద్వారా ఏటా కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఇస్తున్నాయి. పురుషులకు దీటుగా వివిధ దేశాల ప్రముఖ మహిళా క్రికెటర్లు భారీగా సంపాదిస్తూ తమ రిటైర్మెంట్ జీవితానికి విలాస వంతమైన గట్టిపునాది వేసుకోగలుగుతున్నారు.

**వివిధ మార్గాలలో సంపాదన...**

ఐసీసీ నిర్వహించే వన్డే, టీ-20 ప్రపంచకప్ టోర్నీలు, ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌ల ద్వారా లభించే మ్యాచ్ ఫీజుతో పాటు... బీసీసీఐ ఏటా నిర్వహించే టీ-20 ప్రీమియర్ లీగ్, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు నిర్వహించే బిగ్ బాష్ లీగ్, ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు నిర్వహించే (హండ్రెడ్స్) లీగ్‌ల ద్వారా రూ. కోట్ల కాంట్రాక్టుమనీ ఆర్జించగలుగుతున్నారు. బహుళజాతి సంస్థల ఉత్పత్తులకు ప్రచారకర్తలుగా కూడా కోట్ల రూపాయల విలువైన ఎండార్స్‌మెంట్లు దక్కించుకొంటున్నారు.

భారత మహిళా క్రికెటర్లు ఆడే ఒక్కో టెస్టుమ్యాచ్‌కు రూ. 15 లక్షలు, వన్డే మ్యాచ్‌కు రూ. 7 లక్షలు, టీ-20 మ్యాచ్‌కు రూ. 4 లక్షలు మ్యాచ్ ఫీజుగా అందుకోగలుగుతున్నారు. దీనికి అదనంగా మహిళా టీ-20 ప్రీమియర్ లీగ్ ద్వారా కోట్ల రూపాయలు తమ ఖాతాల్లో జమచేసుకోగలుగుతున్నారు.

**మూడోస్థానంలో మన మిథాలీరాజ్...**

మహిళా క్రికెట్ చరిత్రలో అత్యధికంగా ఆర్జించిన మొదటి పదిమందిలో మన మిథాలీరాజ్ రూ. 43 కోట్లతో మూడోస్థానంలో కొనసాగుతోంది. దేశానికి రెండు దశాబ్దాల పాటు క్రికెటర్‌గా సేవలు అందించ డానికి మిథాలీ తన వ్యక్తిగత జీవితాన్నే పణంగా పెట్టి అవివాహితగానే మిగిలిపోవాల్సి వచ్చింది. మ్యాచ్ ఫీజు, బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులు, ఎండార్స్ మెంట్లు, స్పాన్సర్ల ద్వారా ఇప్పటికే అంత ఆర్జించిన మిథాలీ ప్రస్తుతం క్రికెట్ వ్యాఖ్యాతగా కూడా పెద్ద మొత్తంలోనే సంపాదించగలుగుతోంది. భారత మహిళా క్రికెట్ చరిత్రలోనే అత్యధికంగా ఆర్జించిన క్రికెటర్‌గా రికార్డుల్లో చేరింది. భారత ఓపెనర్ కమ్ వైస్ కెప్టెన్ స్మృతి మంధన 35 కోట్ల రూపాయలతో నాలుగు, భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 26 కోట్లతో ఐదుస్థానాలలో కొనసాగుతున్నారు.


**రూ.120 కోట్లతో ఎల్సీపెర్రీ అగ్రస్థానం..**

ప్రపంచ మహిళా క్రికెటర్లలో ఆస్ట్రేలియా అందాల ఆల్ రౌండర్ ఎల్సీ పెర్రీ అత్యంత భాగ్య వంతమైన క్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఆస్ట్రేలియా టెస్టు, వన్డే, టీ-20 జట్లలో కీలక సభ్యురాలిగా ఉన్న ఆమెకు చేతినిండా ఎండార్స్‌మెంట్లు ఉన్నాయి. బిగ్ బాష్ లీగ్ కాంట్రాక్టు ద్వారా దండిగానే సంపాదిం చగలుగుతోంది. పెర్రీ సంపాదన 14 మిలియన్ అమెరికన్ డాలర్లకు చేరింది.

ఆస్ట్రేలియా కెప్టెన్ మెగ్ లానింగ్ రూ. 75 కోట్ల ఆర్జనతో రెండోస్థానంలో నిలిచింది. సారా టేలర్ రూ. ఆరు కోట్లు, ఇంగ్లండ్ మాజీ బౌలర్ ఇషా గుహ రూ. 13 కోట్లతో ఎనిమిది, పాకిస్థాన్ మాజీ కెప్టెన్ సానా మీర్ రూ. 11 కోట్లతో తొమ్మిది, దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ డానే వాన్ నీకెర్క్ రూ. 9 కోట్ల రూపాయలతో 10 స్థానాలలో నిలిచారు.

**ఐపీఎల్‌లో స్మృతి మంధనదే పైచేయి...**

ఐపీఎల్ మహిళా లీగ్‌లో అత్యధిక మొత్తం కాంట్రాక్టు అందుకొన్న ఘనతను బెంగళూరు రాయల్ చాలెంజర్స్ సారథి, భారత వైస్ కెప్టెన్ స్మృతి మంధన దక్కించుకొంది. కేవలం మూడువారాల లీగ్ కోసం స్మృతి సీజన్‌కు రూ. 3 కోట్ల 40 లక్షల రూపాయలు చొప్పున అందుకొంటోంది. గుజరాత్ జెయింట్స్ ఆల్ రౌండర్ యాష్లీగా గార్డనర్, ముంబై ఇండియన్స్ ప్లేయర్ నాట్ స్కీవర్ చెరో 3 కోట్ల 20 లక్షల రూపాయలతో సంయుక్త ద్వితీయస్థానంలో నిలిచారు. భారత ఆల్ రౌండర్ దీప్తి శర్మ ఉత్తర ప్రదేశ్ వారియర్స్ జట్టుకు 2 కోట్ల 60 లక్షల రూపాయల కాంట్రాక్టుతో మూడో అత్యంత ఖరీదైన ఐపీఎల్ లీగ్ ప్లేయర్‌గా రికార్డుల్లో చేరింది. భారత యువక్రికెటర్లు జెమీమా రోడ్రిగేజ్ (2 కోట్ల 60 లక్షలు), సిమ్రాన్ షేక్, పూజా వస్త్రకర్ చెరో కోటీ 90 లక్షలు అందుకొంటున్నారు. మహిళా కుబేర క్రికెటర్ ఎల్సీ పెర్రీకి కోటీ 70 లక్షల రూపాయలు, భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు 1 కోటీ 80 లక్షల రూపాయల కాంట్రాక్టులు మాత్రమే దక్కడం విశేషం. మొత్తం మీద.. క్రికెటర్లుగా తాము సైతం కోట్లరూపాయలు సంపాదించగలమని వివిధ దేశాలకు చెందిన మహిళా క్రికెటర్లూ చాటుకోగలిగారు.



**కృష్ణారావు చొప్పరపు**
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

# కాంప్రమైజ్

డి. మధుసూదనరావు

"ఇదిగో, మీకే చెబుతున్నా, మీరు ఏమి చేస్తారో ఏమో, బొత్తిగా ఏ బాధ్యతలు పట్టించుకోవడం లేదు. ఎప్పుడు బ్యాంకు పని అని తప్పించుకుంటున్నారు", దెప్పి పొడిచింది సీత, కాఫీ కప్పు అందించి, పేపర్లో తల పెట్టుకొని చూస్తున్న, అంజనరావుని.

"ఇప్పుడేమి కొంప మునిగిందే?" అడిగాడు అంజనరావు.

"అమ్మాయి వయసెంతో తెలుసా? ఇరవై నాలుగేళ్లు దాటాయి. అదా..! ఎప్పుడు వచ్చినా లీవ్ లేదంటూ..ఒకటి, రెండు రోజులుండి వెళ్తుంది. సంబంధాలు వెతకాలని ధ్యాస ఏమైనా ఉందా అంట?" అంది సీత.

"ఏమే!..నీకు బొత్తిగా బుద్ధి లేదే. అమ్మాయి.. మనమ్మాయి. ఎవరనుకుంటున్నావు? సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. బి.టెక్‌లో గోల్డ్‌మెడలిస్ట్. సంబంధాలు వాటంతటికవే వెతుక్కుంటూ వస్తాయి. మనం వెతకడం దేనికి? సింపుల్‌గా మనం సెలెక్ట్ చేసుకోవడమే. రోజులు మారాయి. నీలా గంగిరెద్దులా తలూపి, పెళ్లొద్దు మొర్రో.. ఇంకా జీవితములో సెటిల్ కాలేదు అన్నా నన్ను చేసుకున్నావు. అప్పటి నుంచి నీతో వేగుతున్నాను. సర్లే, చూద్దాం". అన్నాడు, చదివిన పేపర్ పక్కన పెట్టి అంజనరావు.

"రేపు, అమ్మాయి రాగానే ఎలా ఒప్పిస్తారో ఏమో వచ్చిన వాటిల్లో, ఏదో ఒక సంబంధం ఒప్పించాలి" కోపంతో చిటపటలాడింది సీత.

"అమ్మా, భాను ఇలారా! ఈ ఫోటోలో అబ్బాయిని చూడు", ఇంటర్నెట్‌లో తెలుగు మాట్రిమోని లింక్ ఓపెన్ చేసి చూస్తున్న... అంజనరావు పిలుపు.

నాన్న, రెస్ట్ తీసుకోవడానికి నెల్లూరు వస్తే ఇలా విసిగించాలా? పో నాన్న, నిద్దర వస్తుంది. సేవ్ చేసి పెట్టండి. తర్వాత చూస్తాను" అంది బద్ధకంగా బెడ్ మీద పడుకొని,

కంప్యూటర్ ముందున్న అంజనరావు వెంటనే లేచి, బెడ్రూంలో అమ్మాయి దగ్గరకు వచ్చి "అమ్మా భాను! టైమ్ ఎంతైందనుకున్నావు.. ఉదయం ఎనిమిది. లేమ్మా, మా నాన్న కదూ", అంటూ గోముగా బ్రతిమిలాడాడు. "ఊహూ, తర్వాత చూస్తానులే", అంది భాను.

తనను చేసుకొనేవాడు తనకన్నా హైటు ఉండి, క్వాలిఫికేషన్స్ ఎక్కువగా ఉండి, తనను అర్థం చేసుకొనేలా ఉండాలి. మరో ముఖ్య విషయమేమిటంటే.. తనకు చిన్నప్పటి నుంచి కళ్లద్దాలు వేసుకున్నవారిని చూస్తే పరమ చిరాకు. "హాయిగా దేవుడిచ్చిన కళ్లకు ఆ ఆభరణములేమిటి? ముఖములో వెలితి తెలిసేలా" అన్న అభిప్రాయం కలది భానుకళ.

వసుంధర అవాక్కైంది, ఆ విషయము విని. ఆమె భానుకళకు స్వయానా మేనమామ భార్య. భర్తతో



అంది. "ఎలా ఒప్పుకుందండి శివకుమార్‌ను క్వాలిఫికెషన్‌లోనూ, హైటులోనూ మన భాను కన్నా ఎక్కువే అనుకోండి. మరి కళ్లద్దాలు ఎలా బోల్తా కొట్టించాడు? మన భాను కళ్లద్దాల వాడిని ససేమిరా చేసుకొనని మంకుపట్టు పట్టిందాయే. పోనీలే, ఎలాగోలా వాళ్ల అమ్మానాన్నల ఆదుర్దా వది లించింది." అంది.

అంతలో, అంజనరావు, సీత గుమ్మంలో ప్రత్యక్ష మైనారు. అంజనరావు, మధు చిన్ననాటి స్నేహితులు.

"మధు! చివరకు అమ్మాయి పెళ్లికి ఒప్పుకుంది. నా బాధ్యతను తండ్రిగా నెరవేర్చే సమయము వచ్చింది"... వెడ్డింగు కార్డు చేతిలో పెట్టాడు, తప్పక రావాలని, దగ్గర ఉండి, పెళ్లి జరిపించాలని కోరుతూ.

"అసలు ఈ శుభ సందర్భానికి కారణం నీవురా, నీకు థాంక్స్ చెప్పాలి" అన్నాడు అంజనరావు.

ఒక వారం రోజుల క్రిందటి సంఘటన.

ఏమోరా మధు... ఈ పిల్లకు ఎలా పెళ్లవుతుందో ఏమో ?", ఒక రోజు డ్యూటికి పోతూ, మార్కెట్టులో కూరగాయలు కొనుక్కొని వెళ్తున్న మధుతో అన్నాడు అంజనరావు".

"అమ్మాయి ఊళ్లో ఉందా", అడిగాడు మధు.

"ఆ, నిన్నే వచ్చింది. ఈ రాత్రే మళ్లీ ప్రయాణం", రిప్లై ఇచ్చాడు అంజనరావు.

"ఒరే, అనవసరంగా కంగారూ పడకు, ఈ కాలం పిల్లలకు వాళ్ల మనస్తత్వాన్ని బట్టి నెమ్మదిగా నచ్చచెప్పాలి. సాయంత్రం ఓసారి భానుని ఇంటికి తీసుకురా. నేను మాట్లాడుతాను" అన్నాడు మధు.

"ఏం మామయ్యా, బాగున్నారా" అన్న పిలుపుతో వాలుకుర్చీలో కునుకు పాటు పడుతున్న మధు, ఈ లోకంలోకి వచ్చాడు. "ఏయ్... వసు.. ఎవరొచ్చారో చూడు", అన్నాడు.

వంటింట్లో ఫిల్టర్ కాఫీ కలుపుతూన్న వసుంధర, చేతులు కొంగుతో తుడుచుకుంటూ వచ్చింది హాలులోకి .

లోపలికి వచ్చిన భాను, "హల్లో, అత్తయ్య! పోయినసారి మీరు ఇచ్చిన టమాటా పచ్చడి చాలా బాగుంది. ఫ్రెండ్స్ అందరూ చాలా బాగుందని అన్నారు". "దానికేమీ భాగ్యం. ఈ సారి ఇంకొక బాటిల్ ఇస్తాను" అంది వసుంధర.


"ఎంతకాలమైందే భాను నిన్ను చూసి" అన్నాడు మధు. కంపెనీ విషయాలు, ఫ్రెండ్స్ సంగతులు ఏకధాటిగా చెబుతూంది భాను. కళ్లార్పకుండా వింటూంది వసు. "ఊ", అడగండి అని సైగ చేశాడు, అంజనరావు. వసుంధర వైపుచూశాడు మధు. తనుకూడా సైగ చేసింది.

"ఏమ్మా.. ఎప్పుడు పప్పన్నము పెట్టేది?" అడిగాడు మధు. ఓ నవ్వు నవ్వి "ఆ, ఇంటెర్నెట్టు చూసి, చూసి, దానికి దిష్టి తగిలి, ఇంక మా వైపు చూడద్దు", అంటూంది మామయ్య.

"ఒక్కటి, ఒక్కటంటే ఒక్క సంబంధమూ నచ్చడంలేదు, వాడికి హైటు లేదని, వీడికి క్వాలిఫికేషన్ లేదని, ఏవేవో వంకలు, ఏమి చేస్తాం. కన్యాదాన ఫలితం ఈ జన్మకు లేదని అను కుంటాను" అన్నాడు అంజనరావు.

"నాన్న, ఇంకొకమాటు పెళ్లి మాట మాట్లాడవద్దు. నేను చెబుతున్నానుగా." అంది భానుకళ.

మధు నచ్చ చెప్పే ప్రయత్నము చేశాడు. "చూడమ్మా,



"భాను, నా దగ్గరకురా", అని దగ్గర కూర్చోపెట్టుకొని, "వసుంధరతో నా పెళ్లయి ఎన్నేళ్లయిందో తెలుసా? సరిగ్గా నీవు పుట్టిన సంవత్సరంలోనే. మా వివాహ జీవితం సరిగ్గా నీ వయస్సంత. మేము ఎలా హాయిగా ఉన్నామో నీవు చూస్తున్నావుగా. జీవితం వడ్డించిన విస్తరిగా ఉండదమ్మా. కోరికలు, సాధించాలని పట్టుదల ఉండటం, ఈ వయసులో సహజం.



భాను, నీవా, ఒంటరిగా, బెంగళూరులో జాబు చేస్తున్నావు. వీళ్లా.. ఉద్యోగ రీత్యా బదలీలు లేకుండా నెల్లూరులో ఉంటున్నారు. ప్రతిదినం మనం చూడడము లేదూ పేపర్లో, ఏవేవో పాడు కబుర్లు. ప్రతి నిమిషం నీ గురించి ఆలోచిస్తూ కుమిలి పోతున్నారు వీళ్లు. ఓ మంచి సంబంధం చూసి పెళ్లి చేస్తే, ఆ భారం అతను వేసుకొని, చక్కగా చూసుకుంటాడని వీళ్ల భావన. పోనీ, నీ మనసులో ఎవరైనా ఉన్నారో చెప్పు. వెంటనే వెళ్లి లాక్కొచ్చి మూడుముళ్లు వేయించేద్దాము. పోనీ, నీ కేమైనా కోరికలున్నాయా, చెప్పమ్మా", అడిగాడు మధు.

"లేదు మామయ్య, మా ప్రాజెక్ట్ ఇక్కడ బెంగళూరులో అయిపోయింది. మరో ప్రాజెక్టు అమెరికాలో. కనీసం సంవత్సరం ఉంటుంది. దానికి నాకు ఛాన్స్ ఉంది. ఆ అవకాశము నేను వదులు కోలేను. పెళ్లయిన తర్వాత ఆయన, ఆయన ఇంటి వాళ్లు వెళ్లవద్దంటే నేను ఊరుకోను. నేను వెళ్లాలంతే".

రెండవ కోరిక, అతను నా కన్నా ఎక్కువ హైటు క్వాలిఫికేషన్ ఉండాలి. మరొకటి, అతి ముఖ్యమైనది, నాకు చిన్ననాటి నుంచి కళ్లద్దాలు ఉండేవాళ్లంటే ఇష్టం ఉండదు. నేను చేసుకోబోయే వాడికి అవి ఉండ కూడదు", అంది చిన్నపిల్లలా.

భాను మాటలు విన్న మధు, నవ్వుకున్నాడు మనసులో.

కోపంతో, ఏదో మాట్లాడబోయిన అంజనరావును, ఏమి మాట్లాడవద్దు" అని సైగ చేసి, "భాను, నా దగ్గరకురా", అని దగ్గర కూర్చోపెట్టుకొని, "వసుంధరతో నా పెళ్లయి ఎన్నేళ్లయిందో తెలుసా? సరిగ్గా నీవు పుట్టిన సంవత్సరంలోనే. మా వివాహ జీవితం సరిగ్గా నీ వయస్సంత. మేము ఎలా హాయిగా ఉన్నామో నీవు చూస్తున్నావుగా. జీవితం వడ్డించిన విస్తరిగా ఉండదమ్మా. కోరికలు, సాధించాలని పట్టుదల ఉండటం, ఈ వయసులో సహజం. కానీ అవి మన జీవితంలో ఎంతవరకు సాధించగలం? మన కుటుంబ పరిస్థితులు ఏమిటి? చుట్టూ ఉన్న లోకం..! అన్నీ ఆలోచించాలి. కొన్నింటిలో కాంప్రమైజ్ కావాలి. లేకపోతే కుటుంబం., జీవితం లేదు. మానవుడు ఆశాజీవి. కనుక కొన్ని కొన్నిటిలో కాంప్రమైజై సాగిపోవాలి కానీ, ఆశలు తీరలేదని ఆగిపోకూడదు. అప్పుడే జీవితం సాఫీగా సాగు తుంది. ఇప్పుడు నీ సంగతికే వద్దాం. నీ కోరికలు సహజమైనవి. ప్రతి ఆధునిక వనిత ఆశించినవే. నా ఉద్దేశం ప్రకారం, వీటిలో, ఓ రెండు విషయాల్లో కాంప్రమైజ్ కావడానికి ఆస్కారముంది. ఒకటి ఫారిన్ ఛాన్స్. మధ్య తరగతి జీవితంలో ఫారిన్ ఛాన్స్ అందని ద్రాక్ష పండు. అందరికీ తెలిసిందే. ఛాన్సువస్తే, ఎవ్వరూ వదులుకోరు. మనకు వస్తున్న సంబంధాలు, మనం కోరుకున్న సంబంధాలు, వాళ్లందరూ మధ్య తరగతి వాళ్లే కదా అతనికి, నీకు ఆ ఛాన్స్ వస్తే తప్పక పంపిస్తాం. పెళ్లయని తర్వాత ఇద్దరూ వెల్దురుగాని, నా మాట విను. వాళ్లు ససేమిరా అంటే మేము ఉన్నాం కదా ఒప్పించడానికి".


"రెండవ విషయానికి వస్తే, కళ్లద్దాల సంగతి. ఈ కాలం అవి లేని వారు ఎవరమ్మా? రేపు పెళ్లయిన తర్వాత అతనికికాని, నీకుకానీ కంటి చూపు మందగిస్తే, కళ్లద్దాలు వేసుకుంటే, నీవు అతనితో కాపురము చేయవా ఏమిటి?", "అయినా కళ్లద్దాలు వేసుకోవడం ఏమి అనారోగ్యం, అంటువ్యాధి కాదు కదా! మా ఇంట్లో చూడు... నాకు అత్తయ్యకు, అమ్మమ్మకు అందరికి కళ్లద్దాలు ఉన్నాయి కదా! ఇంతెందుకు, మీ నాన్నకు, అమ్మకు, నాయనమ్మకు లేవా? నా మాట విను, ఈ రెండు కోరికలు అటకెక్కించి పెళ్లికి సిద్ధం కా.

మిగతా.. హైటు, క్వాలిఫికేషన్‌లో నువ్వు కాంప్రమైజ్ అయినా... మేం ఒప్పుకోం. అతని కుటుంబం, జాతక విషయాలు, అమ్మానాన్నలకు వదిలిపెట్టి, అబ్బాయి నచ్చాడా లేదా అంతవరకు మాత్రమే నీ ఆలోచనలను పరిమితం చెయ్యి." అన్నాడు మధు. ఒక్క క్షణం మౌనం ఆవరించింది. ఆలోచనల నుంచి తేరుకొని, భానుకళ, "సరే మామయ్య", అంది.

ఏమో, తాను నచ్చ చెప్పిన మాటలకు, కొన్ని కోరికల విషయంలో కాంప్రమైజ్ అయ్యిందేమో భాను. "ఏమిటో ఈ కాలము పిల్లలు", అనుకుంటూ "శ్రీ రామ పత్నీ జనకస్య పుత్రి, సీతాంగనా సుందర కోమలాంగి ..." శుభలేఖ పూర్తిగా చదవడంలో లీనమైనాడు మధు.

పెళ్లిలో పెద్దల ఆశీర్వచనాలను తీసుకొంటున్నారు భానుకళ, శివకుమార్లు. కాళ్లకు నమస్కరించిన భానును భుజం పట్టుకొని లేపి "ఇప్పటి వరకు నీ అభీష్టం మేరకు అమ్మానాన్నలు వ్యవహరించారు. ఇకపై, నీవు అత్త మామయ్యల అభీష్టం, వారి మనోభావాలకు అనుగుణముగా ప్రతి విషయములోను మంచి చెడులను బేరీజు వేసుకొని, అప్పుడప్పుడు, కాంప్రమైజ్ అవుతూ నడుచుకోవాలి. అప్పుడే నీ జీవితం ఆనందమయమవుతుంది." అన్నాడు మధు చెమర్చిన కళ్లతో..

"ఇదిగో మామయ్య, మళ్లీ కాంప్రమైజ్ అనొద్దు", ఓ నవ్వు నవ్వింది భానుకళ.







వచ్చేవారం కథ..


**శుభమస్తు**

– కోటమర్తి రాధా హిమబిందు


హిందూ బంధువులకు...
శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది మరియు శ్రీరామనవమి
శుభాకాంక్షలు
A. NARASIMHA REDDY
Chairman Bar Council of Telangana.
Adviser, Telangana BJP State Law & Legal Affairs Committee,

# వెండితెర చీకటి వెలుగులు

**సినిమా ప్రపంచాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రపంచం కూడా సినిమా నుంచి నేర్చుకుని, ఇంకా చెప్పాలంటే అనుకరించి తనను తాను మార్చుకుంటున్నది. సినిమా, ప్రపంచం- ఒకదానికొకటి బింబప్రతిబింబాలంటే తొందరపాటు కాదు. నేడు, సినిమా ఒక విశ్వభాష. అందుకే సినిమా అనే ఆ మాధ్యమం మీద అన్ని అభిప్రాయాలు, నిర్వచనాలు, వ్యాఖ్యానాలు. మూడు గంటల చిత్రం చూసి మూడు మాసాల పాటు గుణగణాలు చర్చించే వారు ఉన్నారు. ఏ ఇతర రంగం మీద లేనన్ని వక్రీకరణలు ఈ రంగం మీద స్వారీ చేయడానికి కారణం అదే కావచ్చు. దానితో సినిమా చరిత్ర, నిర్మాణాల మీద వెలువడే అంచనాలలో నిజాలెన్నో అబద్ధాలెన్నో నిర్ధారణకు రావడం కూడా కష్టంగా మారింది. అసలు చరిత్ర రచన మీదే మనకు శ్రద్ధ తక్కువ. అదే సినిమా చరిత్ర మీద కూడా కనిపిస్తున్నది. కానీ ప్రపంచం మీద ఇంత గాఢమైన ప్రభావం చూపుతున్న ఈ మాధ్యమం వాస్తవ చరిత్ర ఏదో ప్రజలకు తెలియవలసి ఉంది.**




**మన సినిమా**
**ఫస్ట్‌రీల్**
**రచన: రెంటాల జయదేవ**
**ఎమెస్కో**
**పే.566, వెల: రూ.750/-**

వక్రీకరణలు, అవగాహనా రాహిత్యంతో ఒక దేశానికి లేదా ఒక కళాకారుడికి రావలసిన ఖ్యాతి వేరొకరి ఖాతాలోకి వెళ్లడం భావ్యం కాదు. సరైన తేదీలు ఉదహరించకపోవడం వల్ల ఏది ముందు ఏది వెనుక అనేది కూడా సందిగ్ధంలోనే ఉండి పోతోంది. ఇలాంటి తప్పిదాలు భారతీయ చలనచిత్ర పరిశ్రమలో కూడా ఎక్కువే. అటు ఆ తప్పిదాలు, లేదంటే ఒప్పులుగా చెలామణి అయిపోతున్న తప్పిదాల గురించి, ఇటు చరిత్ర గురించి విశేషంగా చర్చించిన పుస్తకం 'మన సినిమా: ఫస్ట్ రీల్'. ప్రముఖ పత్రికా రచయిత రెంటాల జయదేవ ఈ ప్రయత్నం చేశారు. ఎమెస్కో ముచ్చటగా ముద్రించింది.

'సినిమా లేదా మూవీ ఇంకా మేజిక్. వీటికి సన్నిహిత బంధం ఉంది. సినిమాలు నిర్మించిన తొలితరం వారంతా అలాంటి మేజీషియన్‌లే' అన్నాడట ఫ్రాన్సిస్ ఫోర్డ్ కొపోలా (హాలీవుడ్ దర్శక నిర్మాత). 1913 ప్రాంతంలో మన వెండితెరలను పండించిన దర్శకులు, నిర్మాతలు ఈ కోవకే చెందుతారని నిస్సందేహంగా చెప్పవచ్చు. సినీ నిర్మాణంలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉందని చెబుతారు. అందుకు ఆద్యులు వారే. కదలాడే బొమ్మలు మొదట ప్యారిస్‌లో 1895లో కనిపిస్తే, 1896లో అమెరికాలోను, హాలీవుడ్ నేల మీద కనిపించిన కేవలం మూడు మాసాలకే మన బొంబాయిలోను దర్శనమిచ్చాయి. కాబట్టి కదిలే బొమ్మలతో మన ప్రయాణం అంతర్జాతీయ స్థాయిలోనిదే. ఆ కాలంలో భట్వాడేకర్, ఆర్‌పి పరాంజపే (బొంబాయి), హీరాలాల్ సేన్ (కలకత్తా) వంటి ఎందరో ఈ కళకు అంకురార్పణ చేశారను కోవాలి. అవి ఇప్పటిలాగా 18 వేల అడుగుల సినిమాలు కాదు. వంద నుంచి రెండు వందల అడుగులవే. ఇప్పుడు ఎక్కువ తరగతి అంటే తెరకు దూరంగా ఉంటుంది. అప్పుడో! తెరకు దగ్గరగా కూర్చుంటే ఎక్కువ చెల్లించుకోవలసి ఉండేదట. సినిమా అంటే నాడు కేవలం కథా చిత్రాలే కాదు, డాక్యుమెంటరీలు కూడా. రెండూ సమానంగానే ప్రేక్షకుల ముందుకు వచ్చాయి.

ప్రాథమిక దశ సాంకేతిక పరిజ్ఞానంతోనే థియేటర్లకు ప్రేక్షకులను రప్పించారు వారు. అంత కష్టపడ్డా త్రుటిలో 'తొలి' గౌరవాన్ని పోగొట్టుకున్నవారు చాలామంది ఉన్నారు. 'పుండలీక్' అనే సినిమా (మూకీ) రంగస్థల నాటకాన్ని యథాతథంగా చిత్రీకరించి విడుదల చేశారు (కాబట్టి మన చలనచిత్రాల మూలాలు రంగస్థలంలోనే ఉన్నాయి. నాటి తెర నటులంతా రంగస్థలం నుంచి వెళ్లినవారే కూడా). 1912లో బ్రిటిష్ సాంకేతిక నిపుణులతో ఇది సాధ్యమైంది. కానీ 1913లో 'రాజా హరిశ్చంద్ర'తో మన దేశంలో సినిమా యుగం ఆరంభమైందనడం సబబు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంలో నిర్మించిన చిత్రం 'రాజా హరిశ్చంద్ర'. ఇది దాదాసాహెబ్ ఫాల్కే నిర్మించారు. 'పుండలీక్' తయారీలో తొలి చిత్రమే. కానీ స్వదేశీ పరిజ్ఞానంతో వచ్చిన తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర. ఉత్తరాదిన రాజా హరిశ్చంద్రకు ఆ కీర్తి దక్కితే, దక్షిణాదిన ఆ కీర్తి 'కీచక వధమే'కి దక్కింది. హిందీ తొలి టాకీ ఆలం ఆరా 1931లో విడుదలైంది. ఆలం ఆరాకి బ్లాక్‌లో టిక్కెట్లు అమ్ముడుపోయాయి. కానీ ఈ సినిమాని ఇప్పుడు చూడాలంటే ఒక్క ప్రతి కూడా లేదట. తెలుగులో తొలి టాకీ 'కాళిదాస్' అని నిరూపించే మంచి ప్రయత్నం చేశారు రచయిత. అంటే ఇంతకాలం మనం చెప్పుకుంటున్న 'భక్త ప్రహ్లాద' తొలి టాకీ కాదు. 'కాళిదాస్' తొలి తెలుగు, తమిళ టాకీ అని తేల్చారు పరిశోధకుడు. చిత్రంగా ఆలం ఆరా కోసం వేసిన సెట్స్‌లోనే కాళిదాస్ కూడా చిత్రీకరించారు. హిందీ, తెలుగు, తమిళం, కన్నడ, ఒడియా, గుజరాతీ, అస్సామీ, పంజాబీ వంటి భాషలలో సినిమా ఆవిర్భావం గురించి చెప్పిన ఈ పుస్తకంలో లెక్కలేనన్ని విశేషాలు ఉన్నాయి. వాటిని ఆసక్తికరంగా, శ్రుతి మించకుండా మన ముందుం చారు. ఒక్కొక్క భాషలో సినిమా ఆరంభానికి ఒక్కొక్క ప్రత్యేకత ఉంది. ఈ పుస్తకానికి సింగీతం శ్రీనివాస రావు రాసిన పీఠకకు అగ్ర తాంబూలం ఇవ్వడం సముచితమే. తెలుగువారి సినిమా ప్రయాణాన్ని రమణీయంగా చిత్రించారు సింగీతం. తెర మీది వారూ, తెర వెనుక వారూ కూడా సినిమా రూపకల్పనలో కీలకమేనన్న సత్యాన్ని రమణీయంగా ఆవిష్కరించారు ఆ దర్శక దిగ్గజం. నటి శారద, నటుడు ప్రకాశ్‌రాజ్, దర్శకుడు రాజమౌళి రాసిన

ముందుమాటలు కూడా ఉన్నాయి. శారద జ్ఞాపకాలు మంచి సెల్యులాయిడ్ కథతో పోటీ పడ్డాయి. తెలుగు నటీమణుల స్థాయిని మన ముందుంచింది శారద రాసిన అవతారిక.

45 భాగాలను ఎనిమిది అధ్యాయాలుగా అందించారు రచయిత. సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, నేపథ్య సంగీతం, గ్రామ్‌ఫోన్ రికార్డుల ముచ్చట్లు, ఆహార్యం విషయంలో నాటి సినిమా దర్శకులు ఎదుర్కొన్న ఇబ్బందులు, నటీమణుల ఆంక్షలు వంటి విషయాలు కూడా పరిచయం చేశారు. సినిమా ప్రస్థానాన్ని అంటే చరిత్రనే ప్రధానంగా తీసుకున్నప్పటికీ 'తొలి' ఘనత ఉన్న కథానాయికలు, నాయకుల గురించి కూడా రచయిత పరిచయం చేసుకుంటూ వచ్చారు. టైమ్స్ ఆఫ్ ఇండియా, ఆంధ్రపత్రిక, సినిమా చరిత్ర మీద వచ్చిన కొన్ని ప్రత్యేక సంచికలు, కొందరి ప్రముఖులతో ఇంతక్రితం వచ్చిన ముఖాముఖీలు ఈ పుస్తకంలోని సమాచారానికి ఆధారం. కాబట్టి ఇదొక పరిశోధక గ్రంథమే. ప్రామాణిక రచనే.


సినిమా రంగం అడుగులు నేర్చుకుంటున్న సమయానికి ఇక్కడ సెన్సార్ లేదు. తరువాత బ్రిటిష్ ఇండియాలో కొన్ని సినిమాలు సెన్సార్ కత్తెర పదును రుచి చూశాయి. 'అస్వతంత్ర భారతావనిలో మన మూకీలు, ఆపైన టాకీలు సైతం వీలున్నప్పుడల్లా జాతీయవాద ప్రబోధానికి పెద్ద పీట వేశాయి. మన దేశంలో తొలిసారిగా ఎదురైన సెన్సార్ వివాదం దాని వల్లే వచ్చింది. మహా భారత పౌరాణిక గాథలోని విదురుడు పాత్రనూ, పాత్రధారినీ గాంధీ ఫక్కీలో చూపడంతో 'భక్త విదుర్' (1921) అనే సైలెంట్ సినిమా బ్రిటిషు హయాంలో సెన్సార్ సమస్యలను ఎదుర్కొంది'. ఇదొక కీలకమైన అంశం, ఈ పుస్తకంలో. భారత స్వరాజ్య సమరం ఛాయలు ఆనాటి సినిమాలలో అంతర్లీనంగా ఉన్నాయనే అంటారు రచయిత. అది నిజమే కూడా. ఈ పుస్తకం రాయడానికి రచయిత ఎంతో శ్రమించారు. 566 పేజీల ఈ పుస్తకంలో పేజీకి సగటున రెండు ఫోటోలు వంతున అందించారు. నిజంగా ఇదొక యజ్ఞం. ఆనాటి నటులు, దర్శక నిర్మాతల చిత్రాలే కాదు, మంచి అభిరుచితో నిర్మించిన నాటి సినిమా థియేటర్ల ఫోటోలు కూడా సేకరించారు. ఈ రచనతో జయదేవ సినిమా రంగానికి ఎనలేని సేవలను అందించినట్టే.

ఇంతకీ సినిమా అంటే, అలసి సొలసిన మనిషిని కొద్దిసేపు లాలించే వినోదమా? కొందరు అన్నట్టు అది దర్శకుడి రాజకీయ ప్రకటనా? సమాజాన్ని మేల్కొల్పేదా? 'సినిమా అంటే నీవు ఒక థియేటర్‌లో కూర్చున్న సంగతిని విస్మరించేటట్టు చేయాలి' అన్న రొమన్ పోలాన్‌స్కీ వ్యాఖ్యకు దగ్గరగా ఉండాలా? దీని మీద చర్చ జరగవలసిన అవసరం ఉంది. జయదేవ రచన, అందులోని ఆర్తి అలాంటి చర్చకు దోహదం చేస్తే అది 'ఫస్ట్ రీల్'కు నిజమైన సార్థకత.

# అమూల్య సమాచారం

భారతదేశంలో నాణేల అధ్యయనం, పరిశోధన రెండు వందల సంవత్సరాలుగా సాగుతోంది. పురాతన భారతదేశ చరిత్రలోని కొన్ని అగాథాలను భర్తీ చేయడానికి నాణేలు చేసిన సేవ అమోఘమైనది. పురాతన భారతదేశ చరిత్ర నిర్మాణంలోనే నాణేలది పెద్ద స్థానం. అందుకే నాణేల అధ్యయనం మీద వచ్చిన సమాచారాన్ని (ఏ రూపంలో ఉన్నా) ఒకచోట చేర్చడం సాధారణంగా జరిగేదే. ఎందుకంటే ప్రతి పాత నాణెం చరిత్రలో కొత్త కోణం వెల్లడించగలదు. గతంలో కూడా చాలా సంస్థలు ఆ పని చేశాయి. నాణేల వివరాలతో ప్రచురించిన పుస్తకాలు, వెలువరించిన పత్రాలు, ప్రత్యేక సంచికల జాబితాలను ఒక క్రమంలో అందించి పరిశోధకులకు ఇతోధికంగా సాయం అందించే విధానం పాతదే.

చెదురుమదురుగా ఉండే నాణేల సమాచారాన్ని ఒక చోటికి చేర్చే పద్ధతి 1904లో నుంచి ఉన్నది. ఇలా వెలువడిన పుస్తకాల జాబితాను సిద్ధం చేసే పని 1980 సంవత్సరం వరకు జరిగింది. ఆ తరువాత వెలువడిన పుస్తకాల జాబితాయే 'బిబ్లియోగ్రఫీ ఆఫ్ మిడివల్ అండ్ మోడరన్ ఇండియన్ కాయిన్స్–1981–2020'. ప్రముఖ నాణేల శాస్త్రవేత్త, న్యూరోసర్జన్ డాక్టర్ దేమె రాజారెడ్డి ఈ పుస్తకం వెలువరించారు. 1981 నుంచి 2020 మధ్య నాణేల మీద వెలువడిన పుస్తకాల, పత్రాల, ప్రత్యేక సంచికల సమాచారం అంతా ఇందులో పొందు పరిచారు. ఇందులో మధ్య, ఆధునిక భారతదేశంలో వెలువడిన నాణేల వివరాలు తెలిపే పుస్తకాల సమాచారం ఉంది. చిన్నా పెద్దా మొత్తం 16 అధ్యాయాలు ఉన్నాయి. శాసనాలు, సాహిత్యంలో నాణేలు పేర్లు (అధ్యాయం 3), అస్సాం, చత్తీస్‌గఢ్, ఒడిసా, మరాఠా, సిఖ్ఖుల నాణేల వివరాలు (అధ్యాయం 5), ముస్లింలు విడుదల చేసిన నాణేలు (అధ్యాయం 6), విజయనగర, హొయసాల, కదంబులు, నాయక రాజులు, గజపతులు వంటివారు విడుదల చేసిన నాణేలు (అధ్యాయం 7) విదేశీయుల నాణేలు (అధ్యాయం 8), స్వదేశీ సంస్థానాల నాణేలు (అధ్యాయం9), భారత రిపబ్లిక్ నాణేల (అధ్యాయం 14) వివరాలు ఇచ్చే పుస్తకాలు కూడా ఉన్నాయి.




**BIBLIOGRAPHY OF MEDIEVAL AND MODERN INDIAN COINS 1981-2020**
**రచన:** దేమె రాజారెడ్డి
బీపీఆర్ పబ్లిషింగ్ కార్పోరేషన్, ఢిల్లీ
పే.267, వెల: రూ. 1500/–

నాణేల అధ్యయనంలో చిత్రవిచిత్రమైన విషయాలు వెలుగు చూస్తూ ఉంటాయి. కొందరు పాలకులు ముద్రించిన నాణేలు గుట్టలు గుట్టలుగా బయటపడతాయి. ఒక వంశవారివిగా చెప్పే నాణేలు ఒకటి రెండు బయటపడిన వైనాలు కూడా ఉన్నాయి. హిందువుల మెప్పు కోసం హిందూ దేవతల ప్రతిమలతో నాణేలు ముద్రించిన ముస్లిం పాలకులు ఉన్నారు. శైవాన్ని పోషించిన పాలకులు విష్ణువు అవతారంతో ఉన్న నాణేలు, వైష్ణవ అభిమానులు శివారాధనతో ఉండే ప్రతిమలతో నాణేలు ముద్రించారు. ఏ విధంగా చూసినా నాణేల అధ్యయనం ఒక ప్రత్యేక అంశం. ఆ ముచ్చట్లు ఏఏ కాలాలలో ఉన్నాయో ఈ పుస్తకం కొద్దిగా అయినా వివరిస్తుంది. నాణేల అధ్యయనానికి ఇదొక కిటికీ.

నాణేల సేకరణ అభిరుచి కలిగిన వారికే కాదు, చరిత్రకారులకు కూడా ఈ పుస్తకం విశేషమైన సమాచారం ఇస్తుంది.




తెలుసుకుందాం

# ఉమారుద్ర కోటేశ్వరస్వామి దేవాలయం శ్రీకాకుళం



శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో వెలసిన ప్రాచీన ఆలయమిది. శ్రీకాకుళంలోని గుడివీధిలో ఈ ఆలయం కొలువుదీరింది. ఇక్కడ శివుడు కోటేశ్వరస్వామి రూపంలో భక్తుల కోర్కెలను తీర్చుతున్నారు. ఈ ఆలయాన్ని బలరాముడు నిర్మించారు. కోటేశ్వర స్వామి ఉత్తరాంధ్ర భక్తజనకోటికి అభయప్రదాతగా విలసిల్లుతున్నారు. కూర్మనాథస్వామి కొలువై ఉన్న శ్రీకూర్మం నుంచి ఈ ఆలయం 12 కి.మీ దూరంలో ఉంది.

కథ

# కోడి చేసిన మేలు!



ఒక ఊరిలో సునీత, లత అనే ఇద్దరు స్నేహితురాళ్లు ఉండేవారు.

ఒకసారి ఇద్దరూ కలిసి వేసవి సెలవులకి సునీత వాళ్ల మామయ్య ఇంటికి వెళ్లారు.

అది పల్లెటూరు కావటంతో అక్కడ ఉన్న పొలాలు, చెట్లు, పూల తోటలు, ఇళ్ల చుట్టూ ఉండే కూరగాయల మొక్కలు వారికి బాగా నచ్చాయి.

సునీత వాళ్ల మామయ్య ఇంట్లో మేకలు, గొర్రెలు, బాతులను పెంచేవాడు. వాటిని చూసి వీరిద్దరూ చాలా సరదా పడ్డారు. అక్కడ వారికి ఒక తెల్లని కోడి ప్రత్యేకంగా కనిపించింది. మామయ్య కోడిని మిగతా పక్షులతో కలిపి ఉంచకుండా వేరుగా పెంచటం వారు గమనించారు. వారికి చాలా ఆశ్చర్యం వేసింది.

సునీత "మామయ్యా ! పెంపుడు జంతువుల్ని జాగ్రత్తగా చూస్తారని నాకు తెలుసు. కానీ మీరు దీన్ని చాలా గౌరవంగా చూస్తున్నారు. ఎందుకు?" అని అడిగింది.

అప్పుడు వాళ్ల మామయ్య "అవును! ఇది మాకు చాలా ప్రత్యేకమైనది" అన్నాడు.

"ఎందుకంత ప్రత్యేకత?" అడిగింది లత.

అప్పుడు మామయ్య "ఈ కోడి వాస్తవానికి మాది కాదు. ఎక్కడ నుంచి వచ్చిందో తెలియదు. ఒకసారి ఈ పశువుల కొట్టానికి నిప్పు అంటుకుంది. అప్పుడు ఈ కోడి మేమందరం


శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది, శ్రీరామ నవమి శుభాకాంక్షలతో......

SEVEN HILLS HIGH SCHOOL

Mancherial, Telangana State. Ph : 98495462322

48 YEARS Dedicated Journey

Established this institution in the year of 1976












President : GONE SHYAMSUNDER

Correspondent : GONE BHAGYALAXMI

నిర్వహణ : నయనశ్రీ

## భారత స్వాతంత్ర్య సమరయోధులు — నానాసాహెబ్ పురోహిత్



పూర్తి పేరు దిగంబర్ వినాయక్ పురోహిత్. మహారాష్ట్రకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు. 1907 మే 28న జన్మించారు. పురోహిత్ స్వాతంత్ర్యోద్యమంలో తీవ్రవాద పోరాటాలకు నాయకత్వం వహించారు. కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పురోహిత్ చురుకుగా పాల్గొన్నారు. స్వాతంత్ర్యానంతరం సుదీర్ఘకాలం లోక్‌సభ సభ్యుడిగానూ సేవలందించారు. 1994లో మరణించారు.



మేల్కొనే వరకూ కొక్కొరోకో.. కొక్కొరోకో అంటూ కూస్తూనే ఉంది. అప్పుడు మేం లేచి నీళ్లు తెచ్చి పోసి మంటల్ని ఆర్పి పశువుల్ని రక్షించాం. ఈ కోడే లేకపోతే కొట్టంతో పాటు మా ఇల్లు కూడా తగలబడిపోయేది. దాని వల్లే మేం ప్రాణాలతో బయటపడ్డాం. అప్పటి నుంచి ఆ కోడి చేసిన మేలుకి దాన్ని ప్రత్యేకంగా పెంచుకుంటున్నాం” అని సమాధానం చెప్పాడు రమేశ్.

“మనం చాలా చిన్న వాళ్లం. మనం ఎవరికీ ఏమీ చేయలేం అనుకుంటాం, కానీ ఒక్కోసారి మనం చేసే చిన్న సహాయం కూడా ఇతరులకు ఎంతగానో ఉపయోగపడుతుంది” అని మామయ్య వారికి వివరించాడు.

అప్పుడు సునీత, లత “మామయ్య వాళ్లింటికి రావడం వల్ల మాకు చాలా మంచి విషయాలు తెలిశాయి” అని సంబరపడ్డారు. ★

## జనరల్ నాలెడ్జ్

1. ప్రయాణం చేసిన దూరాన్ని కొలిచే సాధనాన్ని ఏమంటారు?
2. నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్కడుంది?
3. మెక్సికో దేశ కరెన్సీ ఏది?

సమాధానాలు : 1. ఓడో మీటర్; 2. పటియాలా (పంజాబ్); 3. పెసో.

## మెదడుకు మేత

అరచేతి కింద అరిసె.. ఏమిటది?

జవాబు : గోరింట

## మంచిమాట

తెలివితేటలు, సామర్థ్యం ఉన్నా సాధించాలన్న తపన లేకపోతే విజయానికి చేరువ కాలేవు!






# శ్రీవిశ్వావసు నామ సంవత్సర రాశిఫలాలు



సింహంభట్ల సుబ్బారావు

6300674054

ప్రభవాది 60 సంవత్సరాలలో 39వది విశ్వావసు నామ సంవత్సరం. ఈ ఏడాది ధాన్య దానం విశేష ఫలితాలనిస్తుంది. సంవత్సరాధిపతి రాహువు. రాహువు దోషపరిహారం కోసం దుర్గా మాతను, నాగదేవతను (సర్పాన్ని) పూజించాలి.

ఇక ఈ సంవత్సరానికి రాజు, సేనాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతి రవి, మంత్రి చంద్రుడు. పూర్వసస్యాధిపతి గురుడు, అపర సస్యాధిపతి కుజుడు, రసాధిపతి శని, నీరసాధిపతి బుధుడు. నవనాయకుల్లో ఆరుగురు పాపులు, ముగ్గురు శుభులు.


**పుష్కరాలు...** ఈ ఏడాది 15.05.2025వ తేదీ వైశాఖ శు. తదియ, గురువారం నుండి 26.05.2025వ తేదీ సోమవారం వరకు సరస్వతీ నదీ పుష్కరాలు.

**గ్రహణములు...** ఈ ఏడాది మన దేశంలో కనిపించే సూర్యగ్రహణాలు లేవు. 07.09.25వ తేదీ భాద్రపద పౌర్ణమి, ఆదివారం రాత్రి 9 గంటల 50 నిమిషాల నుంచి ఒంటి (1) గంట 31నిమిషాల వరకు సంపూర్ణ చంద్రగ్రహణం. ఇది శతభిషం, పూర్వాభాద్ర నక్షత్రాలలో ఏర్పడుతుంది. అందువల్ల కుంభరాశి వారు చూడరాదు.

అలాగే, 03.03.2026వ తేదీ ఫాల్గుణ పౌర్ణమి, మంగళవారం రాత్రి (తెల్లవారితే బుధవారం) 3గంటల 21 నిమిషాల నుంచి 6.47 వరకు పాక్షిక చంద్రగ్రహణం. ఇది పుబ్బ నక్షత్రంలో ఏర్పడుతుంది. అయితే ఈ గ్రహణం బహు స్వల్పంగా కనిపిస్తుంది. సింహరాశి వారు చూడరాదు.

రాజు రవి, మంత్రి చంద్రుడు మిత్రులు కావడం వల్ల పాలకుల మధ్య మరింత సమన్వయం ఏర్పడుతుంది. ప్రభుత్వాలు చేసే పనులు పారదర్శకంగా ఉండి అందరి మన్ననలు పొందుతాయి. ఆర్థికరంగం బలం పుంజుకుని దేశం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. ఇతర దేశాల్లో అలజడులు మనకు కొంత ఇబ్బంది కలిగించినా పటిష్టమైన విధానాల వల్ల ప్రజలపై ప్రభావం కనిపించదు. అయితే దేశం లోపల, బయట కొన్ని శక్తులు అశాంతి సృష్టించేందుకు ప్రయత్నాలు సాగిస్తాయి. రక్షణ రంగాన్ని మరింత పటిష్ట పరచే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు నెలకొని సైనికచర్యకు సైతం సిద్ధపడాల్సి ఉంటుంది. సంక్షేమంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారిస్తాయి. నూతన ఆయుధసంపత్తి సమకూరుతుంది. దేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో విశేష ప్రగతి సాధించి ఇతర దేశాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అయితే ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడతారు. ముఖ్యంగా చమురు, పప్పు ధాన్యాలు, బంగారం, వెండి, ఇనుము ధరలు పెరుగుతాయి. ఎర్రటి నేలల్లోని పంటలు విరివిగా పండుతాయి. ధాన్యం దిగుబడులు పెరిగి రైతులకు ఉత్సాహంగా ఉంటుంది. గిట్టుబాటు కూడా లభిస్తుంది. నువ్వులు, మినుములు, నూనెగింజల ఉత్పత్తులు కూడా ఆశాజనకంగా ఉంటాయి.

ఈశాన్యప్రాంతంలోనూ, దక్షిణాదిన వర్షాలు సమృద్ధిగా ఉంటాయి. మిగతా ప్రాంతాల్లో మధ్యస్థంగా కురుస్తాయి. షేర్ల మార్కెట్లు ఆటుపోట్లు ఎదుర్కొన్నా స్థిరత్వాన్ని కలిగి ఉంటాయి.



## అశాంతి... అలజడులు....

విశ్వావసు నామ సంవత్సరంలో కొన్ని గ్రహాల స్థితిగతులు అలజడులకు, విచిత్ర రోగాలకు, సర్వత్రా ఆందోళనలకు దారితీస్తాయి. సంవత్సరారంభం నుంచి మే నెల 6వ తేదీ వరకూ మీనరాశిలో చాతుర్గ్రహ (నాలుగు గ్రహాలు ఒకే రాశిలో) కూటమి వల్ల విశేష సూర్యతాపం, అకాల మరణాలు, యుద్ధ భయాలు, ధరల పెరుగుదల వంటి ఫలితాలు చూడాల్సిన పరిస్థితి.

ఏప్రిల్ 1వ తేదీ నుంచి 13 రోజుల పాటు మీనరాశిలోనే పంచగ్రహ కూటమి ఏర్పడనుంది. దీనివల్ల దుర్భిక్ష పరిస్థితులు, కొన్ని దేశాలలో వ్యాధుల వ్యాప్తి, జననష్టం, ప్రకృతి బీభత్సాలు వంటివి నెలకొంటాయి.

జూన్ ఒకటో తేదీ నుంచి జులై 28వ తేదీ వరకూ కుజరాహువుల పరస్పర వీక్షణాల వల్ల (సమసప్తకస్థితి) యుద్ధ వాతావరణం, ఉద్రిక్తతలు, కొన్ని వ్యాధులు వ్యాపించే సూచనలు.

ఉగాది నుండి సుమారు మూడు నెలల పాటు అపసవ్య రీతిన కాలసర్పదోష ప్రభావం కారణంగా వివిధ సమస్యలు, రోగాలతో ప్రజలు అవస్థ పడతారు. జాతీయ, అంతర్జాతీయ నేతలు కొందరిపై ఆరోపణలు, అరెస్టులు, ఆందోళనలు రేకెత్తవచ్చు.

డిసెంబర్ నుంచి 12 జనవరి, 2026 మధ్యకాలంలో తిరిగి చాతుర్గ్రహ కూటమి, ప్రకృతి వైపరీత్యాలు, ధరల భారం, కొన్నిచోట్ల కరవు పరిస్థితులతో కల్లోలంగా మారే అవకాశం. జనవరి 17- ఫిబ్రవరి 2వ తేదీ మధ్య తిరిగి చాతుర్గ్రహ కూటమి వల్ల విమాన, జలప్రమాదాలు, భూకంపాది భయాలు ఉంటాయి.

కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలకు ముప్పు, నేతలకు పదవీ గండాలు ఉంటాయి. ఇదే ఫలితాలు సర్వవ్యాప్తంగా ఉంటాయి. ప్రజలు ఆయా కాలాలలో దైవభక్తి కలిగి, తగిన పరిహారాలు జరుపుకుంటూ ఉండడం శ్రేయస్కరం.

## గ్రహసంచారం...

**ఈ సంవత్సరం మే 14 వరకు గురుడు వృషభరాశిలో సంచరిస్తాడు. మే 15 నుంచి అక్టోబర్ వరకు మిథునరాశిలోనూ, అక్టోబర్ 19 నుంచి నవంబర్ 11 వరకు కర్కాటక రాశిలో సంచరిస్తాడు. 12 నుంచి వక్రీకరించి మిథునరాశిలో పునఃప్రవేశించి సంవత్సరమంతా అదే రాశిలో సంచారం. ఇక శని మార్చి 29 వరకు కుంభరాశిలో సంచరించి, 30వ తేదీ నుంచి సంవత్సరమంతా మీనరాశిలో ఉంటాడు. అలాగే, రాహు, కేతువులు మే 19 వరకు మీనం, కన్యారాశులలోనూ, తదుపరి కుంభం, సింహరాశు ల్లోనూ సంచరిస్తారు.**

### మేషం : ఆదాయం-2 వ్యయం-14, రాజపూజ్యం-5, అవమానం-7

ఈ రాశి వారికి ఏలిననాటి శని ప్రారంభమైంది. గురు, రాహు,కేతువుల సంచారం అనుకూలం. సమస్యలు ఎదుర్కొన్నా మొత్తానికి సుఖసంతోషాలతోనే గడుపుతారు. శని ప్రభావం వల్ల ఆదాయం కంటే ఖర్చులు పెరిగి సతమతం అవుతారు. అనవసర వివాదాలతో చిక్కుల్లో పడతారు, అప్రమత్తతో పాటు, మౌనం మంచిది. ఇక గురుడు మే 18 వరకు వృషభరాశిలో సంచార సమయంలో ఆర్థిక లాభాలు, ఆస్తులు కొనుగోలులో ముందడుగు వేస్తారు. సంతాన సౌఖ్యం వంటి ఫలితాలు పొందుతారు. రాహు, కేతువుల నుంచి అనుకూల ఫలితాలే కనిపిస్తాయి.

ప్రధాన సమస్యల నుంచి బయటపడతారు. సోదరులు, బంధువుల నుంచి ఆశించిన మేర సహకారం లభిస్తుంది. నిరుద్యోగులకు అనూహ్యంగా ఉద్యోగావకాశాలు లభిస్తాయి. కొన్ని వ్యవహారాలలో మీ నిర్ణయాలు ఎంతగానో ఉపయోగపడతాయి. సమాజంలో పేరుప్రతిష్ఠలు నిలుపుకుంటారు. ఆరోగ్య విషయంలో శ్రద్ధ చూపండి. ముఖ్యంగా ఉదరం, ఎముకల సంబంధిత రుగ్మతలు ఎదుర్కొంటారు. కుటుంబంలో వివాహాది శుభకార్యాలు నిర్వహిస్తారు. విద్యార్థులకు కొత్త ఆశలు చిగురించి ఉత్సాహంగా ముందుకు సాగుతారు. కొన్ని విద్యావకాశాలు సాధిస్తారు.

ఇంటి నిర్మాణయత్నాలు కార్యరూపం దాలుస్తాయి. తరచూ తీర్థయాత్రలు చేస్తారు. శాస్త్ర, సాంకేతిక రంగాల వారికి పరిశోధనల్లో విజయాలు, కీర్తి దక్కుతుంది. వ్యాపారస్తులు ఊహించని విధంగా లాభాలు అందుకుంటారు. మధ్యలో కొన్ని అవాంత రాలు ఎదురైనా అధిగమిస్తారు. పెట్టుబడుల విషయంలోనూ వెనక్కితగ్గరు. ఉద్యోగస్తులు విధి నిర్వహణకు అంకితమై సత్తా చాటుకుంటారు. ఉన్నత హోదాలలోని వారి మన్ననలు పొందుతారు. కొందరికి బదిలీలు ఉండవచ్చు. పారిశ్రామికవర్గాల కృషి ఫలిస్తుంది. కొత్త కంపెనీల ఏర్పాటులో కీలక పాత్ర పోషిస్తారు. రాజకీయవర్గాలకు ఉన్నత పదవీయోగం.

కళాకారులు చేజారిన అవకాశాలు దక్కించు కుంటారు. వ్యవసాయదారులకు తగినంత పెట్టుబడులు సమకూరుతాయి. మే-అక్టోబర్ మధ్య కాలం, నవంబర్ నుంచి సంవత్సరాంతం వరకు సామాన్యంగానే గడుస్తుంది. శనైశ్చరునికి తైలాభిషేకాలు, ఆంజనేయ స్వామికి అర్చనలు, దుర్గాస్తోత్రాల పఠనం ఉత్తమం.

### వృషభం : ఆదాయం-11, వ్యయం-5, రాజపూజ్యం-1 అవమానం-3.

ఈ రాశివారికి శని,గురుల సంచారం విశేషంగా కలిసివస్తుంది. రాహువు కూడా కొంతమేర శుభాలనిస్తాడు. వీరికి ఆదాయం తగినంత లభించి ఉత్సాహం, ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులను అదుపులో ఉంచుకుని పొదుపు చర్యలు పాటిస్తారు. సమాజంలో గౌరవానికి లోటు రాదు. అయితే కుటుంబంలో కొంత వ్యతిరేకత రావచ్చు. మనశ్శాంతి లోపిస్తుంది. మొత్తానికి వీరికి అన్ని విధాలా గతం కంటే శుభఫలితాలు ఎక్కువగా ఉంటాయి. బంధువుల ద్వారా సంపూర్ణ సాయం అందుతుంది. వివాహాది శుభకార్యాల సందడితో సంతోషంగా గడుపుతారు. వాహన చోదకులు జాగ్రత్తలు పాటించడం మంచిది. కొన్ని ముఖ్య వ్యవహారాలలో విజయం సాధిస్తారు. కొన్ని సంఘటనలు ఆకట్టుకుంటాయి. శాస్త్ర, సాంకేతికరంగాలవారు విదేశీ ఆహ్వానాలు అంది పర్యటనలు చేస్తారు. విద్యార్థులు, నిరుద్యోగుల కృషి మొత్తానికి ఫలిస్తుంది. ఇంటి నిర్మాణాలు చేపడతారు. వ్యాపారస్తులు పెట్టుబడులను మరింత సమీకరించి విస్తరణ కార్యక్రమాలు చేపడతారు. అలాగే, లాభాలు అందుతాయి.

ఉద్యోగవర్గాలకు విధుల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. మే-అక్టోబర్ మధ్య మార్పులు జరిగే వీలుంది. పారిశ్రామిక, రాజకీయవర్గాల చిరకాల ఆశలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. కళాకారుల శ్రమ ఫలించి ఊహించని అవకాశాలు అందుకుంటారు. ఏడాది మధ్యలో ఘనవిజయాలు చూస్తారు. వ్యవసాయదారులకు రెండు పంటలూ సానుకూలం. అక్టోబర్, నవంబర్, జనవరి నెలల్లో కొన్ని సమస్యలు రావచ్చు. ముఖ్యంగా ఆరోగ్యపరంగా చికాకులు, ధనవ్యయం, మానసిక ఆందోళన వంటివి కలుగుతాయి. వీరు కేతువుకు పరిహారాలు చేయించుకుంటే మంచిది. అలాగే, విష్ణుసహస్రనామ పారాయణం చేయండి.

### మిథునం: ఆదాయం-14 వ్యయం-2, రాజపూజ్యం-4, అవమానం-3.

ఈ రాశి వారికి మే 15 నుంచి గురుడు రాణిస్తాడు. శని, రాహుకేతువులు మిశ్రమ ఫలితాలు ఇస్తారు. ఆదాయంతో పాటు, సమాజంలో కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. కొంత అదనపు ఖర్చులను తట్టుకోవలసి వస్తుంది. బంధువర్గం నుంచి సాయంతో పాటు విమర్శలు, ఒత్తిళ్లు పెరుగుతాయి. పరిచయాలు మరింత విస్తృతం కాగలవు. మిత్రుల సహకారం ఎంతగానో ఉంటుంది. ఆర్థిక విషయాలలో హామీలు ఇవ్వడం మంచిది కాదు. కుటుంబంలో మనస్పర్థలు, వివాదాలు మధ్యలో కొంత ఇబ్బంది కలిగిస్తాయి. అయినా మనోనిబ్బరంతో ప్రతి విషయంలోనూ ముందడుగు వేస్తారు. ఆరోగ్యపరమైన సమస్యలు చికాకు పరుస్తాయి. ముఖ్యంగా నరాలు, చర్మ సంబంధిత రుగ్మతలు బాధించవచ్చు. జీవిత భాగస్వామి ద్వారా ధనం లేదా ఆస్తి లాభం కలుగుతుంది. వారసత్వ ఆస్తి పొందే వీలుంది. గృహ నిర్మాణ యత్నాలు క్రమేపీ వేగవంతమవుతాయి. వివాహాది శుభకార్యాల నిర్వహణలో భాగస్వాములవుతారు.

తరచూ తీర్థయాత్రలు చేస్తారు. వాణిజ్య, వ్యాపారాలలో లాభాలకు లోటు రాకపోయినా కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులకు పని ఒత్తిడులు తగ్గి సత్తా చాటుకునే సమయం. ద్వితీయార్థంలో పదోన్నతులకు అవకాశముంది.




Estd : 1999
Recognised by Govt. of Telangana
BHARATI VIDYA BHAVAN
HIGH SCHOOL - DAY & RESIDENTIAL
Takkallapally Sridevi, M.A.
President & Vice Principal
Takkallapally Vineel, B.Tech.
Vice- President & AO
Takkallapally Buchibabu Rao, M.A., B.Ed.
Principal & Correspondent
26 Years of Dedicated Service
Trained, Experienced and Dedicated Teaching Faculty and Management
Shankarnagar, Vidyaranyapuri, Near K.U.'X' Roads, HANUMAKONDA. Ph: 0870-2432584


శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు
K. NIRANJAN REDDY
M.BA, LL.M, Dip.P.M&I.R,
Advocate High court of Telangana


PALAMOOR SEEDS
పాలమూర్ సీడ్స్
ఉత్పాదనలతో అధిక దిగుబడి మరియు ఆశించిన రాబడి వచ్చును
రైతుసోదరులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి శుభాకాంక్షలు
గత 35 సంవత్సరాలుగా రైతుల ఆదరణ పొందుతున్న కంపెనీ
PALAMOOR SEEDS PVT. LTD.
Admn. Office : # 1-3-159/6, Rajendranagar, Beside Sudarshan
Function Hall, MAHABUBNAGAR - 509 001 (T.S.), India.



శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
రామాయ రామ భద్రాయ రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ సీతాయా: పతయే నమ:
నల్లమిల్లి రామకృష్ణారెడ్డి
అనపర్తి శాసనసభ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్




పాత సంవత్సరపు చేదు,
తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ...
కొత్త ఆశలతో, కొత్త సంవత్సరంలో
అడుగిడుతున్న సందర్భంగా తెలుగు ప్రజలకు
శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది
మరియు శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
సందడి సురేందర్ రెడ్డి
భాజపా ప్రధాన కార్యదర్శి, భాగ్యనగర్, మలక్‌పేట జిల్లా. సెల్ : 9440276728

పారిశ్రామికవర్గాల వారు విరివిగా విదేశీ పర్యటనలు, కొత్త పరిశ్రమల ఏర్పాటుకు సమాయత్తం కాగలరు. రాజకీయవర్గాల వారు కొత్త నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తుకు మార్గం వేసుకుంటారు. కళాకారులు అవకాశాలు మరింతగా దక్కించుకుంటారు. విద్యార్థులకు మంచి ఫలితాలు. వ్యవసాయదారులకు పెట్టుబడులు సమకూరుతాయి. ఏప్రిల్, జూలై, నవంబర్ సాదాసీదాగా ఉంటాయి. ఆంజనేయ స్వామికి అర్చనలు చేయడం ఉత్తమం. అలాగే, విష్ణుధ్యానం మంచిది.

**కర్కాటకం : ఆదాయం-8, వ్యయం-2, రాజపూజ్యం-7, అవమానం-3.**

**మే** 14వరకు గురుడు విశేషమైన ఫలితాలు ఇస్తాడు. తదుపరి అక్టోబర్ 18 వరకు గురుని వ్యయరాశి సంచారం వల్ల ఖర్చులు పెరుగుతాయి. అవసరం లేని వాటికి ఖర్చు చేయాల్సిన పరిస్థితి, అక్టోబర్18-నవంబర్11 మధ్య కాలం గురుడు కర్కాటరాశిలో సంచారం శుభకరం. ఇది గురునికి ఉచ్ఛస్థితి కావడంతో పట్టింది బంగారమే అన్నట్లు ఉంటుంది. కలిసివచ్చే అంశం. గత రెండున్నరేళ్లుగా ఇబ్బందులు పెట్టిన అష్టమ శని దోషం తొలగినా మే 19 నుంచి అష్టమ రాహువు, కుటుంబస్థానంలో కేతు సంచారం ప్రతికూలం.

మొత్తానికి ఈ ఏడాది మిశ్రమ ఫలితాలు ఉంటాయి. రాబడితో సమానంగా ఖర్చులు ఉంటాయి. చేపట్టిన వ్యవహారాలు నెమ్మదిస్తాయి. ఎంతగా కష్టించినా ఫలితం ఆశించిన స్థాయిలో ఉండదు. అప్పుల ద్వారా వివిధ విషయాలపై ఒత్తిడులు ఎదుర్కొంటారు. కుటుంబపరంగా కొన్ని సమస్యలు ఎదురుకావచ్చు. జీవిత భాగస్వామితో విభేదిస్తారు. సంతానపరంగా కూడా కొన్ని ఇబ్బందులు ఏర్పడతాయి. ఇంటి నిర్మాణయత్నాలు అక్టోబర్-నవంబర్‌లలో సానుకూలమవుతాయి. అష్టమ రాహు దోషం వల్ల వాహనాల విషయంలో అప్రమత్తత అవసరం. వివాదాలకు దూరంగా ఉండడం మంచిది. అలాగే ఉదర, ఎముకలకు సంబంధించిన రుగ్మతలు ఇబ్బంది కలిగిస్తాయి. ప్రథమార్థంలో బంధువుల రాకతో కుటుంబంలో సందడి వాతావరణం నెలకొంటుంది. నిరుద్యోగులకు ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. గృహంలో శుభకార్యాల హడావిడి ఉంటుంది.

ఆస్తుల తగాదాలు నేర్పుగా పరిష్కరించుకుంటారు. కోర్టు కేసులలో విజయం సాధిస్తారు. వాణిజ్య, వ్యాపారాలలో లాభాలు అందుతాయి. ఊహించని భాగస్వాములు జత కడతారు. ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు. కొత్త బాధ్యతలు మీదపడి సతమతం కాగలరు. పారిశ్రామికవర్గాలకు అనుకున్న కార్యాలలో అడ్డంకులు కొంత తొలగుతాయి. రాజకీయవర్గాల వారికి మిశ్రమంగా ఉంటుంది. కళాకారులు అనుకున్నది సాధించినా కొంత కష్టపడాలి. విద్యార్థుల కృషి ఫలిస్తుంది. అయితే విదేశీ విద్యావకాశాల యత్నాలు నెమ్మదిగా సాగుతాయి. వ్యవసాయదారులలో కొత్త ఆశలు చిగురిస్తాయి. గురు, రాహు, కేతువులకు పరిహారాలు చేయడం మంచిది.



**సింహం : ఆదాయం-11, వ్యయం-11, రాజపూజ్యం-3, అవమానం-6**

**ఈ** రాశివారికి అక్టోబర్18- నవంబర్11 మధ్య గురుడు కర్కాటకరాశిలో సంచారం మినహా, మిగతా కాలమంతా శుభదాయకుడే. ఇక అష్టమ శని సంచారం ప్రభావం చూపుతుంది. జన్మరాశిలో కేతువు, సప్తమంలో రాహువు కూడా మిశ్రమంగా ఫలితాలు ఇస్తారు. గురుని ప్రభావంతో ఆదాయం సమకూరినా శని ప్రభావం వల్ల వృథా ఖర్చులు వచ్చిపడతాయి. కుటుంబంలో కలహాలు, మానసిక సంఘర్షణ మధ్య గడుపుతారు. అయితే గురుబలం వల్ల కొంత గట్టెక్కుతారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలపై అధికంగా దృష్టి సారిస్తారు. నవమ రాహువు కారణంగా భార్యాభర్తల మధ్య మనస్పర్థలు నెలకొనవచ్చు. కొంత సంయమనం పాటిస్తూ ముందుకు సాగడం ఉత్తమం. ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతూ, సమయానుసారం ఆహార విహారాదులు పూర్తి చేయడం మంచిది. అత్యవసర పరిస్థితుల్లో నమ్ముకున్న వ్యక్తులే ముఖం చాటేసే అవకాశం ఉంది. సమాజంలో విశేష గౌరవం పొందుతారు. కుటుంబంలో మాత్రం వ్యతిరేకత కనిపిస్తుంది. వివాహయత్నాలు సఫలమవుతాయి. ముఖ్య వ్యవహారాలు కొంత ఆలస్యంగా పూర్తి కాగలవు. వాహనాలు, కొత్త ఇల్లు కొనుగోలు చేస్తారు. కోర్టు వ్యవహారాలు నలుగుతూనే ఉంటాయి. వ్యాపార, వాణిజ్యరంగాల పెట్టుబడులకు ఇబ్బంది ఉండదు. అయితే సరైన ఆదాయం సమకూరక ఆందోళన చెందుతారు. ఉద్యోగులకు ఆకస్మిక మార్పులు ఉండవచ్చు. శాస్త్ర, సాంకేతిక రంగాల వారికి మంచి గుర్తింపు లభించే కాలం. పారిశ్రామికవర్గాలవారు తరచూ విదేశీ పర్యటనలు చేస్తారు. రాజకీయ వర్గీయులకు ఒక పిలుపు ఊరటనిస్తుంది. కళాకారులకు కొత్త అవకాశాలు ఉత్సాహాన్నిస్తాయి. విద్యార్థులు శ్రమానంతరం ఫలితాలు సాధిస్తారు. వ్యవసాయదారులకు రెండవ పంట లాభిస్తుంది. అక్టోబర్-నవంబర్ మధ్య మరింత అప్రమత్తతో మెలగాలి. శనికి పరిహారాలు చేయించుకోవాలి. నృసింహ స్తోత్రాలు పఠించండి.

**కన్య : ఆదాయం-14, వ్యయం-2, రాజపూజ్యం-6, అవమానం-6**

**ఈ** రాశివారు గురుబలంతో ముందుకు సాగుతారు. సప్తమంలో శని కొంత ప్రతికూలం కాగా, రాహుకేతువుల ప్రభావం మిశ్రమంగా ఉంటుంది. మొత్తానికి వీరికి ఎదురులేని కాలమనే చెప్పాలి. ఆర్థిక విషయాలలో ఎనలేని ప్రగతి సాధిస్తారు. ఆశలు వదులుకున్న ధనం కూడా అందుతుంది. కోర్టు వ్యవహారాలలో అనుకూల తీర్పులు రావచ్చు. మీ ఆలోచనలు కుటుంబసభ్యులు ఆచరిస్తారు. కొన్ని సమస్యలు తీరి మానసిక ప్రశాంతత చేకూరుతుంది. ఆస్తులు కొనుగోలుకు సమాయత్తమవుతారు. సంవత్సరం మధ్యలో గృహ యోగం, వివాహాది శుభకార్యాల నిర్వహణ వంటి వాటికి ఖర్చు చేస్తారు. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తారు.

వ్యాపార, వాణిజ్య రంగాల వారికి ఇతోధికంగా లాభాలు రాగలవు. అలాగే, భాగస్వాములతో వివాదాలు తీరతాయి. ఉద్యోగులకు ఉన్నత హోదాలు రావచ్చు. పారిశ్రామిక వర్గాల కృషి ఎట్టకేలకు ఫలించి నూతన ప్రాజెక్టులు చేపడతారు. ఐటీ నిపుణులకు చెప్పుకోతగిన మార్పులు ఉంటాయి. రాజకీయవేత్తలకు పదవులు, సన్మాన యోగాలు కలుగుతాయి. కళాకారులు అవకాశాలతో ఉక్కిరిబిక్కిరి కాగలరు. వ్యవసాయదారుల ఆశలు నెరవేరతాయి. అయితే సప్తమ శని, వ్యయంలో కేతువు ప్రభావం వల్ల చర్మ, నరాలు, జ్వర సంబంధిత రుగ్మతలు బాధించవచ్చు. జీవిత భాగస్వామితో కొన్ని విభేదాలు నెలకొంటాయి. తొందరపాటు మాటలు లేకుండా, ఆచితూచి వ్యవహరిస్తూ సాగడం మంచిది. మే 18వరకు ప్రయాణాలు, ఇతర ముఖ్య

వ్యవహారాలలో మరింత జాగ్రత్తలు పాటించాలి. మిగతా నెలలు అనుకూలమే. శని, కేతువులకు పరిహారాలు చేయించుకోవాలి. శ్రీదత్తాత్రేయ స్వామి స్తోత్రాలు పఠించండి.

**తుల : ఆదాయం-11, వ్యయం-5, రాజపూజ్యం-2, అవమానం-2**

**ఈ** రాశివారికి మే14తో అష్టమ గురుదోషం తొలగిపోనుంది. ఇక అంతా మంచిరోజులే. ప్రధానంగా గురు, శని అనుకూల సంచారం శుభకరం. రాహు, కేతువులు సామాన్య ఫలితాలు ఇస్తారు. మొత్తానికి గతం కంటే అద్భుతమైన ఫలితాలు చూస్తారు. ముఖ్యంగా ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తారు. ఇతరుల వద్ద నిలిచిపోయిన ధనం చేతికందుతుంది. స్థిరాస్తులు సైతం సమకూరుతాయి. ముఖ్యంగా తండ్రి ద్వారా రావలసిన ఆస్తులు దక్కవచ్చు. కుటుంబం లోనూ ప్రశాంతత చేకూరుతుంది. గతకొంత కాలంగా భార్యాభర్తల మధ్య నెలకొన్న మనస్పర్థలు తొలగి సమన్వయంతో ముందుకు సాగుతారు. సంతాన విషయంలో మీ అంచనాలు నిజం కాగలవు. శత్రువులుగా మారిన బంధువులు కొందరు తప్పిదాన్ని తెలుసుకుంటారు. వివాహాది శుభకార్యాలకు డబ్బు వెచ్చిస్తారు. కొన్ని సమస్యలు తీరి ఊరట చెందుతారు. సమాజంలో కీర్తిప్రతిష్ఠలు పొందుతారు. వాహన, గృహయోగాలు కలుగుతాయి. కాంట్రాక్టర్లకు ఊహించని టెండర్లు దక్కవచ్చు. తరచూ తీర్థయాత్రలు చేస్తారు.

వాణిజ్య, వ్యాపారాలు లాభాల దిశగా సాగుతాయి. కొత్త పెట్టుబడులకు సైతం అనుకూలం. ఉద్యోగస్తులకు పైస్థాయి వారి కీలక సలహాలు అందుతాయి. కొందరికి పదోన్నతులు సంభవం. పారిశ్రామికవర్గాలకు చిక్కులు తొలగి ప్రోత్సాహకరంగా ఉంటుంది. రాజకీయ నాయకుల ఆశయాలు ఫలించే శుభకాలం. విద్యార్థులు మంచి ర్యాంకులు సాధిస్తారు. వ్యవసాయదారులకు నూతనోత్సాహం. శాస్త్రసాంకేతిక రంగాల వారు పరిశోధనల్లో విజయాలు సాధిస్తారు. మే వరకూ ఆరోగ్య, కుటుంబసమస్యలు. వృథా ఖర్చులు ఎదురవుతాయి. వివాదాలకు దూరంగా ఉండండి. ఈకాలంలో గురునికి పరిహారాలు చేయించుకోవాలి. జులై, ఆగస్టు, సెప్టెంబర్‌లలో ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం మంచిది. ఆంజనేయ దండకం పఠించడం ఉత్తమం.

**వృశ్చికం : ఆదాయం-2, వ్యయం-14, రాజపూజ్యం-5, అవమానం-2**

**ఈ** రాశివారికి గురు, రాహువుల ప్రతికూల సంచారం పరీక్షాకాలంగా ఉంటుంది. మే 14 నుంచి అక్టోబర్ 18 వరకు, తిరిగి నవంబర్ 11 నుంచి అష్టమ గురు దోషం. మే 19 నుంచి సంవత్సరమంతా అర్ధాష్టమ రాహు దోషం ఇబ్బందులు కల్పించవచ్చు. ఆర్థికంగా ఇబ్బందులు లేకున్నా ఖర్చులు అధికమై సతమతం కాగలరు. నిరుద్యోగులకు వచ్చిన అవకాశాలు చేజారి నిరాశ చెందుతారు. శుభకార్యాల రీత్యా ఖర్చులు చేస్తారు. మీ మాటకు కుటుంబంలోనే వ్యతిరేకత రావచ్చు. ప్రతి వ్యవహారాన్ని ఒకటికి రెండుసార్లు ఆలోచించడం మంచిది. ఏ నిర్ణయమైనా ఆప్తుల సలహా మేరకు తీసుకోవడం ఉత్తమం. మిత్రులు, సన్నిహితులతో అకారణంగా వైరం. వాహనాలు, భూములు కొనాలన్న ఆలోచన కలిగి ఆదిశగా అడుగులు వేస్తారు. అయితే కష్టసాధ్యమైనా ప్రయత్నం ఫలిస్తుంది. ఇంతకాలం మీరే సాయం అందించగా, ప్రస్తుతం వెనుకడుగు వేయాల్సిన పరిస్థితి. చిత్రవిచిత్రమైన సంఘటనలు ఎదురై ఆశ్చర్యపడతారు. అక్టోబర్-నవంబర్ మధ్య గురుబలం వల్ల ఆకస్మిక ధనలబ్ధి. మానసిక ప్రశాంతత, పరిపూర్ణ ఆరోగ్యం సమకూరుతాయి. శాస్త్రసాంకేతిక రంగాల వారు తమ ప్రతిభను చాటుకుంటారు. వ్యాపారాలలో లాభనష్టాలు సమస్థాయిలో ఉండవచ్చు. ఉద్యోగస్తులకు విధుల్లో కొన్ని అవాంతరాలు వచ్చిన అధిగమిస్తారు. కొన్ని బదిలీలు నిలిచిపోయే అవకాశం ఉంది. పారిశ్రామిక వర్గాలకు విదేశీ పర్యటనలు, కొత్త సంస్థలకు అనుమతుల కోసం యత్నిస్తారు. రాజకీయవర్గాలకు సరైన గుర్తింపు దక్కవచ్చు. కళాకారులకు అనుకోని అవకాశాలు కొంత ఊరటనిస్తాయి. విద్యార్థుల యత్నాలు శ్రమానంతరం ఫలిస్తాయి. వ్యవసాయదారులకు రెండవ పంట లాభిస్తుంది. గురుని అష్టమస్థితి, రాహువు అర్ధాష్టమ స్థితి వల్ల మానసిక ఆందోళన. చికాకులు. ఇతరులతో మాటపడాల్సిన పరిస్థితి ఉంటుంది. కనకధారా స్తోత్రాలు పఠిస్తే మంచిది.

**ధనుస్సు : ఆదాయం-5, వ్యయం-5, రాజపూజ్యం-1, అవమానం-5.**

**కొ**న్ని సమస్యలు, ఇబ్బందులు ఎదురైనా అత్యంత చాకచక్యంతో పాటు దైవకృపతో అధిగమిస్తారు. మనోబలమే ఆయుధంగా భావించాలి. పట్టుదల, దీక్షలతో ముందుకు సాగితే మంచి ఫలితాలు సాధిస్తారు. అర్ధాష్టమ శనితో పాటు, మే 14 వరకు, తిరిగి అక్టోబర్- నవంబర్ మధ్య అష్టమ గురుడు దోషకారులు. రాహు,కేతువులు శుభ ఫలితాలు ఇస్తారు. శని, అష్టమ గురుడు ఆరోగ్యంపై ప్రభావం చూపుతారు. ఆయా కాలాల్లో కొంత జాగ్రత్తలు పాటించడం మంచిది. అలాగే, నేత్ర, ఉదర, హృదయ సంబంధిత రుగ్మతలు బాధించవచ్చు. పేరు ప్రతిష్ఠలకు కూడా భంగం కలుగుతుంది. ఎవరినీ అతిగా విశ్వసించకుండా దైవంపై భారం మోపి ముందుకు సాగడం మంచిది. ప్రయాణాల్లోనూ విలువైన వస్తువులు చేజారే వీలుంది. కుటుంబంలో సమస్యలు పెరిగి సవాలుగా నిలుస్తాయి. కొన్ని వ్యవహారాలలో పట్టువిడుపు ధోరణి మంచిది. ఇక డిసెంబర్ నుంచి గురుడు శుభఫలితాలు ఇస్తాడు. ఆదాయం పెరిగి అవసరాలకు లోటు రాదు. అలాగే, మానసిక ప్రశాంతత, ఒడుదొడుకుల నుంచి విముక్తి లభిస్తుంది. ఉద్యోగయత్నాలు కలసివస్తాయి.

వాణిజ్య, వ్యాపారాలలో లాభనష్టాలను సమానంగా స్వీకరించాల్సి వస్తుంది. అయితే భాగస్వాముల చేయూతతో సమస్యలు తీరతాయి. ఉద్యోగస్తులకు పనిభారం మరింతగా పెరిగినా కొంత కీర్తి కూడా దక్కుతుంది. అయితే సంవత్సరాంతంలో పదోన్నతులు దక్కవచ్చు. పారిశ్రామికవర్గాల యత్నాలు ముందుకు సాగని పరిస్థితి. అధికారుల నుండి సమస్యలు రావచ్చు. రాజకీయ వర్గాలకు గందరగోళ పరిస్థితి నెలకొన్నా గౌరవానికి లోటు రాదు. కళాకారులు అనుకున్న అవకాశాలు సాధించేందుకు శ్రమపడాలి. విద్యార్థులకు ఒత్తిడులు పెరుగుతాయి. వ్యవసాయదారులకు ద్వితీయార్థంలో అనుకూలస్థితి. శని, గురులకు తగిన పరిహారాలు చేసుకుంటూ ఉండాలి. రుద్రాభిషేకాలు చేయించుకుంటే మంచిది.





శ్రీమతి మల్లంపాటి ఆయుష్మతీ దేవి

జననం : 19-03-1944

మరణం: 12-03-2025

## శ్రద్ధాంజలి

పూజ్యులైన మా అమ్మ
శ్రీమతి మల్లంపాటి ఆయుష్మతీ దేవి గారు
12-03-2025 బుధవారం రాత్రి 11:35 కి
స్వర్గస్తులయ్యారని తెలియజేయుటకు చింతిస్తున్నాము .
అనురాగం, ఆప్యాయత, మంచితనానికి మారుపేరుగా
నిలిచిన మీరు మా నుంచి దూరం కావడం మాకు తీరనిలోటు.
మీ జ్ఞాపకాలు మా మదిలో
ఎల్లప్పుడు మెదులుతూనే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతున్ని ప్రార్థిస్తూ శోకతప్త హృదయంతో...

మల్లంపాటి కుటుంబ సభ్యులు
9000004096


Manufactured, Packed & Marketed by:

**BHAGYANAGAR LABORATORIES**

S-12, EEIE, PHASE - II, BALANAGAR, HYDERABAD, TELANGANA – 500037, INDIA.
email: bhagyalabs@rediffmail.com, www.bhagyalabs.com

**Our Products**

- Chelates of Zn, Fe, Mn, Ca, Cu, Mg and their Mixtures as per various State Grades
- Sulphates of Zn, Fe, Mn, Cu, Mg and their Mixtures as per various State Grades
- Boron fertilizers – Deca, Penta & Octa (10.50%, 14.50%, 20%)
- Zinc Oxide Suspension Concentrate 39.50%
- Liquid Calcium 11%
- Boron Ethanolamine 10%
- Potassium Thiosulphate
- Calcium Thiosulphate
- WSFs : Potassium Nitrate, Calcium Nitrate, MAP, MKP, 19-19-19, 28-28-0 etc.

**Licensed to market in:** Telangana, Andhra Pradesh, Karnataka, Chattisgarh, Madhya Pradesh, Rajasthan, Punjab, Haryana, Himachal Pradesh and Uttar Pradesh with more to follow!

**Looking at:** Potential tie-ups for marketing of our products in various states through multiple channel partners like Distributors / Wholesalers / Dealers / selling Agents / Corporate Fertilizer Companies etc, both in retail, others' brands retail and bulk . Inclusion of new line of products (Organics, Bios etc) from other reputed manufacturers for retail marketing and trade.

శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలు

Since 1975

ISO 9001:2015 Certified




♦ Bhagya ZINOX - Zinc Oxide Suspension Concentrate ♦ Bhagya Caliq - Concentrated Liquid Calcium 11% ♦ Bhagya BETA - Boron Ethanolamine 10%
♦ Bhagya CropBoost - Potassium Thiosulphate ♦ Bhagya GreenYield - Calcium Thiosulphate



జాగృతి పాఠకులకు, శ్రేయోభిలాషులకు, రచయితలకు
శ్రీ విశ్వావసునామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలతో...
రామాయ రామ భద్రాయ
రామచంద్రాయ వేధసే
రఘునాథాయ నాథాయ
సీతాయాః పతయే నమః
Narri Naveen Kumar
Vice President, Nyayavadhi Parishad High court of Telangana




శ్రీ విశ్వావసు నామ సంవత్సర
ఉగాది & శ్రీరామ నవమి
శుభాకాంక్షలు
SPR Interiors
ONE STOP SOLUTIONS FOR INTERIORS
Design Consultancy
Constructions
Furnishings
Turnkey Projects !
Venu Gopal Reddy
+91 76590 05999
www.sprinteriorsg.com
spr_interiors



**మకరం : ఆదాయం-8 వ్యయం-14, రాజపూజ్యం-4, అవమానం-5**

**ఈ** రాశివారికి మే 14 వరకు, తిరిగి అక్టోబర్-నవంబర్ మధ్య గురుడు యోగకారకుడు, మిగతా కాలమంతా దోషకారి. శని సంవత్సరమంతా శుభ ఫలితాలు ఇస్తాడు. ఇక రాహు, కేతువుల సంచారం మిశ్రమంగా ఉంటుంది. ఆర్థికంగా కొంత ఇబ్బందులు పడతారు. ఖర్చులు అధికమై అప్పుల కోసం యత్ని స్తారు. అయితే సమాజంలోనూ, కుటుంబంలోనూ మీ మాటే చెల్లుబాటు కాగలదు. మీకు దూరంగా ఉన్న వ్యక్తులు దగ్గరకు చేరడం సంతోషాన్నిస్తుంది. స్థిరాస్తి వివాదాలు పరిష్కారానికి చేరువగా ఉంటాయి. ఆపదలో ఉన్నవారికి చేతనైన సహాయం అందించేం దుకు ముందుంటారు.

ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించి పూర్తి చేస్తారు. కొత్త ఉద్యోగ ప్రయత్నాలలో సఫలమవుతారు. జీవిత భాగస్వామితో మరింత సఖ్యత నెలకొంటుంది. బంధుమిత్రులతో మీ అభిప్రాయాలను పంచు కుంటారు. కొన్ని సేవా కార్యక్రమాలు చేపడతారు. తరచూ ప్రయాణాలు సంభవం. విదేశీ ప్రయాణాలు కూడా ఉండవచ్చు. శుభకార్యాల నిర్వహణకు సమాయత్తమవుతారు. ఆర్థికంగా కొంత ఒడుదొడు కులు ఎదురైనా ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేస్తారు. ఆరోగ్యం కూడా తరచూ ఇబ్బంది కలిగిస్తుంది. వైద్యసేవలు అవసరం కావచ్చు. రాహు, కేతువులు, మే-అక్టోబర్ మధ్య కాలంలో, డిసెంబర్ తరువాత గురుని ప్రభావంతో కొన్ని హఠాత్తు పరిణామాలు, సంఘటనలు ఎదురుకాగలవు. నరాలు, చర్మ సంబంధిత రుగ్మతలు కలిగే అవకాశం. మొత్తానికి వీరు మనోనిబ్బరంతో గడపడం ఉత్తమం.

ఇక వాణిజ్య, వ్యాపారాలలో సమన్వయం పాటించాలి. లాభాలు దక్కినా వాటిని నిలబెట్టు కోవాలి. ఉద్యోగస్తులు విధుల పట్ల అంకితభావం చూపుతారు. ఇంతకాలానికి సరైన గుర్తింపు దక్కుతుంది. పారిశ్రామికవర్గాలకు ఊహించని రీతిలో అనుమతుల దక్కి ఒప్పందాలు కుదురుతాయి. రాజకీయవేత్తలకు నవంబర్ అత్యంత శుభదా యకంగా ఉంటుంది. కళాకారులు స్వయంగా నిర్ణయాలు తీసుకుని అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి. శాస్త్ర, సాంకేతిక రంగాల వారికి మునుపటి కంటే మెరుగ్గా ఉంటుంది. విద్యార్థులకు ఆశించిన విధంగా ఫలితాలు రావచ్చు. వ్యవసాయ దారుల కృషి, యత్నాలు ఫలిస్తాయి. గురు, రాహు, కేతువులకు పరిహారాలు చేయడం, దుర్గాదేవిని ఆరాధించడం మంచిది.



**కుంభం : ఆదాయం-8, వ్యయం-14, రాజపూజ్యం-7, అవమానం-5**

**ఈ** రాశి వారికి ఏలినినాటి శని చివరి భాగానికి చేరుకుంది. అయితే శని సువర్ణమూర్తి కావడం శు భకరం. గురు సంచారం కూడా శుభదాయకమే. ఇక జన్మరాశిలో రాహువు, సప్తమంలో కేతువు సంచారం ప్రతికూల అంశాలు. మొత్తానికి వీరికి శని, గురులు మంచి ఫలితాలు ఇస్తారు. ధనానికి లోటు రాకుండా గడచిపోతుంది. ఎవరిపైనా ఆధారపడకుండా వ్యవహారాలు చక్కదిద్దుకుంటారు. ఒక సమాచారం మీకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇంట శుభకార్యాల హడావిడి పెరుగుతుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి. భార్యాభర్తల మధ్య నెలకొన్న అపోహలు తొలగు తాయి. వాహనాలు, ఖరీదైన ఇళ్లు కొనుగోలు చేస్తారు. నిరుద్యోగుల చిరకాల కోరిక నెరవేరే కాలం.

సమాజంలో పేరుప్రతిష్ఠలు పెరుగుతాయి. అనుకున్నది సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటారు. కోర్టు వ్యవహారం కొలిక్కి వచ్చే అవకాశముంది. అక్టోబర్-నవంబర్ మధ్యకాలంలో అనారోగ్యం. ముఖ్యంగా నరాలు, జ్వర సంబంధిత రుగ్మతలు బాధిస్తాయి. వాణిజ్య,వ్యాపారాలు క్రమేపీ పుంజుకుని లాభాలు ఊరటనిస్తాయి. కొత్త వ్యాపారాలు కూడా ప్రారంభిస్తారు. ఉద్యోగులకు పదోన్నతులతో కూడిన బదిలీలు ఉంటాయి. పనిభారం నుంచి ఉపశమనం. పారిశ్రామికవర్గాలకు ఉత్సాహవం తంగా గడుస్తుంది. రాజకీయవర్గాలకు కొత్త పదవులు దక్కే సూచనలు. వీరి మాటకు తిరుగు ఉండదు. కళాకారుల కలలు ఫలిస్తాయి. మంచి గుర్తింపు లభిస్తుంది. విద్యార్థులకు రెండుమూడు అవకాశాలు దక్కవచ్చు. వ్యవసాయదారులకు రెండవ పంట లాభసాటిగా ఉంటుంది. శనికి తైలాభిషేకాలు, దుర్గాదేవికి కుంకుమార్చనలు చేయడం ఉత్తమం.




**మీనం : ఆదాయం-5, వ్యయం-5 రాజపూజ్యం-3, అవమానం-1**

**ఈ** జన్మరాశిలో శని సువర్ణమూర్తి కావడం, రాహువు, కేతువులు కూడా సువర్ణమూర్తులుగా సంచారం, మే 14 తరువాత గురుని ప్రభావంతో కొంత అనుకూల ఫలితాలు. ఆదాయానికి ఎటువంటి ఇబ్బంది లేకుండానే సర్దుబాటు కాగలదు. అప్పులు చేసినా వెనువెంటనే తీరుస్తారు. ఇష్టమైన వ్యక్తులు మరింత దగ్గరవుతారు. తీర్థయాత్రలు విరివిగా చేసి ఆధ్యాత్మికతను పెంచుకుంటారు. సంవత్సర ప్రారంభంలో కొన్ని సమస్యలు, కార్యక్రమాలలో అవాంతరాలు ఎదురైనా మనోబలంతో అధిగమిస్తారు. అలాగే, ఆరోగ్యం కొంత సహకరించక ఇబ్బంది పడతారు. అయితే త్వరగానే స్వస్థత చేకూరుతుంది. చేసే పనిపై ఏకాగ్రత కలిగి సమయానికి పూర్తి చేస్తారు. ఆలోచనలు వెంటనే అమలు చేస్తారు. బలమైన ప్రత్యర్థులు కూడా మీ మంచితనానికి విధేయులై మసలుకుంటారు. కుటుంబంలో వివాహాది శుభకార్యాలు నిర్వహిస్తారు. ఉద్యోగార్థులు తమ ప్రయత్నాలలో సఫలం చెందుతారు. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. అలాగే, ఇళ్ల నిర్మాణం లేదా కొనుగోలుకు సన్నద్ధమవుతారు. కాంట్రాక్టర్లు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ద్వితీయార్థంలో మరింత లబ్ధి పొందుతారు. వాణిజ్య, వ్యాపారవేత్తలు పెట్టుబడులు అంది ముందడుగు వేస్తారు.

సంస్థలను మరింత విస్తరించే దిశగా అడుగులు వేస్తారు. ఉద్యోగులపై ఒత్తిడులు పెరిగినా అధిగమి స్తారు. పైస్థాయి నుంచి ప్రోత్సాహం ఉంటుంది. రాజకీయవర్గాలకు ప్రజాదరణ పెరుగుతుంది. పారిశ్రామికవర్గాల వారు తరచూ విదేశీ పర్యటన లతో గడుపుతారు. కళాకారులను అవకాశాలతో పాటు విజయాలు వరిస్తాయి. విద్యార్థులకు శ్రమానంతరం మంచి ఫలితాలు రాగలవు. వ్యవసాయదారులు రెండవ పంటలో లాభాలు పొందుతారు. శని, రాహు, ప్రథమార్ధంలో గురునికి పరిహారాలు చేయాలి. అలాగే, నృసింహ స్తోత్రాలు పఠనం ఉత్తమం.

**సర్వేజనా సుఖినోభవంతు...** ★



నిర్వహణ : పోపూరి విశ్వనాథ్ 9133197111

# పదరసం - 506

### ఆధారాలు

**అడ్డం**

1) దొంగతనంగా లాలూచీ పడటం (5)
4) శూన్యం కోల్పోయిన విశ్వాసం (3)
6) ఖాళీ, బోలు (అటునుంచి) (2)
8) తెలుగుపద్య ప్రయోగంలో ప్రముఖమైన ఉపజాతి (5)
11) తిరగబడ్డ కష్టాలు (3)
13) భర్త సరిగాలేదు (2)
15) ఉద్యోగులు, పరివారం విడిపోయారు (3)
18) సాధారణంగా పెండ్లివారికిచ్చే బస (3)
19) విపరీతమైన భయంవేస్తే ఇవి పడతాయట(5)
20) తన భూమిని ఇతరులకు సాగుకు ఇచ్చే ఒప్పందం సరిగాలేదు (2)
21) తన తర్వాత ఆస్తిపాస్తుల పంపకపత్రం (4)
23) జన్మ (3)
25) నువ్వులతో చేసే తర్పణ. ఏదన్నా దక్కకపోతున్న నిందార్థంగా కూడా వాడుతున్నారు (5)
26) జవాబు సవ్యంగా లేదు (3)
27) సూక్తులు(నిందార్థంలో ఎక్కువ వాడతారు)(3)

**నిలువు**

1) ఎక్కువ తక్కువలు, కష్టానష్టాలు (4)
2) మోసం, భ్రాంతి పైకొచ్చింది (2)
3) రెమ్మ, సన్నం (3)
4) చాలా పెద్దకథ (3)
5) అబద్ధం (2)
7) పిడికెడు (3)
9) తెల్లనిది, సున్నం (2)
10) కిందికి వచ్చు (2)
12) ఇరుకు, కష్టం (3)
14) ప్రారంభించు (5)
16) పైకొచ్చిన వెన్నెల (3)
17) 8 అడ్డానికి ప్రసిద్ధి ఈ కవి (3)
18) అహంకారంతో ప్రవర్తించు (4)
20) పైకి ప్రాధేయపడు (4)
22) అసహ్యం (3)
23) ఒక వ్యంజన (వంటకం) విశేషం (3)
24) ఇవి నూరుతున్నారంటే ప్రత్యర్థి మీదకి దాడికి దిగుతున్నట్లు (3)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | ■ | 4 | | 5 | ■ |
| | ■ | | ■ | | ■ | | ■ | 6 | 7 |
| | ■ | ■ | 8 | | 9 | | 10 | ■ | |
| 11 | | 12 | ■ | ■ | | ■ | 13 | 14 | |
| ■ | ■ | 15 | | 16 | ■ | 17 | ■ | | ■ |
| 18 | | | ■ | 19 | | | | | ■ |
| | ■ | ■ | 20 | | ■ | | ■ | | ■ |
| 21 | | | | ■ | 22 | ■ | 23 | | 24 |
| | ■ | ■ | 25 | | | | | ■ | |
| ■ | 26 | | | ■ | | ■ | 27 | | |

### పదరసం - 505 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| కొ[1] | స | రి[2] | కొ | స[3] | రి | ■ | బ్బ[4] | ట్లు[5] | బొ |
| లు | ■ | ల్ల | ■ | త | ■ | బొం[6] | ■ | వా | ■ |
| వు[7] | రు[8] | అ | ■ | మ[9] | డ | త | పే[10] | చీ | ■ |
| ■ | తా | ■ | మ[11] | తం | ■ | ■ | ద | ■ | గు[12] |
| ■ | ల | ■ | రం | ■ | తుం[13] | ట | రి | ■ | న |
| కుం[14] | జ | ర[15] | యూ | ధం | బు | ■ | కం[16] | భూ[17] | పం |
| కు | ■ | గ | ■ | ■ | రు | ■ | ■ | త | ■ |
| డు[18] | త | డ | బు[19] | ■ | డు[20] | కు[21] | ణి | పై | ■ |
| కా | ■ | ■ | గ[22] | తం | ■ | చె | ■ | ద్యు[23] | తి |
| య[24] | డ | కు | నా | ■ | చ[25] | ర | కు | డు | ■ |


షడ్రుచుల సమ్మేళనం
శ్రీ విశ్వావసు నామ ఉగాది
సంచలనాల ప్రాంగణం
శ్రీ వేంకటేశ్వర
PAMMI SUDHAKAR REDDY
Secretary & Correspondent
విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బందికి,శ్రేయోభిలాషులకు
శ్రీవిశ్వావసు నామ సంవత్సర తెలుగు సంవత్సరాది
ఉగాది మరియు శ్రీరామ నవమి శుభాకాంక్షలు
SREE VENKATESWARA SUCCESS RECORD IN INTER & DEGREE
INTER RECORD
DEGREE RECORD
SREE VENKATESWARA STUDENTS GOT
3rd & 5th PLACES in B.Com
OUR CHAMPIONS
IIT
JEE-MAINS
99.902
TOP PERCENTILES
ABHINAV CHALLA
Ht.No. 240311095900
NIT- WARANGAL
CLAT
259
ALL INDIA
RANK
KISNA CHAUDHARY
135011013
B.Com
OU RANK
3
DURGA AGARWAL
Ht.No.109319401014
B.Com
OU RANK
5
VISHALA KULAKARNI
Ht.No.109319401058
100% PLACEMENT ASSISTANCE
IIT-JEE, EAPCET, CA లతోపాటూ...ప్రభుత్వ ఉద్యోగాల సాధనకై ప్రత్యేక శిక్షణ అందిస్తున్న ఏకైక అత్యుత్తమ విద్యాసంస్థ.
.. ఇంటర్, డిగ్రీలలో ఈ ఘన విజయాలను ఇంకెక్కడైనా చూసారా? ఆలోచించుకోండి! నిర్ణయం మీదే!!
JUNIOR COLLEGES - DILSUKHNAGAR-846699 0909, CHAMPAPET-846699 0303
DEGREE COLLEGES - NARAYANAGUDA-9248 03 04 05, DILSUKHNAGAR-846699 5811
ADMISSIONS
OPEN
DOST CODE
NARAYANAGUDA - 11093
DILSUKHNAGAR - 11277
INTER
MPC | MEC | CEC
MPC+JEE MAINS/EAMCET/REGULAR
MEC+CA FOUND./CLAT/CIVILS/REGULAR
CEC +CIVILS/CEO/CA FOUND./CLAT/REGULAR
DEGREE
B.Com
CA FOUNDATION
GENERAL / COMP. APPLICATIONS
BBA+CRT
SEPARATE WING FOR GIRLS & BOYS
SREE VENKATESWARA
JUNIOR & DEGREE COLLEGES
DILSUKHNAGAR
NARAYANAGUDA
CHAMPAPET
www.svcollegeshyd.com

mohan

ASTARA
HOME LINEN

SHOP NOW!




**ALL YOUR PREMIUM HOME NEEDS UNDER ONE ROOF**

**BEDDING | TABLE LINEN | TOWELS | BLANKETS | ACCESSORIES**

**Now Premium Bedlinen starts from**

**₹ 999 - ₹ 19,999**

* T&C apply

# MOHAN SPINTEX INDIA LIMITED

## SPINNING | WEAVING | PROCESSING | HOMETEXTILES

Now Open at:

Phoenix Mall Bangalore | Sarath city Mall Hyderabad | Gayathri Nagar Vijayawada | LakshmiPuram Guntur

www.astarahome.com

Open for Franchise
+91 81796 27999
care@astarahome.com
Follow us

From: **JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 77 Issue : 22

శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది & శ్రీరామ నవమి శుభాకాంక్షలతో...

**విద్యావిధానం నిరంతరం సంస్కృతి,**
**సంప్రదాయాలతో మమేకం!**
**అందుకే పాఠశాల విద్యారంగంలో**
**'కేశవరెడ్డి' స్థానం ఎప్పటికీ ప్రత్యేకం !!**



విలువలతో కూడిన విద్యనందించడాన్ని ఒక నైతిక బాధ్యతగా భావిస్తూ...
సంస్కృతి సాంప్రదాయాలను శాస్త్ర సాంకేతికతలను కలగలుపుతూ....
రేపటి విజయ భారతానికి ఇప్పటి నుండే రంగం సిద్ధం చేస్తూ....
విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికై అహర్నిశలు అలుపెరగక శ్రమిస్తూ...
మూడు దశాబ్దాలకు పైగా రెండు తెలుగు రాష్ట్రాలలోనూ
పాఠశాల విద్యారంగంలో అగ్రస్థానంలో కొనసాగుతున్న సరస్వతీ ప్రాంగణాలు...



యన్.కేశవ రెడ్డి
వ్యవస్థాపక అధ్యక్షులు

Estd. 1993

# కేశవరెడ్డి విద్యాసంస్థలు

## డే, సెమి రెసిడెన్షియల్ & రెసిడెన్షియల్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ

'కేశవరెడ్డి' లో తప్ప ఇంకెక్కడా కనిపించని అపురూప విద్యాదృశ్యం !!



వందల ఎకరాలలో సువిశాల స్కూల్ క్యాంపస్‌లు



అత్యున్నత విద్యాప్రమాణాలు



కంప్లీట్ ఆల్‌రౌండ్ డెవలప్మెంట్



పటిష్టమైన IIT, మెడిసిన్ ఫౌండేషన్



ప్రీప్రైమరీ, ప్రైమరీ చిన్నారుల కోసం 'టెండర్ స్టెప్స్'



SSC లో టాప్ 10 స్టేట్ ర్యాంకులతో 'హ్యాట్రిక్'



స్టేట్ బెస్ట్ రెసిడెన్షియల్ సిస్టం

## తెలుగు రాష్ట్రాలలో 30 అద్భుతమైన స్కూల్ క్యాంపస్‌లు

ఆంధ్రప్రదేశ్ : కర్నూలు : వెంకటరమణ కాలని - 9100032842, 9000978699, సంకల్‌బాగ్ - 9618605123, చిత్తారి స్ట్రీట్ - 9849590406,
మేడమ్ స్ట్రీట్ - 9100032810, ఓల్డ్ కృష్ణానగర్ - 9652709444, న్యూ కృష్ణానగర్ - 9652709666, శ్రీ లక్ష్మీనగర్ - 9100032806.
నంద్యాల : బాలాజీ కాంప్లెక్స్ - 9959234449, టెక్కె - 7893790606, పాణ్యం - 9000202999.
అనంతపురం : మారుతినగర్ - 7702999049, సాయినగర్ - 9989850099, వడియం పేట - 9618573444.
తిరుపతి : మామండూరు - 7893070222, యం.ఆర్.పల్లి - 9963840999, జయానగర్ - 9618619345, చంద్రగిరి - 7893977723.
చిత్తూరు : న్యూ బాలాజీ కాలనీ - 9100032807, మురుగాని పల్లి - 9100032808. అన్నమయ్య : మదనపల్లి - 7893079444.
కడప : చెమ్ముమియా పేట - 9100766688. ప్రొద్దుటూరు : వై.యం.ఆర్. కాలనీ - 9618514234. రాజమండ్రి : ధవళేశ్వరం - 7893098883.
శ్రీకాకుళం : ఎచ్చెర్ల - 9618994345, అరసవల్లి - 7893092111, అంపోలు - 9701344952.
తెలంగాణ : హైదరాబాద్ : బాచుపల్లి - 9100032844. మహబూబ్‌నగర్ : అప్పనపల్లి - 9618605345.
వికారాబాద్ : మన్నెగూడ - 7893074111. సంగారెడ్డి : కంది - 9100032843.

అడ్మిషన్ల వివరాలకు - 91003 30121, 91000 65505

www.keshavareddy.edu.in